V3 NEWS

www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
శుక్రవారం, జూన్ 27, 2025
సంపుటి : 2 | సంచిక :52 | పేజీలు : 12 | వెల : 5/- | తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ
CMD

## డ్రగ్స్, గంజాయి అమ్మితే
# వెన్నువిరిచేస్తాం

- ఉద్యమాల గడ్డ డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అవమానకరం
- యువత వీటికి బానిసలైతే దేశం మనుగడకే ప్రమాదం
- మాదక ద్రవ్యాల నివారణలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలవాలి
- విద్యాసంస్థల్లో డ్రగ్స్ కనిపిస్తే యాజమాన్యాలదే బాధ్యత
- మాదక ద్రవ్యాల నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నాం
- గంజాయి పంట, సరఫరా, విక్రయంపై ఈ టీమ్ ప్రత్యేక నిఘా పెడుతుంది
- యువతను అభివృద్ధి పథంవైపు నడిపించాలని స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చాం
- సాంకేతిక నైపుణ్యం అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం
- అంతర్జాతీయ యాంటీ డ్రగ్, ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి



**ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వెళ్లాల్సిన తెలంగాణ యువత డ్రగ్స్ బారిన పడటం బాధాకరమైన విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ యాంటీ డ్రగ్, ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. విద్యార్థులు, ప్రజల ఉద్యమ ఫలితమే తెలంగాణ సాధన అని అన్నారు. అలాంటి తెలంగాణ యువత డ్రగ్స్ పడినట్లు వస్తోన్న వార్తలు చూస్తుంటే తట్టుకోలేకపోతున్నామని ఆవేదన చెందారు. ఉద్యమం తెలంగాణ యువత రక్తంలోనే ఉందని.. ఇప్పుడు మళ్లీ డ్రగ్స్‌పై ఉద్యమం చేయాల్సిన అవసరం వచ్చిందని తెలిపారు.**

**విశ్వంభర, హైదరాబాద్:** ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ.. గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మారితే మనందరం విఫలమైనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన సదస్సులో సీఎం ప్రసంగించారు. తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు చూస్తే వారి వెన్ను విరుస్తామని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే స్పష్టంగా చెప్పానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. "తెలంగాణ అంటే ఉద్యమాలు.. పోరాటాల గడ్డ. ఉద్యమాల గడ్డ డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అవమానకరం. పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం పడింది. డ్రగ్స్ మహమ్మారికి బలవుతున్నారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశం మనుగడకే ప్రమాదం. ఒక దేశాన్ని దెబ్బతీయడానికి శత్రుదేశాలు ఏ మార్గాన్ని ఎంచుకుంటాయో చెప్పలేం. కొన్ని దేశాలు కొవిడ్‌ను ఎంచుకోవచ్చు.. మరికొన్ని దేశాలు డ్రగ్స్‌ను ఎంచుకోవచ్చు. మిగతా 2లో...



## తెలంగాణలో బోనాల పండుగ ప్రారంభం

- హైదరాబాద్ గోల్కొండ కోటలోని జగదాంబిక అమ్మవారికి తొలి బోనం
- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రులు పొన్నం,సురేఖ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- జూలై 24వరకు కొనసాగనున్న బోనాల ఉత్సవాలు

వివరాలు 2లో

## గంజాయి బ్యాచ్‌కు సహకరిస్తే.. గుణపాఠం
# తప్పదు




- ప్రభుత్వం బాధ్యతే కాదు... అందరు కలిసి చర్యలు తీసుకోవాలి
- తప్పుడు పనులతో రాజకీయ లబ్ధి పొందాలనుకుంటే కుదరదు
- రాబోయే రోజుల్లో ముఠా కక్షలకు వీల్లేదు
- మత విద్వేషాలు రెచ్చగొట్టేవారిని అణచివేస్తాం
- ఏపీ సీఎం చంద్రబాబు

**విశ్వంభర, గుంటూరు:** గత ప్రభుత్వం గంజాయి కట్టడిపై దృష్టి పెట్టలేదని సీఎం చంద్రబాబు అన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడితే గతంలో టీడీపీ కార్యాలయంపై దాడి చేశారని మండిపడ్డారు. గంజాయి, డ్రగ్స్‌పై యుద్ధాన్ని ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ఎవరు అడ్డువచ్చినా తొక్కుకుంటూ పోతామన్నారు. యాంటీ నార్కోటిక్స్ డే సందర్భంగా గుంటూరులో నిర్వహించిన వాకథాన్‌లో చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం శ్రీకన్వెన్షన్‌లో విద్యార్థులు, యువతతో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు."రాబోయే రోజుల్లో ముఠా కక్షలకు వీల్లేదు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ టీడీపీ. మతసామరస్యాన్ని మిగతా 2లో...

## లక్ష ఎకరాల లక్ష్యాన్ని
# నెరవేరుస్తా

- కుడి, ఎడమ కాలువ భూసేకరణకు రైతులు సహకరించాలి
- ప్రాజెక్టులోకి రెండు పంపుల ద్వారా నీటిని విడుదల చేశాం
- 960 క్యూసెక్కుల నీటిని నింపి ప్రాజెక్టు నిండుగా చేస్తాం
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- చెరువుల్లోకి కాలువల ద్వారా నీటిని విడుదల చేయాలని అధికారులకు ఆదేశం



**విశ్వంభర, నార్కట్ పల్లి :** బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు ద్వారా ఇచ్చిన మాట ప్రకారం లక్ష ఎకరాల లక్ష్యాన్ని నెరవేరుస్తానని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. కుడి, ఎడమ కాలువ భూసేకరణకు రైతులు సహకరించాలని కోరారు. గత ఏడాది మిగతా 2లో...

## రేవంత్ అవినీతిపై పుస్తకం
# ప్రచురిస్తాం

- 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల అప్పులు తెచ్చారు
- కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి కమీషన్లు మెక్కి అవినీతి చక్రవర్తి అయ్యారు
- ఏ గ్రేడ్ రేటింగ్‌లో ఉన్న రాష్ట్రాన్నిడిఫాల్ట్ స్టేట్ స్థితికి దిగజార్చారు
- చంద్రబాబు అంటే రేవంత్‌కు భయం..
- భద్రాచల రాముడు పోలవరంలో మునుగుతున్నారు
- బీజేపీకి 8 మంది ఎంపీలు ఉండి నోరెత్తడం లేదు - ఎమ్మెల్సీ కవిత



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** కేవలం 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల అప్పులు తెచ్చి.. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి రేవంత్‌రెడ్డి కమీషన్లు మెక్కి అవినీతి చక్రవర్తి అయ్యారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. గురువారం ఆమె తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై త్వరలోనే పుస్తకం ప్రచురించి రాష్ట్రమంతా పంచుతామన్నారు. గతంలో ఒక మిగతా 2లో...

## 300 మంది పిల్లలకు
# ఒకటే మరుగుదొడ్డి

- ఎన్‌హెచ్‌ఆర్‌సీలో అడ్వకేట్ రామారావు పిటిషన్
- టాయిలెట్లు కట్టే వరకు తాత్కాలిక ఏర్పాట్లు చేయాలి
- ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దు
- ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిన జాతీయ మానవ హక్కులు కమిషన్



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** జగిత్యాల ధరూర్ క్యాంపు బాల బాలికల పాఠశాలల నిర్వహణలో దారుణ పరిస్థితులు ఉన్నాయంటూ దాఖలైన పిటిషన్‌ను జాతీయ మానవ మిగతా 2లో...

## అన్నపూర్ణ క్యాంటీన్లు
# ఇకనుంచి ఇందిరా క్యాంటీన్లు

- పేరుమార్పుకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం
- రూ.5 భోజనంతో పాటూ టిఫిన్స్ కూడా పెట్టాలని నిర్ణయం



**విశ్వంభర, హైదరాబాద్:** అన్నపూర్ణ క్యాంటీన్లపై జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. అన్నపూర్ణ క్యాంటీన్లను ఇందిరా క్యాంటీన్లుగా పేరు మార్చేందుకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. ఇందిరా క్యాంటీన్‌లో రూ.5 భోజనంతో పాటూ టిఫిన్స్ కూడా పెట్టాలని నిర్ణయించింది. అంతే కాకుండా ప్రస్తుతం అన్నపూర్ణ క్యాంటీన్లకు శాశ్వత నిర్మాణాలు లేకపోవడంతో మిగతా 2లో...

## హైదరాబాద్ అభివృద్ధిలో
# 'హెచ్-సిటీ' గేమ్ ఛేంజర్

- నగరాభివృద్ధికి బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించాం
- వేయి ఎలక్ట్రిక్ బస్సులను నడిపించేందుకు ప్రణాళికలు రూపొందించాం
- ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఏఐతో అనుసంధానం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం
- ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను అందుబాటులోకి తీసుకురాబోతున్నాం
- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాదచారుల భద్రతకు పెద్ద పీట వేస్తున్నాం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:**



హైదరాబాద్ నగరాభి వృద్ధిలో హెచ్- సిటీ ప్రాజెక్ట్ గేమ్ చేంజర్ అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. దేశంలోని ఇతర నగరాలకు రోల్ మోడల్‌గా నగరాన్ని అభివృద్ధి చేయాలనే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పానికి ఇది దిక్సూచిగా మారుతుందన్నారు. మిగతా 2లో...

## తల్లిని గెంటేసిన కుమారులు..

- ఇంటిని సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు

**విశ్వంభర, హైదరాబాద్:** తల్లిని గెంటేసిన కుమారుల తీరును రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. రెండ్రోజుల్లో ఇల్లు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేసినా స్పందించకపోవడంతో రెవెన్యూ మిగతా 2లో...



## 345 రాజకీయ పార్టీలపై
# కొరడా

- ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని నమోదిత
- పార్టీలను డీలిస్ట్ చేసే ప్రక్రియ ప్రారంభం
- ఈసీ కీలక ర్ణయం

వివరాలు 2లో

## మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకు భద్రత పెంపు

- ఆయన పర్యటనలో ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయం

వివరాలు 2లో

(మొదటి పేజీ తరువాయి)

# తెలంగాణలో బోనాల పండుగ ప్రారంభం

**హైదరాబాద్ గోల్కొండ కోటలోని జగదాంబిక అమ్మవారికి తొలి బోనం**
**అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రులు పొన్నం,సురేఖ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**
**జూలై 24వరకు కొనసాగనున్న బోనాల ఉత్సవాలు**



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొనే బోనాల ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలోని జగదాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పించారు. రాష్ట్రప్రభుత్వం పక్షాన వేదమంత్రాల మధ్య దేవా దాయశాఖ మంత్రి కొండా సురేఖ, బీసీ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత కూడా బోనాల ఉత్సవాల్లో పాల్గొని జగదాంబిక మహంకాళి, ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పించారు. ఈ బోనాలు జూలై 24వ తేదీ వరకు గురు, ఆదివారాల్లో కొనసాగనున్నాయి.

# గంజాయి బ్యాచ్‌కు సహకరిస్తే...

కపాడుతాం. విద్వేషాలు రెచ్చగొట్టేవారిని అణచివేస్తాం. గంజా యి బ్యాచ్‌కు సహకరించిన వారికి గుణపాఠం చెబుతాం. గంజాయిని నిర్మూలించడం ప్రభుత్వం బాధ్యతే కాదు... అందరు కలిసి చర్యలు తీసుకోవాలి. ప్రతిపక్షాలు కూడా ముందుకురావాలి. ప్రజల్ని మెప్పించి ఓట్లు వేయించుకోండి.. తప్పుడు పనులతో రాజకీయ లబ్ధి పొందాలనుకుంటే కుదరదు. 2021లో దేశంలో మొత్తం గంజాయి సాగులో 50శాతం ఏపీ, ఒడిశా నుంచే పండించారు. నాడు ఈ కార్యకలాపాలకు విశాఖ కేంద్రంగా ఉండటం బాధ కలిగించింది " అని సీఎం అన్నారు.

# లక్ష ఎకరాల లక్ష్యాన్ని నెరవేరుస్తా

మాదిరిగానే రైతులు పంటలు సాగు చేసుకునేందుకు నీటిని విడుదల చేసి భూగర్భ జలాలను పెంచేందుకు అధికారులు కృషి చేయాలి సూచించారు. నల్లగొండ పర్యటనలో భాగంగా బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టును గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి ఈ విధంగా మాట్లాడారు.ప్రాజెక్టులోకి రెండు పంపుల ద్వారా నీటిని విడుదల చేశామని 960 క్యూసెక్కుల నీటిని నింపి ప్రాజెక్టు నిండుగా చేస్తామన్నారు. గతేడాది డిసెంబర్ 7వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాజెక్టును ప్రారంభించి రైతులకు అందించిన విషయం తెలిసిందే అన్నారు. 1800 ఎకరాల భూసేకరణ అవసరమవుతుందని తగిన నిధులు అందుబాటులో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. నాకు జన్మనిచ్చిన ప్రాంతంలో రైతాంగానికి ఇబ్బందులు లేకుండా ఈ ప్రాజెక్టును నిర్మించడం నా జన్మ ధన్యమని తెలిపారు. గత ప్రభుత్వం ప్రాజెక్టుపై దృష్టి పెట్టకపోవడంతో ఆలస్యమైన విషయాన్ని వెల్లడించారు. ప్రాజెక్టుకు చుట్టూ ఉన్నటువంటి చెరువుల్లోకి కాలువల ద్వారా త్వరితగతిన నీటిని విడుదల చేయాలని అధికారులకు తెలిపారు. అదేవిధంగా వర్షాకాలం నేపథ్యంలో ప్రాజెక్టును పూర్తి సామర్థ్యం గా నింపుతామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ప్రాజెక్ట్ అధికారి గంగం శ్రీనివాస్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ ఎల్ వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య గౌడ్, జిల్లా నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, ఆర్ ఐ తరుణ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ క్యాంటీన్లు ఇకనుంచి

శాశ్వత నిర్మాణాల పునరుద్దరణకు కమిటీ ఆమోదం తెలి పింది. ఇదిలా ఉంటే జీహెచ్ఎంసీ పరి ధిలో మొత్తం 373 అన్నపూర్ణ క్యాంటీన్లు ఉన్నాయి. వీటిలో 53 కేంద్రాల్లో డబ్బా లు పాడవ్వడంతో మూతపడ్డాయి. ప్రస్తు తం 320 కొనసాగుతున్నాయి. వీటితో దాదాపు ప్రతిరోజూ 40వేల మందికి పైగా రూ.5 భోజనం చేస్తున్నారు. ఇప్పటి వరకు కేవలం భోజనం పెట్టగా క్యాంటీన్ పేరు మార్చి రూ.5కే ఇడ్లీ, వడ, ఉప్మా, టమాట బాత్ లాంటివి టిఫిన్స్ పెట్టాలని ఆలోచిస్తున్నారు.

# 300 మంది పిల్లలకు ఒకటే మరుగుదొడ్డి

హక్కులు కమిషన్ గురువారం స్వీకరించింది. పాఠశాలలో 300 మంది పిల్లలకు ఒకటే మరుగుదొడ్డి ఉందని అందులో 260 బాలురు, 40 బాలికలు ఉన్నారని అడ్వకేట్ రామారావు పిటిషన్‌లో వివరించారు. పాఠశాలలో ఉన్న ఒక్క మరుగుదొడ్డికి తాళం వేసి ఉంచారని పేర్కొన్నారు. వంటగది నిర్మాణ పనులు అర్థాంతరంగా కాంట్రాక్టర్ నిలిపివేశారని , బిల్లులు ప్రభుత్వం చెల్లించక పోవడంతో ఈ పరిస్థితి నెలకొందని వివరించారు. పాఠశాల సమస్యలపై విద్య శాఖ (డైరెక్టర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ) నవీన్ నికోలస్ చర్యలు తీసుకునేవిధంగా ఆదేశాలు జారీ చేయమంటూ పిటిషనర్ కోరారు. టాయిలెట్లు కట్టే వరకు తాత్కాలిక ఏర్పాట్లు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరారు.

# హైదరాబాద్ అభివృద్ధిలో 'హెచ్-సిటీ' గేమ్ చేంజర్

హెచ్- సిటీ ప్రాజెక్ట్ లో భాగంగా రూ.45 కోట్లతో ఎన్ హెచ్-65 నుంచి అమీన్ పూర్ వరకు చేపట్టబోయే రోడ్డు విస్తరణ పనులకు గురువారం ఆయన చందానగర్ లో శంకుస్థాపన చేశారు. హైదరాబాద్ నగరాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. బడ్జెట్ లో రూ.10 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించాం. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు, నగరాభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు రూ.7032 కోట్లతో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు, రోడ్డు విస్తరణ వంటి మౌలిక సదుపాయాల కల్పనకే హెచ్-సిటీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాం అని మంత్రి వివరించారు.ట్రాఫిక్ రద్దీని క్రమ బద్ధీకరించడం, ప్రయాణ సమయాన్ని తగ్గించడం, రహ దారి నెట్‌వర్క్‌ను మెరుగుపరచడం, పర్యావరణహితంగా నగరాన్ని అభివృద్ధి చేయడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యాలు. రోజురోజుకీ పెరుగుతున్న జనాభాతో నగరంపై పడుతున్న ఒత్తిడి చాలా వరకు తగ్గుతుంది. నగరవాసులకు సౌకర్యమంతమైన నాణ్యమైన జీవన శైలి అందుతుంది అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఇప్పటికే నగరంలో ఆర్టీసీ ఆధ్వర్యంలో వేయి ఎలక్ట్రిక్ బస్సులను నడిపించేందుకు ప్రణాళికలు రూపొందించాం. వాటికి అదనంగా మరో 800 బస్సులను తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి సంకల్పించారు. ఇందుకు కేంద్రం సైతం సహకరించేందుకు ముందుకు వచ్చింది.ప్రస్తుతం నగరంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఏఐతో అనుసంధానం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు కీలక ప్రాంతాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను అందుబాటులోకి తీసుకురాబోతున్నాం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాదచారుల భద్రతకు పెద్ద పీట వేస్తున్నాం అని ఆయన చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధిని ఒక్క ప్రాంతానికే పరిమితం చేయకుండా నలువైపులకు విస్తరి స్తాం. మాపై కొందరూ పని గట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారు. మంచి చేయాలని సంకల్పిస్తే హెచ్.సీ.యూ భూములు విష యంలో వారేం చేశారో మీరంతా గమనించారు. మా లక్ష్యం... ధ్యేయం ఒక్కటే అభివృద్ధి. మీకోసం పనిచేసే ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి... సహకరించండి అని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్లు మంజుల, రాగం నాగేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిని గెంటేసిన కుమారులు..

అధికారులు ఆ ఇంటిని సీజ్ చేశారు. ఈ ఘటన మలక్‌పేట మూసారాంబాగ్‌లో జరిగింది. మూసారాంబాగ్‌కు చెందిన శకుంతలా బాయి(90)కి ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు సంతానం. ఆమె భర్త చాలా ఏళ్ల క్రితమే మృతి చెందారు. అప్పటి నుంచి తన నివాసంలో కొడుకుల వద్ద ఉండేది. కానీ, తల్లి ఆలనాపాలనా చూడాల్సిన ఇద్దరు కుమారులు నిర్లక్ష్యం చేస్తూ బలవంతంగా బయటకు వెళ్లగొట్టారు. దిక్కుతోచని ఆ వృద్ధురాలు సైదాబాద్‌లోని చిన్న కుమార్తె వద్ద ఉంటోంది. బాగోగులు చూడని కుమారులు ఇంట్లో ఉండొద్దని, తన ఇల్లు స్వాధీనం చేయాలని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి శకుంతలాబాయి హైదరాబాద్ జిల్లా ఆర్డీవోను 2024 ఫిబ్రవరిలో ఆశ్రయించింది. ఆర్డీవో ఇద్దరు కుమారులను పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు.

# డ్రగ్స్, గంజాయి అమ్మితే....

(మొదటి పేజీ తరువాయి)

మాదక ద్రవ్యాలు తరలించే వారు తెలంగాణ సరిహద్దులో అడుగు పెట్టాలంటే ఒకటికి వంద సార్లు ఆలోచించుకునేలా చర్యలు ఉండాలని మంత్రివర్గ సహచరులు, పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చా.యుద్ధం, సైనికులు అంటేనే.. పంజాబ్ గుర్తుకు వచ్చేది. అలాంటి పంజాబ్ ఇవాళ డ్రగ్స్ మహమ్మారి వలలో చిక్కుకుంది. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి యువతను సరైన మార్గంలో పెట్టాలి, అభివృద్ధి పథంవైపు నడిపించాలని స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చాం. 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణపతకం రాకపోవటం గురించి ఆలోచి ంచాం. యువతకు సాంకేతిక



నైపుణ్యం అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. డ్రగ్స్ నిర్మూలన బాధ్యత పౌరులపై కూడా ఉంది. పిల్లల ప్రవర్తనను గమని ంచేందుకు ప్రత్యేకమైన సిబ్బందిని నియమించుకోవాలి. సబ్జెక్ట్, పీఈటీలను నియమించు కున్నట్టే బిహేవియర్ అబ్జర్వర్స్‌ను నియమించుకోవాలి.చాక్లెట్లు, ఐస్‌క్రీమ్‌లలో గంజాయి, డ్రగ్స్ కలిపి విక్రయిస్తున్నారు. గంజాయి అమ్మే వారి గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలి. విద్యాసంస్థల్లో డ్రగ్స్ కనిపిస్తే యాజమాన్యాలదే బాధ్యత. డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి పంట, సరఫరా, విక్రయంపై ఈగల్ టీమ్ ప్రత్యేక నిఘా పెడుతుంది" అని సీఎం తెలిపారు. సినీనటులు రామ్‌చరణ్, విజయ్‌దేవరకొండకు ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నా.. యువతకు మంచి సందేశం ఇవ్వాలని, ఈ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు" అని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దిల్‌రాజు, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కోచ్ పుల్లెల గోపీచంద్, పలువురు ఉన్నతాధికారులు...తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ అవినీతిపై పుస్తకం ప్రచురిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

నాయకుడి కరప్షన్‌పై పుస్తకం వేశారని.. రేవంత్ అవినీతిపై పుస్తకంలో సమగ్రంగా వివరిస్తామని వెల్లడించారు. కొత్తగా ఒక్క పథకం అమలు చేయకుండా, ఒక్క పింఛన్ మంజూరు చేయకుండా, పింఛన్లు పెంచకుండా, మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వకుండా అప్పు తెచ్చిన రూ.2 లక్షల కోట్లు ఏం చేశారని ప్రశ్నించారు. తెచ్చిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలనలో క్రమశిక్షణతో లోన్లు రీ పేమెంట్ చేసి ఏ గ్రేడ్ రేటింగ్‌లో ఉన్న రాష్ట్రాన్ని రేవంత్‌రెడ్డి డిఫాల్ట్ స్టేట్ స్థితికి దిగజార్చారని మండిపడ్డారు.

**అప్పులు ఎవరికి చెల్లిస్తున్నారు?..**

ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఈసీ) నుంచి తెచ్చిన లోన్లను ఈ ప్రభుత్వం సరైన సమయానికి తిరిగి చెల్లించడం లేదని కవిత అన్నారు.ఇన్‌స్టాల్‌మెంట్ల పేమెంట్‌లో డిఫాల్ట్ స్టేజీకి రాష్ట్రాన్ని తీసుకువచ్చారని.. అందుకు ఆర్ఈసీ రాసిన లేఖనే సాక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి మాటకు ముందు కేసీఆర్ చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికే అప్పులు చేస్తున్నామని చెప్తున్నారని.. ఆయన చెప్పేవన్నీ శుద్ధ అబద్ధాలని ఆర్ఈసీ లేఖతో తేలిపోయిందన్నారు. ఇప్పటివరకు ఏ అప్పులు చెల్లించారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఈసీకి రూ.1,320 కోట్లను ఈనెల 28వ తేదీలోపు చెల్లించాలని లేఖ రాసిందని.. సమయానికి రీ పేమెంట్ చేయకపోతే దివాళాగా పరిగణించాల్సి



వస్తుందని హెచ్చరించిందని చెప్పారు. కేసీఆర్ హయాంలో ఎన్ని ప్రాజెక్టులు నిర్మించినా ఏ ఒక్క కాంట్రాక్టర్‌కు మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇవ్వలేదని.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల సంస్కృతి మొదలైందన్నారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం అనే ప్రాజెక్టు కోసం రూ.1200 కోట్లు అడ్వాన్స్ ఇచ్చారని ఆరోపించారు. చెంచా మట్టి కూడా తీయకుండా ముందస్తు చెల్లి ంపులు చేయడంలో ఆంతర్యమేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు.

**చంద్రబాబు అంటే రేవంత్‌కు భయం..**

2024 జూలై 6వ తేదీన ప్రజాభవన్‌లో రేవంత్‌రెడ్డితో సమావేశమైన తర్వాతే చంద్రబాబునాయుడు పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని కవిత ఆరోపించారు. 2016లో పోలవరం నుంచి బనకచర్ల లింక్ అనే ప్రాజెక్టు ప్రస్తావనే లేదన్నారు. బనకచర్ల ప్రాజెక్టుతో ఒక్క ఎకరం కూడా కొత్త ఆయకట్టు లేదని ఆంధ్రా మేధావులు సైతం చెప్తున్నారని.. కేవలం మేఘా ఇంజినీరింగ్ సంస్థకు లాభం చేయడానికే ఈ ప్రాజెక్టు చేపట్టారని అన్నారు. రేవంత్‌రెడ్డి ఇప్పటికీ బనకచర్లపై అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ పెట్టాలని డిమాండ్ చేయడం లేదన్నారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా మాట్లాడాలంటేనే భయపడుతున్నారని అన్నారు. చంద్రబాబుకు హైదరాబాద్ బిర్యానీ తినిపించి గోదావరి నీళ్లను గిఫ్ట్ ప్యాక్‌గా ఇచ్చారని ఆరోపించారు.

**8 మంది ఎంపీలుండి ఏం లాభం?**

పోలవరం ముంపు సమస్యను చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రగతి ఎజెండాలో చేర్చి చివరి నిమిషంలో ఎత్తివేసిందని కవిత మండిపడ్డారు. భద్రాచల రాముడు పోలవరంలో మునుగుతున్నా తెలంగాణ నుంచి ఎన్నికైన 8 మంది బీజేపీ ఎంపీలు ఎందుకు నోరెత్తడం లేదని ప్రశ్నించారు. భద్రాచలం పట్టణాన్ని ఆనుకుని ఉన్న ఐదు గ్రామాలు వెంటనే తెలంగాణలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. పూణే మెట్రో రైల్‌కు కేంద్ర కేబినెట్‌లో రూ.3,500 కోట్లు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారని.. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఎందుకు నిధులు ఇవ్వలేదని నిలదీశారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీలకు నిధులు తెచ్చే సత్తా లేదని మండిపడ్డారు.

# 345 రాజకీయ పార్టీలపై కొరడా




**- ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని నమోదిత పార్టీలను డీలిస్ట్ చేసే ప్రక్రియ ప్రారంభం**
**- ఈసీ కీలక నిర్ణయం**

**విశ్వంభర, నేషనల్ బ్యూరో:** రాజకీయ పార్టీగా నమోదై ఎన్నికల్లో పోటీ చేయని రాజకీయ పార్టీలపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. 2019 నుంచి ఇప్పటి వరకు గడిచిన ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని 345 గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలను (రిజిష్టర్డ్ అన్‌రికగ్నైజ్డ్ పొలిటికల్ పార్టీస్) గుర్తించి వాటిని డీలిస్ట్ చేసే ప్రక్రియను ప్రారంభించింది. ఆయా పార్టీల కార్యాలయాలు కూడా ఎక్కడా లేవని ఈసీ గుర్తించి ఈ నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలు ఉన్నాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం వద్ద సుమారు 2800కి పైగా గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలు ఉన్నాయి. సాధారణంగా ఒక పార్టీ గుర్తింపు పొందాలంటే సాధారణ ఎన్నికల్లో కనీసం 6% ఓట్లను లేదా నిర్దిష్ట సంఖ్యలో సీట్లను గెలుచుకోవాలి. మిగిలిన పార్టీలను నమోదిత గుర్తింపులేని పార్టీలుగానే పరిగణిస్తారు.

# మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకు భద్రత పెంపు

**- ఆయన పర్యటనలో ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయం**
**- మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ముగ్గురు ఎస్పీలకు ఆదేశాలు జారీ**




**విశ్వంభర, హైదరాబాద్:** మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్‌రావుకు భద్రత పెంచాలని పోలీసు శాఖ నిర్ణయించింది. ఇటీవలే రఘునందన్‌రావుకు మావోయిస్టుల నుంచి బెదిరింపు కాల్ వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన పోలీసు శాఖ మెదక్ ఎంపీకి భద్రత అవసరమని నిర్ధారణకు వచ్చింది. ఇకపై రఘునందన్‌రావు పర్యటనలో ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈమేరకు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ముగ్గురు ఎస్పీలకు ఆదేశాలు జారీ అయ్యాయి. రఘునందన్‌రావుకు పీపుల్స్‌వార్ మావోయిస్టు పేరుతో బెదిరింపు కాల్ వచ్చింది. సోమవారం సాయంత్రంలోగా చంపుతామంటూ ఆగంతకుడు ఫోన్ చేశాడు. తాను మధ్యప్రదేశ్‌కు చెందిన మావోయిస్టునంటూ బెదిరించాడు. మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడలో ఓ ప్రైవేటు పాఠశాల కార్యక్రమానికి ఎంపీ హాజరైన సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ఫోన్‌కాల్‌ను రఘునందన్ పీఏ లిఫ్ట్ చేశారు. బెదిరింపు కాల్‌పై డీజీపీ, మెదక్ జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులకు రఘునందన్‌రావు ఫిర్యాదు చేశారు.

# రుద్ర ప్రయాగ్ జిల్లాలో ఘోర ప్రమాదం

## అలకనందిలో పడ్డ టూరిస్ట్ బస్సు

**నైనిటాల్,,జూన్ 26:**ఉత్తరాఖండ్ రుద్ర ప్రయాగ్ జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. గురువారం ఉదయం ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ప్రమాదవశాత్తూ అలకనంద నదిలో పడిపోయింది. ఈ ఘటనలో ఒకరు మరణించగా.. మరో 11 మంది గల్లంతయ్యారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే జిల్లా అధికారులు, పోలీసులతోపాటు రాష్ట్ర విపత్తు నిర్వహణ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఆ క్రమంలో ఏడుగురు ప్రయాణికులను రక్షించారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 18 మంది ప్రయాణికులున్నారని అధికారులు తెలిపారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామన్నారు. అందుకోసం గజ ఈతగాళ్లను రంగంలోకి దింపామని పేర్కొన్నారు. అయితే ప్రమాద సమయంలో బస్సు వేగంగా వెళ్తోందని, డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తమ ప్రాథమిక విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. మరోవైపు నదిలో నీటి ప్రవాహం వేగంగా ఉండడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది.

# బిసి రిజర్వేషన్లు పెంచుకునే హక్కు రాష్ట్రాలదే

**- స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి**
**- బిజెపి రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్**

**హైదరాబాద్,జూన్ 26:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30వ తేదీ లోపు జరపాలంటూ కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య వెల్లడించారు. గురువారం హైదరాబాద్‌లో బీజేపీ కార్యాలయంలో ఎంపీ ఆర్ కృష్ణయ్య విలేకర్లతో మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికలు నిర్వహించడం, బీసీ రిజర్వేషన్లు పెంపుపై రాష్ట్ర ప్రభుత్వాలకే హక్కు ఉందని స్పష్టం చేశారు. సందర్భాన్ని బట్టి 50 శాతం పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. వీటి పెంపులో 50 శాతం సీలింగ్‌కు అడ్డు లేదన్నారు. ఆ క్రమంలో రాజ్యాంగపరమైన అవరోధాలు సైతం లేవని తెలిపారు. త్వరగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి.. ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు అన్ని పార్టీలు ఓకే చెప్పాయని గుర్తు చేశారు. ఈ అంశాన్ని కేంద్రంపైకి నెట్టాల్సిన అవసరం అయితే లేదన్నారు. కేంద్రంపై నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. సర్పంచ్‌లతోపాటు.. అన్ని ఎన్నికలకు ఇది అప్లై అవుతాయన్నారు. తెలంగాణ జాగృతి నేత, ఎమ్మెల్సీ కవిత ఇటీవల తనను కలిసి.. కొన్ని సలహాలు అడిగిందన్నారు. ఆ క్రమంలో తాను బీసీల కోసం కొట్లాడుతున్నానని చెప్పిందని ఆయన గుర్తు చేశారు. అయితే ఈ అంశంపై కొట్లాడాల్సింది కేంద్రంతో కాదని.. రాష్ట్ర ప్రభుత్వంతో అని ఆమెకు తాను వివరించానని చెప్పారు. ప్రజా భరోసా కార్యక్రమంలో ఫీజు రియంబర్స్‌మెంట్ కోసం అధిక సంఖ్యలో విద్యార్థులు వచ్చారన్నారు. ÷ఖజు చెల్లింపు పెండింగ్‌లో ఉండడం వల్ల విద్యార్థులకు కాలేజీలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదని చెప్పారు. ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు చెల్లించక పోవడంతో క్లాసులు ఎగ్గొట్టి మరీ విద్యార్థులు ఆందోళనకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రెండు, మూడు విడతలుగా బకాయిలు చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. సొంత భవనాలు లేని ప్రాంతాల్లో కొత్త భవనాలు నిర్మించాలని ప్రభుత్వానికి సూచించారు. స్టడీ సర్కిల్‌లో విద్యా ప్రమాణాలు సైతం పెంచాలని ప్రభుత్వానికి ఎంపీ కృష్ణయ్య డిమాండ్ చేశారు.

# వైద్యశాఖలో పలు పోస్టుల భర్తీ

## నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,జూన్ 26:** డెంటల్ అసిస్టెంట్ సర్జన్, స్పీచ్ పాథాలజిస్ట్ పోస్టుల భర్తీకి వైద్యారోగ్యశాఖ పచ్చజెండా ఊపింది. ఈ మేరకు రెండు నోటిఫికేషన్‌లను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు విడుదల చేసింది. 48 డెంటల్ అసిస్టెంట్ సర్జన్, 4 స్పీచ్ పాథాలజిస్ట్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. స్పీచ్ పాథాలజిస్టు పోస్టులకు జులై 12 నుంచి 26 వరకు, డెంటల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు జులై 14 నుంచి 25 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. మరింత సమాచారం కోసం బోర్డ్ వెబ్ సైట్‌లో చూడొచ్చని తెలిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే వైద్య ఆరోగ్య శాఖ లో 8వేలకు పైగా పోస్టులను భర్తీ చేసినట్టు వైద్య ఆరోగ్య శాఖ ప్రకటించింది. ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్ట్ వంటి మరో 6వేల పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొంది. త్వరలోనే మెడికల్ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనున్నట్టు తెలిపింది.

# బెదరింపు కాల్స్ నేపథ్యంలో ఎంపికి భద్రత పెంపు

**హైదరాబాద్,జూన్ 26:** ఇటీల బెదరింపు కాల్ రావడంతో మెదక్ భాజపా ఎంపీ రఘునందన్‌రావుకు భద్రత పెంచాలని పోలీసు శాఖ నిర్ణయించింది. ఇటీవలే రఘునందన్‌రావుకు మావోయిస్టుల నుంచి బెదిరింపు కాల్ వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన పోలీసు శాఖ మెదక్ ఎంపీకి భద్రత అవసరమని నిర్ధారణకు వచ్చింది. ఇకపై రఘునందన్‌రావు పర్యటనలో ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈమేరకు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ముగ్గురు ఎస్పీలకు ఆదేశాలు జారీ అయ్యాయి. రఘునందన్‌రావుకు పీపుల్స్‌వార్ మావోయిస్టు పేరుతో బెదిరింపు కాల్ వచ్చింది. సోమవారం సాయంత్రంలోగా చంపుతామంటూ ఆగంతకుడు ఫోన్ చేశాడు. తాను మధ్యప్రదేశ్‌కు చెందిన మావోయిస్టునంటూ బెదిరించాడు.

## పోలీస్ కస్టడీ ముగియడంతో జైలుకు కాకాణి తరలింపు

**నెల్లూరు,జూన్ 26:**వైకాపా నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి రెండు రోజుల కస్టడీ ముగిసింది. సర్వేపల్లి రిజర్వాయర్‌లో గ్రావెల్ అక్రమ తవ్వకాల కేసులో వైకాపా నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి పోలీస్ కస్టడీ ముగిసింది. కృష్ణపట్నం పోలీస్‌స్టేషన్‌లో సిట్ డీఎస్పీ రామాంజనేయులు బృందం ఆయన్ను ప్రశ్నించింది. రెండో రోజు కూడా ఒక్క ప్రశ్నకూ జవాబివ్వనట్లు సమాచారం.

## మెట్ పల్లి పట్టణంలో జగన్నాథ రథయాత్ర మహోత్సవం



**విశ్వంభర, మెట్‌పల్లి :** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణం లో, రేపు అనగా 27 జూన్ శుక్రవారం పెద్దాపూర్ ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర ప్రారంభం ఇట్టి రథయాత్ర కీర్తి ఫంక్షన్ హాల్ నుంచి బయలుదేరి కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, రాజా కళామందిర్, బస్సు డిపో, ద్వారా వెంకటరెడ్డి గార్డెన్స్, లో రథయాత్ర ముగుస్తుందని తెలియజేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ మాట్లాడుతూ..దేవా దేవుడైన జగన్నాధుని రథయాత్రలో పాల్గొని సుభద్ర బలరామ సమేత జగన్నాధుని కృపకు పాత్రులు కావాలని కోరారు. రథ యాత్రలో ముగింపు కార్యక్రమాలు సంకీర్తనం ప్రవచనం సంస్కృతిక కార్యక్రమాలు మహా హారతి స్వామివారి భోజన మహా ప్రసాదం వితరణ చేస్తారని మెట్ పల్లి ఇస్కాన్ టెంపుల్ వారు తెలిపారు.

## గోల్కొండ జగదాంబిక అమ్మవారికి బోనం



**విశ్వంభర, హరి మౌళి:** తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన ఆషాడ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా సప్తమాతృకల-సప్త బంగారు బోనం సమర్పణలో భాగంగా భాగ్యనగర్ మహం కాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్ ఆధ్వర్యంలో హరిబౌలి అక్కన్న మాదన్న దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ కళాకారుల నృత్యాల నడుమ భాజా భజంత్రీలతో జోగిని నిషా క్రాంతి, నృత్యాలతో గోల్కొండ కోటపై జగదాంబిక అమ్మవారి దేవాలయానికి తొలి బంగారు బోనంతో పాటు పట్టు వస్త్రాలు, ఓడిబియ్యంతో బయలుదేరారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్ మాట్లాడుతూ ప్రజలు సుఖశాంతులతో పాటు పాడి పంటలు పచ్చగా ఉండాలని కోరుతూ అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి దేవాలయాలకు చెందిన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న లక్ష్మీ నరసింహస్వామి ఆటో యూనియన్



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, నీర్నెముల గ్రామానికి చెందిన నోముల రవి వర్మ (యాదయ్య) (లక్ష్మీ నరసింహ స్వామి ఆటో యూనియన్ సభ్యులు) అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న తోటి సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి, వారి కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసింహ స్వామి ఆటో యూనియన్ నీర్నెముల సభ్యులు గంగుల వెంకటరెడ్డి, నేమనంది యాదయ్య, నోముల శంకరయ్య, ఎండి మహిముద్దీన్, కోయగూర సైదులు, ఏ.బూసి లింగస్వామి, సుర్వి నరేష్, నేమనంది నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు అపన్నహస్తం వీవీఆర్ ఫౌండేషన్



**విశ్వంభర, చింతపల్లి :** చింతపల్లి మండలం కుర్మేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ముగ్గురు నిరుపేద విద్యార్థినులకు గురువారం వివిఆర్ ఫౌండేషన్ చైర్మన్ వరికుప్పల వెంకట్ రాములు స్కూల్ యూనిఫామ్ కొనుగోలు నిమిత్తం 6000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు వివిఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు ముందు ఉంటుందన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పౌండేషన్ చైర్మన్ అభినందించారు. మునుముందు ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ అనంత రెడ్డి, చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అలీ, నవతెలంగాణ రిపోర్టర్ జెల్ల నరసింహ, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వము

**ఉప్పల శ్రీనివాస్ గుప్త**




**విశ్వంభర, నాగోల్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ల ఆధ్వర్యంలో క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు అని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. యోనెక్స్ సన్ రైస్ 11వ తెలంగాణ రాష్ట్ర సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ -2025 లో పుల్లెల గోపీచంద్ తో కలిసి హాజరు అయ్యారు. ఈ సందర్భగా పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ ఇలాంటి టోర్నమెంట్ నిర్వహించడం సంతోషంగా ఉంది అని ,తనలాగే బ్యాడ్మింటన్ లో మీరు ఎదగాలని ఆకాంక్షించారు. అనుకున్నది సాధించే వరకు కృషి చేయాలని ఆయన సూచించారు.ఉప్పల శ్రీనివాస్ గుప్త గారు మాట్లాడుతూ క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు అని ఆయన అన్నారు ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. 25 నుంచి 28 వరకు టోర్నమెంట్ జరుగుతుంది అని ఊమెన్ , మెన్స్ కేటగిరీలో జరుగుతుంది అని ఆయన తెలిపారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని అని ఆయన అన్నారు.ఈ టోర్నమెంట్ లో 400 మంది ఉమెన్స్ , మెన్స్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఒలంపియన్ ఇంటర్నేషనల్ ప్లేయర్ సుమిత్ రెడ్డి , రోషన్ ఫౌండేషన్ డైరెక్టర్ పొన్నం పాండ్య , ఈవెంట్ అండ్ ప్రోటోకాల్ జాయింట్ సెక్రటరీ బాబు, కోశాధికారి తెలంగాణ బ్యాడ్మింటన్ అకాడమీ వంశీ , ఇంటర్నేషనల్ ప్లేయర్ జాయింట్ సెక్రటరీ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బ్యాడ్మింటన్ అకాడమీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్



**( విశ్వంభర, గోల్కొండ) :** గోల్కొండ బోనాలను పురస్కరించుకొని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ , రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి గోల్కొండ కోటలోని జగదాంబిక అమ్మవారిని దర్శించు కున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు లంగర్ హౌస్‌లో తొట్టెల ఊరేగింపుకార్యక్రమంలో పాల్గొన్నారు

# 51 శాతం ఫిట్మెంట్ పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలి

**అధ్యక్ష , కార్యదర్శి మారం జగదీశ్వర్, ముజీబ్**




**విశ్వంభర, హైదరాబాద్ :** 51 శాతం ఫిట్మెంట్ పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలి అని టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష , కార్యదర్శి మారం జగదీశ్వర్, ముజీబ్‌లు అన్నారు. తెలంగాణ ఎన్జీవో కేంద్ర సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. హుస్సేనీ ముజీబ్ నేతృత్వంలో నాంపల్లి హైదరాబాద్ లోని కేంద్ర సంఘం భవనంలో జరుగగా (33) జిల్లాల అధ్యక్ష ,కార్యదర్శులు, కేంద్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు , సత్యనారాయణ గౌడ్ లు హాజరు అయ్యారు. వారు మాట్లాడుతూ ఉద్యోగుల పెండింగ్ సమస్యల సాధన కోసం ప్రభుత్వంతో, క్యాబినెట్ సబ్ కమిటీతో, ఆఫీసర్స్ కమిటీలతో సుదీర్ఘంగా చర్చించి ప్రధానంగా 16 సమస్యలను పరిష్కరించి నప్పటికి ప్రధానంగా టీఎన్జీవో సంఘం ఇది వరకే ప్రభుత్వం ముందు ఉంచిన పెండింగ్ డిమాండ్లలో 01.07.2023 నుండి 51 శాతం ఫిట్మెంట్లతో పి ఆర్ సి అమలుకు చర్యలు తీసుకోవాలని అని అన్నారు. త్వరలో లక్ష మంది ఉద్యోగులతో హైదరాబాద్లో టీఎన్జీవో 80 సంవత్సరాల ఆవిర్భావన సభను నిర్వహిస్తామని తెలిపారు. టీఎన్జీవో సంఘం ఎల్లప్పుడూ ప్రభుత్వంతో సఖ్యతగా ఉంటూనే పెండింగ్ సమస్యలు సాధన కోసం పోరాటాలకు వెనకడుగు వేయదని అని అన్నారు. త్వరలోనే ఉద్యోగుల అన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు.

టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ తీర్మానాలు

1. 1.07.2023 నుండి అమలు అయ్యేలా 51 శాతం ఫిట్మెంట్తో వెంటనే పిఆర్సి ప్రకటించాలి.
2. పెండింగ్ డి.ఏ. లను మంజూరు చేయాలి మరియు బకాయిలను నగదు రూపంలో చెల్లించాలి.
3. అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి.
4. సి.పి.ఎస్. రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.
5. గచ్చిబౌలి ఇండ్ల స్థలాలను బీటీఎన్జీవో సొసైటీ కేటాయించాలి
6. టీఎన్జీవో గచ్చిబౌలి రెండో ఫేసులోని స్థలాలను సొసైటీ కి యాజమాన్య హక్కులను బదలాయిస్తూ ఉత్తర్వులు విడుదల చేయాలని తీర్మానించడం అయినది.
7. వివిధ కారణాలతో ప్రభుత్వ శాఖల్లో సస్పెండ్ అయిన ఉద్యోగులను నిబంధనల మేరకు విధుల్లోకి తీసుకోవాలి.
8. అన్ని శాఖల్లో పాత జిల్లాల ప్రతిపాదికన అదనపు పోస్టులను ( క్యాడర్స్త్రింతులు) మంజూరు చేయాలి.
9. ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

ఈ కార్యక్రమంలో అదిలాబాద్ అధ్యక్షులు కార్యదర్శులు ఎస్ అశోక్ నవీన్ కుమార్, హైదరాబాద్ జిల్లా ఎస్ విక్రమ్ కుమార్, కుదారి శ్రీనివాస్ హైదరాబాద్ నగర శాఖ కే శ్రీకాంత్ హరికృష్ణ, కరీం నగర్ జిల్లా డి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణరావు,మహబూబ్నగర్ జిల్లా జి రాజీవ్ రెడ్డి చంద్రనాయక్, నల్గొండ జిల్లా ఎన్ మురళి , జె శేఖర్ రెడ్డి, నిజాంబాద్ జిల్లా ఎన్ సుమన్ కుమార్, ఎన్ శేఖర్, రంగారెడ్డి జిల్లా కే. లక్ష్మణ్ , వి విజయ్ కుమార్, హనుమకొండ జిల్లా ఈ. రాజేందర్, బి. సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# రూ. 200 కోట్లతో ఎల్బీనగర్‌ను అభివృద్ధి చేశాం

**మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్**



**విశ్వంభర, ఎల్బీనగర్ :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎల్బీనగర్ నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు టిపిసిసి ప్రచార కమిటీ చైర్మ న్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. వనస్థలిపురం డివిజన్ వనస్థలిహిల్స్ కాలనీలో మల్ రెడ్డి రాంరెడ్డి, కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో ఏర్పాటుచేసిన సమావేశంలో మధుయాష్కీ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో సుధీర్ రెడ్డి విఫలమ య్యారని పేర్కొన్నారు. హుడా చైర్మన్ గా, ఎమ్మెల్యేగా సుధీర్ రెడ్డి ఎల్బీనగర్లో చెరువులు, కుంటలను కబ్జాలు చేసి వేలకోట్లకు ఎదిగాడని,ప్రజా సమస్యలను మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు.తమ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జిహెచ్ఎంసిలో అభివృద్ధి పనులు సాఫీగా సాగుతున్నాయని, ప్రజలకు ఎక్కడ మౌలిక వసతులు అవసరమో అక్కడ నిధులు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం జిహెచ్ఎంసి నిధులన్నీ కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులకు మళ్ళించారని పేర్కొన్నారు. జీవో 118 పేరిట ప్రజలను ఎలా మోసం చేసి ఓట్లు వేయించుకున్నారో ఇప్పుడు ప్రజలకు అర్థమైందని పేర్కొన్నారు. ఈ ప్రాంత ఎంపీగా పనిచేసిన సీఎం రేవంత్ రెడ్డి కి నియోజకవర్గ సమస్యలపై అవగాహన ఉందని,సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరి స్తామని వివరించారు. నివాసయోగ్యమైన ప్రాంతం ఎల్బీనగర్ అని,ఎల్బీనగర్ కు మెట్రో విస్తరణ జరుగుతుందని వివరించారు. హయత్ నగర్‌కు పొడిగించడంతోపాటు నాగోల్ నుంచి ఎయిర్పోర్ట్ వరకు పొడిగించడం ద్వారా ఈ నియోజకవర్గ ప్రజల కు ఎంతో మేలు చేకూర్చాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఉందన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మర్రెడ్డి యాదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కంచి కృష్ణమోహన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నేలపాటి రామారావు పాశం అశోక్ గౌడ్ బుడ్డా సత్యనారాయణ, మెగావత్ గణేష్ నాయక్, పన్యాల జైపాల్ రెడ్డి, కర్మాన్ఘాట్ దేవాలయ డైరెక్టర్లు కంచర్ల కవిత, దిండు ప్రవీణ్ గౌడ్, ఓరుగంటి నరేష్, మహిళా నాయకురాలు స్వర్ణ మాధవి, భాను, జిహెచ్ఎంసి ఈఈ కార్తీక్, జలమండలి డిజిఎం రాజగోపాల్, ఏఈ విగ్నేశ్వరి, సాయి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాదవ కులస్తులంతా హక్కుల సాధనకై ముందుకు సాగుదాం: ఆల్ ఇండియా యాదవ్ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవికుమార్ యాదవ్




**విశ్వంభర, ఎల్బీనగర్ :** యాదవ కులస్తులంతా ఐకమత్యంతో ఉంటూ హక్కులను సాధించుకోవాలని, హక్కుల సాధనకై ముందుకు సాగుదామని ఆల్ ఇండియా యాదవ్ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవికుమార్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని నాగోల్ శుభం కన్వెన్షన్ సెంటర్లో ఆలిండియా యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సమావేశం మేకల రాజేందర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో యాదవులకు సరైన ప్రాతినిధ్యం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం అధిక శాతం జనాభా కలిగిన యాదవులకు ప్రాధాన్యత ఇస్తూ ఎమ్మెల్సీ, కార్పొరేషన్ అవకాశాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు యాదవులకు ప్రాధాన్యత ఇస్తూ టికెట్లను కేటాయించాలన్నారు. విద్యా, వైద్యం, రాజకీయం, ఆర్థికంగా యాదవులు ఎదగాలంటే గ్రామస్థాయి నుంచి ఐకమత్యంగా పనిచేయాలన్నారు. కోకాపేట లో రూ ఐదు కోట్ల వ్యయంతో నిర్మించిన యాదవ సంఘం భవనాన్ని త్వరగా ప్రారంభించాలని అందుకోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని త్వరలో కలిసి యాదవ కులానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని కూడా అందజేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం దేశవ్యాప్తంగా జనగణనలో కులగలను నిర్వహించాలన్నారు. కొమురవెల్లి, ఐలవోను శ్రీ మల్లన్న స్వామి దేవాలయం చైర్మన్ పదవులను యాదవులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా యాదవ సామూహిక వివాహాలు, యాదగిరిగుట్ట యాదవ్ భవన నిర్మాణం, గదుల దాతల కొరకు జిల్లా అధ్యక్షుల భాగస్వామ్యం, రాష్ట్ర, జిల్లా స్థాయి నిర్వాహణ కమిటీ తదితర అంశాలపై చర్చ నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన రవికుమార్ను వివిధ జిల్లాల నాయకులు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడ్ల హరిబాబు యాదవ్, ఉపాధ్యక్షుడు బాల మల్లేష్, కోశాధికారి వీర వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రతినిధులు బి శ్రీనివాస్, వెంకట్ నరసయ్య, శేఖర్, కన్నె రమేష్, శ్రీదేవి, గోవర్ధన్, మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్, డాక్టర్ మధుసూదన్ యాదవ్,ప్రముఖ హోమియోపతి వైద్య నిపుణులు, డాక్టర్ రవి కుమార్ యాదవ్,చింతల సురేందర్ యాదవ్, వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యవర్గం పాల్గొన్నారు.

## బస్ నంబర్ 3 మార్గాన్ని పొడిగించాలని కోరుతూ డిఎంఓ మహేష్ కుమార్‌కు వినతి



**విశ్వంభర, మల్కాజిగిరి :** ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచనల మేరకు వడ్డర బస్తీ నుండి సికింద్రాబాద్‌కు ఆర్టీసీ కాలనీ, సఫీ నగర్, జెడ్ టి ఎస్, ఆనంద్ బాగ్ ఫ్రోబెల్స్ హై స్కూల్ మీదుగా టి జి ఆర్ టి సి బస్సు సర్వీసును ప్రవేశపెట్టాలని ఈ ప్రాంతాల నివాసితులకు ప్రజా రవాణా కనెక్టివిటీని మెరుగుపరచడానికి లక్ష్మీ నగర్, ఇంద్ర నగర్, ఆనంద్ బాగ్, మల్కాజ్‌గిరి మరియు ఫ్రోబెల్స్ హై స్కూల్‌లను కవర్ చేయడానికి బస్ నంబర్ 3 మార్గాన్ని పొడిగించాలని కోరుతూ డి ఎం ఓ మహేష్ కుమార్ (కుషాయిగూడ బస్ డిపో)కి కాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు.వారు మాట్లాడుతూ బస్సు సర్వీసును పెంచడం వల్ల విద్యార్థులకు, మహిళ లకు ఎక్కువగా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు ఉస్మాన్, వంశీ ముధిరాజ్, మారేడి రాజశేఖర్ రెడ్డి, బుద్ధ నర్సింగ్, అధి ఆర్యణ పాల్గొన్నారు.

## సంక్షేమాభివృద్ధి దిశగా గడ్డి అన్నారం డివిజన్

**గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి**



**విశ్వంభర, ఎల్బీనగర్ :** ఎల్బీనగర్ నియోజకవర్గం గడ్డి అన్నారం డివిజన్ సంక్షేమాభివృద్ధి దిశగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నామని గడ్డి అన్నారం డివిజన్ కార్పొరే టర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మార్నింగ్ వాక్ లో భాగంగా పి అండ్ టీ కాలనీలో పర్యటించి, కాలనీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు భూగర్భ డ్రైనేజ్ తరచూ బ్లాక్ అవుతుందని కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ జలమండలి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా ఉదయం 10 గంటలకు జలమండలి అధికారులతో కలిసి సంబంధిత ప్రాంతాన్ని పర్యటించి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ కాలనీ వాసులు ఓంకార్, హరి కృష్ణ, కృష్ణ, సావిత్రి, శ్రీకాంత్, స్వామి, రంగారావు, బీజేపీ డివిజన్ అధ్యక్షులు దాసరి జయ ప్రకాష్, ఏనుగు శ్రీధర్ రెడ్డి, గిరీష్, టీంకు తదితరులు పాల్గొన్నారు.

## కుర్తాళ పీఠం ప్రత్యంగిరా దేవి దేవాలయంలో వారాహీదేవి నవరాత్రులు

**భారీ ఎత్తున హాజరైన మహిళా భక్తులు**

**భక్తులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాం: దేవాలయం సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్**



**విశ్వంభర, ఎల్బీనగర్ :** సరూర్ నగర్ మండల పరిధిలోని ఆర్కేపురంలోని కుర్తాళ పీఠం శ్రీ ప్రత్యంగిరా దేవి దేవాలయంలో వారాహీదేవి నవరాత్రు లు గురువారం ఘనంగా ప్రారంభమ య్యాయి.ఈ సందర్భంగా దేవాలయం సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ మాట్లాడు తూ.... పీఠాధిపతులు జగద్గురువులు శ్రీ సిద్దేశ్వరానంద భారతి మహా స్వామి వారి ఆశీస్సులతో, ఉత్తరాధికారిశ్రీ దత్తేశ్వరానంద భారతి మహా స్వామి ఆశీస్సులతో ఉత్సవాలు ప్రారంభిం చామన్నారు. నవరాత్రులలో భాగంగా ఉదయం అమ్మవారికి విశేష 18 రకాల ద్రవ్యాలతో అభిషేకం, అర్చనలు, మహిళలతో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించామన్నారు. ఉత్సవాలను పురస్కరించుకొని దేవాలయం ప్రాంగణం రంగురంగు పూలతో దేదీప్య మానంగా అలంకరించడం జరిగిందన్నారు. ఉత్సవాలను తిలకించడానికి జంట నగరాల నుండి వేల సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఠల్ శర్మ, నిఖిల్ శర్మ, సువర్ణ లత, అరుణ, జయశ్రీ, కనకవల్లి, రాధ, సరిత, మైథిలి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ఘనంగా నిర్వహణ



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా,రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభు త్వ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక, అక్రమ రవాణా నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థి ని విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల సిఐ నిగిడాల వెంకటేశ్వర్లు, ఎస్సై మల్లయ్య, మండల ఎక్సైజ్ ఎస్సై, రామన్నపేట బార్ అసోసియేషన్ సభ్యులు హాజరై మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను ఏ విధంగా నివారించాలో విద్యార్థులకు వివరించారు. “యువత మేలుకో డ్రగ్స్ మానుకో”, “డ్రగ్స్ మానుకో జీవితం మలుచుకో”,“డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు” వంటి విషయాలు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అందరూ కలిసి యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ మాలె వెంకట్ రెడ్డి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వుప్పల నరసింహా రావు, దొడ్డి అశోక్ కుమార్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకలి కూల్చింది.. వేదన కాల్చింది

## రజకులకు అన్ని రంగాలలో తీరని అన్యాయం

రజకులు అనగా సంప్రదాయంగా బట్టల ఉతికే వృత్తిని కొనసాగించే సామాజిక వర్గం. వారు శ్రమతో కూడిన శుద్ధతకు ప్రాధాన్యం ఇచ్చే సేవా రంగంలో నిపుణులు. గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేకించి ప్రతి ఇంటికీ రజకుల సేవల ప్రాధాన్యం ఉండేది. వారు చేతితో, నది లేదా చెరువుల వద్ద బట్టలు ఉతికి, ఎండబెట్టి, ఇస్త్రీ చేసి తిరిగి యజమానులకు అందించేవారు. కాలక్రమేణా యాంత్రికీకరణ వల్ల ఈ వృత్తి దెబ్బతిన్నా, రజకులు ఇప్పటికీ కొన్ని పట్టణాలు, గ్రామాలలో తమ వృత్తిని నిలబెట్టుకుంటున్నారు.రజకులు కేవలం బట్టలు ఉతకేవారే కాకుండా, శుభ్రతకు ముఖ్యమైన దృక్పథాన్ని సమాజానికి నేర్పినవారు. అయితే సామాజికంగా వీరు అనేక పరిమితులకు లోనయ్యారు. వర్ణవ్యవస్థ ప్రభావంతో వారు హీనస్థితిగా వర్గంగా చొప్పించబడి, కొన్ని ముఖ్యమైన హక్కుల నుండి బహిష్కరించబడ్డారు.

స్వాతంత్ర్యానంతర భారతదేశంలో కూడా రజకుల ఆర్థిక, విద్యా, రాజకీయ పరిస్థితులు క్షీణంగా ఉన్నాయని చెప్పాలి.ప్రభుత్వాలు కొన్ని సంక్షేమపథకాల ప్రవేశపెట్టినా, వృత్తిపరమైన అభివృద్ధికి, రజకులసంఘాల ఆవశ్యకతలకు సరైనప్రాధాన్యంలేకపోవడంస్పష్టంగా కనిపిస్తుంది. నేటి యువతఈసంప్రదాయ వృత్తిని వదిలి ఇతర ఉద్యోగాలు,స్వయం ఉపాధి మార్గాల వైపు దృష్టిపెడుతున్నారు. అయినప్పటికీ, తమ సామాజిక గుర్తింపు కోసం రజకులు ఉద్యమాలు చేస్తున్నారు. రాజ్యాంగం ఇచ్చిన సమాన హక్కుల కోసం పోరాడుతున్నారు.ఈవృత్తికిగౌరవం తీసుకురావడం, ఆధునిక సాంకేతికతతో మిళితం చేయడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా రజకుల అభివృద్ధి సాధ్యమవుతుంది. పాలకులు రజకులను ఎందుకు పట్టించుకోవడం లేదు?రజకులు (ధోబీలు) భారత దేశంలో ప్రాచీనకాలంనుంచే సామాజిక సేవకులుగా గుర్తింపు పొందారు. వారికి శుద్ధత,పరిశుభ్రత అనేఅంశాలపై గౌరవం ఉన్నప్పటికీ, సమాజంలోవారిస్థానాన్నిరాజకీయపాలకులు పూర్తిగా పట్టించుకోవడం లేదు. ఇది సామాజిక అన్యాయానికి, అధికార విరోధానికి నిలువెత్తు నిదర్శనం. ఇక ఇప్పటివరకూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు, కొత్తగా ఏర్పడ్డ తెలంగాణలో రజకులకు అన్ని రంగాలల్లో తీరని అన్యాయం జరిగింది. ప్రస్తుతం జరుగుతున్నదని స్పష్టంగా చెప్పవచ్చు. ఉద్యమాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో రజకులకున్యాయం జరుగుతుందని అందరూ ఆశించినమాట తెలిసిందే. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బడుగు,బలహీన వర్గాలను కలుపుకుంటూ ఉద్యోగస్థులకు సముచిత న్యాయం చేస్తున్న గత సీఎం కేసీఆర్‌కు రజకుల స్థితిగతులను ప్రత్యేకంగా చూడాల్సిన బాధ్యత, ఆవశ్యకత ఆనాడు ఉండెను. తెలంగాణ రాష్ట్రంలో రజకులు దాదాపు 15 లక్షల పైచిలుకు ఉన్నారు. ఇందులో మెజారిటీ ప్రజానీకం కరడుగట్టిన పేదరికం, నిరక్ష్యరాస్యతలతో ఉన్నారు. ఇక సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ, సాంస్కృతిక రంగాలలో రజకులు వెనుకబడిపోయారనేది విస్మరించలేని వాస్తవం. ఇప్పటికీ అగ్రకులాలవారి దాష్టీకానికి భయపడుతూ 'స్వస కులాన్ని దాచుకోవడం.. మరుగున పెట్టుకోవడం సర్వత్రా జరుగుతుందన్నది జగమెరిగిన సత్యం. అయితే, వేద కాలం నుంచి నేటి వరకు ప్రతి ఒక్కరి నిత్యం జీవితాల్లో రజకులు పాత్ర అద్భుతమైనది. పురిటి నెత్తురు బట్టలు పిండి, మైలను పోగొట్టి మనిషి రూపొందించే పనిలో అమ్మను మరిపించేలాబద్దలను ఉతికి అమృతానికి ఆయువు పోసిన చాకలి వీరులను అమర్యాదగా సంబోధించే సంస్కృతి సమాజంలో ఉంది. వారంతా సంస్కారహీనులు, సామాజిక ద్రోహులేనని చెప్పకతప్పదు. బ్రతుకంతా ఉతుకుడే అయినా బువ్వకు గతిలేని దుస్థితి ఉంటుంది. చెల్లని పైసాయరో చాకలోని చాకిరంత, మల్లెగా మేము మార్చిన మలిన మేరా చాకలి బ్రతుకంతా! అన్న మాటలు ప్రస్తుతం ఉపయోగించాల్సి వస్తున్నది. నీలి మందు స్వచ్ఛమైన నీటితో ఉతకబెట్టి, జాడించి, ఇస్త్రీ చేసి కమ్మటి సువాసనలతో ఆరోగ్యరక్షణ కోవడం లాంటి దుస్తులను, బట్టలను, వస్త్రాలను అందించిన తొలి రసాయనిక శాస్త్రజ్ఞుడు రజకుడు. అయితే, అటువంటి సుగుణాలు, శ్రమ శక్తి సొంతమైన వ్యక్తి ఇటు ప్రభుత్వం నుంచి అటు ప్రజానీకం నుంచి ఎటువంటి మద్ధతు రాకపోవడం శోచనీయం. గత 76 సంవత్సరాల పాలనలో వీరి బతుకులలో ఏ ఒక్క రాజకీయ పార్టీ, ప్రభుత్వం వెలుగు నింపలేదు. రజకులను జెండాలు మోసేందుకో, పార్టీలో ఉన్న బడా నాయకుల బట్టలు ఉతకడానికో, పార్టీ కార్యక్రమాలకుదివిటీలుమోసేందుకో, తిన్న గిన్నెలు కడగడానికోవాడుకున్నారు. రాజ్యాధికారంవైపు పోదామని టిక్కెట్లు అడిగితే నీకు టిక్కెట్టు ఇస్తే ఓట్లు ఎవరు వేస్తారురా అంటూ వ్యంగంగా ఈసడిస్తారు. నీవుగెలుస్తే మాబట్టలు ఎవరు ఊతకాలోయ్ అంటూ నీచంగా మాట్లాడుతారు. ఇప్పటికీ వీరు... ఓరీ సాకలోడా.. ఓసేయ్ సాకలిదానా అనిహీనంగా పిలిపించుకోవాల్సిందేనా? నీ బాంచన్ దొర.. నీ కాల్మొక్తా అంటూ వంగి వంగి భయంగా బ్రతకాల్సిందేనా? పట్టెడు అన్నం కోసం అమ్మా, చాకలి వచ్చినా, భిక్షం వేయమంటూ ఇప్పటికీ అడిగే వాతావరణం ఉందని తెలుసుకోవాలి. గుల్లలో అడుక్కోవల్సిందేనా. విసుక్కుంటూ పెట్టే ఆ పాసిపోయిన అన్నం తిని బ్రతకాల్సిందేనా? ఎంతకాలం ఈ దుర్మార్గం. మరెంత కాలం ఈ వివక్ష. ఎంతకాలం ఈ నరకం? రజక కులం వృత్తికి బానిసలై దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. వీటిపై రజక యువత ప్రత్యేకంగా దృష్టి సారించి చైతన్యవంతులవ్వాలి.రజకులకు అడుగడునా అటంకాలే, అవమానాలే. సాంస్కృతికంగా, సాహిత్య పరంగా ఎప్పుడూ చిన్నచూపే. మేములేనిదే బట్ట తెల్ల గుండదు. సాహిత్యపరంగా, సినిమాల్లో రజకులను ద్వంద్వార్థాలతో సంబోధిస్తూ నిజజీవితంలో, సినిమా కళాప్రపంచంలోనూ హీన స్థితిలోనే ఉంచాయి. ఈ సమాజంలోని అగ్రకులవర్గాలు 76సంవత్సరాలుగా ఉమ్మడి రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధికి రజకులు నోచుకోలేదు. రాష్ట్రం విడిపోయిన తర్వాతనైనా రజకులకు న్యాయం జరిగేలా చూసే బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. రజకుల సంక్షేమానికి పాలకులు ఎలాంటి అభివృద్ధి పథకాలు ప్రత్యేకంగా అందించడం లేదు. ఏదో ఇతోధికంగా చేసే కార్యక్రమాలే తప్ప, ప్రత్యేక కార్యచరణ ఏమి లేదంటే అతిశయోక్తి కాదు. ఆర్థిక, సామాజిక, రాజకీయరంగాలల్లో సంపన్నులకే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి తప్ప క్రింది స్థాయి ప్రజల చెంతకు చేరడంలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నప్రజల జీవితాలలో వెలుగునింపేందుకు ప్రభుత్వం కృషి చేయాలి. భారత దేశంలో ఇప్పటికే సుమారు 18 రాష్ట్రాలో ఎస్సీ జాబితాలో రజకులు ఉన్నారు. ఒకే జాతి, ఒకే వృత్తి చేసుకుంటున్న వారిని భారత రాజ్యాంగ సూత్రాలప్రకారం ఒకే కేటగిరీలో చేర్చాలని ఉన్నప్పటికీ అప్పటి పాలక వర్గాలు విస్మరించాయి. ఇప్పటి ఏలికలు ఎలాగూ పట్టించుకోవడం లేదు. ఎస్సీ, ఎస్టీ జాబితాల్లో రజకులను చేర్చి వారి అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేయాలి. లేదా వారికి రక్షణ చట్టం ఉన్నాకల్పించాలి. రజకులు కష్టానష్టాలకు గురవుతూ ఈ వృత్తిని వదులుకుంటే తప్ప మంచి భవిష్యత్తు లేదనే నిర్ణయానికి చాలామంది వచ్చారు. రజకవృత్తిని వదులుకుని పాచిపనిచేసుకుంటూ, వాచ్‌మెన్‌గా ఉంటూ,కూలీలుగా మారిపోతున్నారనేది అందరికీ తెలిసిందే. గత పాలక వర్గాలు రజకుల కోసం ఫెడరేషన్ ఉన్న, అక్కడ తగిన బడ్జెట్ లేక, చాలీచాలని ప్రభుత్వ పథకాలు అందీ అందక, రుణాలకు బ్యాంకులు సహకరించక నానా తిప్పలు పడుతూ వీళ్ళు కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. ఇక గ్రేటర్ హైదరాబాద్ విషయాని కొస్తే దాదావు చెరువులన్నీ కబ్జాలకు గురైనాయి. రజకులు మూసీనది మురుగుపై ఆధారపడుతున్నారు. వీటిలో బట్టలు ఉతికినందుకు రజకులకు చర్మ వ్యాధులు, అంటు రోగాలు, క్యాన్సర్ లాంటి రోగాలు వ్యాపిస్తున్నాయి. గ్రేటర్లో చేసే మోసాలను చూస్తే, ప్రభుత్వ భూమిలో దోబీ ఘాట్లను నిర్మించుకొని కొన్ని సంఘాలే మాఫియాలాగాతెలంగాణలో ఉన్న తెలంగాణ రజకులను ఉతకనీయకుండా పెత్తనం చేస్తున్నాయి. వాటిలో రజకులు ఉతకాలంటే సంవత్సరానికి రూ. 50 వేల నుంచి లక్ష రూపాయలు ఇవ్వాల్సిందే. గ్రేటర్లో ఈ దందా ఎప్పటి నుంచో జరుగుతున్నది. గతంలో సీమాంధ్ర సంఘ నాయకులు, చిట్టీల దందా చేస్తూ అరచాకాన్ని సృష్టించారు. అదే తీరుగా తెలంగాణ రజక సంఘాలు కూడా అదే తంతుగా మారింది. దీనిపై ప్రభుత్వం చర్య తీసుకోవాలని తెలంగాణ రజకులు కోరుతున్నారు. ఆర్థికంగా వెనుకబడిన రజకులు ప్రభుత్వం ఇచ్చిన భూమికదా, ప్రభుత్వ బడ్జెట్లోనే దోబిగాట్లు నిర్మించారు కదా అని ప్రశ్నిస్తే, ఆ సంఘనాయకులు వారిపై దాడులు, సంఘ బహిష్కరణ చేస్తూ, నీ దిక్కున్నచోట చెప్పుకోపో అని హెచ్చరిస్తున్న దుస్థితి క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నది. ఇలాంటి సంఘటనలు గ్రేటర్లో ఎన్నో జరుగుతున్నా సీమాంధ్ర పాలనలో చర్యలు తీసుకోలేదు. ఇలాంటి సంఘాలు ప్రతి రజకుని దగ్గర నెలకు రూ.500 నుంచి రూ.1000 వసూలు చేస్తున్నాయి. ఆడిటింగ్ లేని, రిజిస్ట్రేషన్లేని సంఘాలు గల్లీకి ఒకటి తయారై ఇష్టం వచ్చినట్లుగా రజకులను మోసం చేస్తున్నాయి. ఉపాధి లేక జీవనం గడ్డుపరిస్థితులలో గడుపుతున్న రజకులను. కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. గ్రేటర్ హైదరాబాద్లో కొన్ని సంఘాలు తమ ఆధీనంలో దోబి ఘాట్లను ఉంచుకొని, తమకు చెందిన వారినే వాటిలో ఉతకనిస్తూ బయటి వారినిరానివ్వకుండా చూస్తున్నాయి. తమ ఆధీనంలో ప్రభుత్వ భూమిని పెట్టుకొని అక్రమ కట్టడాలు, ఇండ్లను నిర్మాణాల కోసనం అక్రమించుకుంటున్నారు. అధికారులు, సంఘాల నాయకులు కుమ్మకై భూములు ద్వారాలకు సరూర్‌నగర్, సైదాబాద్... జూబ్లీహిల్స్. మహీంద్రా హిల్స్ ఇలా నగరంలో ఉన్న దోబీఘాట్ లను అనేకంగా ఆదిపత్య ధోరణితో కాజేశారని ఆరోపణలు వస్తున్నాయి. సీమాంధ్ర ప్రభుత్వంలో కొంత మంది దళారులు దోబీఘాట్ భూముల కబ్జాలకు పాల్పడ్డారు. ఈ సీమాంధ్ర సంఘాల కబంధ హస్తలలో ఉన్న దోబీఘాట్ల పై ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం చొరవ చూపి



సమగ్రమైన విచారణ జరిపించి, వాటిని ప్రభుత్వమే నిర్మించి (ప్రభుత్వ దోబీఘాట్) లేదా (రజక దోబీ ఘాటు) పేరుతో నామకరణం చేయాలి. రజకులందరికీ వాటిలో ఉతుక్కునే సౌకర్యం కల్పించాలి. అంతే కాకుండా ఇతర గ్రామాల నుండి, ఇతర పట్టణాల నుండి వచ్చే వారికి అందులో అవకాశం కల్పించాలని, వాటిని ఏ ఒక్క సంఘం ఆధీనంలో లేకుండా చూడాలని, తెలంగాణ రజకులకు న్యాయం చేకూర్చాలని, వాటిని కలెక్టర్, ఎమ్మార్వో. ఆర్ డి ఓ పర్యవేక్షణలో ఉంచాలని రజకులు కోరుతున్నారు. వాటిని నియోజకవర్గ ఎం.పి, ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్ల ఆధీనంలో ఉండేలా చూడాలని రజక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. దోబిఘాటపై ప్రతి రజకునికి హక్కు ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రజక మహిళలపై అత్యాచారాలు జరగకుండా ప్రత్యేక రక్షణ చట్టం కల్పించాలి. అదే విధంగా మహిళల చేయూత కోసం బ్యాంకుల ద్వారా వారికి డ్రైక్లినింగ్ షాపులకు, ఫుట్‌పాత్‌లపై జిహెచ్ఎంసి ఇస్త్రీ డబ్బాలకు ఏర్పాటు కొరకై పర్మిషన్లు కేటాయించాలి. చిన్న పరిశ్రమల అభివృద్ధికి బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు సమకూర్చాలి. గ్రేటర్లో వుట్పాత్లపై, కాలనీలలో ఇస్త్రీ డబ్బాలు పెట్టుకోవడానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వాలని రజకులు కోరుతున్నారు. రజక ఫెడరేషన్లలకు రూ. కనీసం 2000 కోట్ల రూపాయల బడ్జెటు కేటాయించాలని కోరుతున్నారు. గ్రేటర్ మున్సిపాల్టీలలో ఆధునికమైన పద్ధతులలో ఉతకడానికి యంత్రాలను ప్రభుత్వం ఇవ్వాలి. రజకులు తమకు కేటాయించిన భూములలోనే ఆ యంత్రాలను ఏర్పాటు చేసుకుంటారు. దీనితో మూసినదిలో ఉతకడంవల్ల అనారోగ్యం పాలు కాకుండా రజకులకు పాలకులు మేలు చేస్తారనే ఆశాభావం వ్యక్తపరుస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగాలలో రజకులకు కోటాల వారీగా నోటిఫికేషన్ విడుదల చేయాలి. తద్వారా రజకులు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు పొందుతారు. సమాజంలో రజకుల జనాభా అధికంగా ఉన్నప్పటికీ నిరక్షరాస్యత దాదావు అంతే. మొత్తంలో ఉన్నది. అందుకు కారణం ప్రభుత్వాల అసమర్థ పాలననే. గ్రేటర్ హైదరాబాద్ లో కూడా రజక విద్యార్థులకు ప్రభుత్వ ఆధీనంలో వసతి గృహాలు.. ఏర్పాటు చేసి, రజక విద్యార్థులు సమాజంలో పోటీపడే విధంగా ప్రోత్సాహాన్ని ప్రభుత్వం అందించాలని రజకులు కోరుకుంటున్నారు. రజకులను ఎస్సీ, ఎస్టీ జాబితాలో చేర్చాలని సుమారు 76 సంవత్సరాలుగా డిమాండ్.. చేస్తున్నప్పటికీ సీమాంధ్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదు. అందుకే తెలంగాణ ఉద్యమంలో అలుపెరగకుండా తెలంగాణ రాష్ట్రం సిద్ధించేంతవరకు తమ ప్రాణాలు సైతం ముందు పెట్టి రజకులు ముందుకు నడిచారు. ఈ బంగారు తెలంగాణ తల్లి ఒడిలోనైనా రజకులకు ఆత్మాభిమానం, సమానత్వం, ఆత్మగౌరవం, సమాన హక్కు దొరుకుతాయని రజక ప్రజలు ఆశిస్తున్నారు. రజకులకు కావాల్సిన మూడు ఎకరాలు పొలం, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా, గ్రేటర్ హైదరాబాద్లో రజక సంక్షేమ విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వ భవనం, హాస్టల్, వగైనాసమకూర్చాలి.ప్రధానంగా, రజకులు తరచుగా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉంటారు. వీరి వృత్తిని ఆధారంగా తీసుకుని ప్రభుత్వాలు వాగ్దానాలు చేస్తూ రాజకీయ ప్రయోజనం కోసం ఉపయోగించుకుంటాయి. కానీ ఎన్నికల తరువాత వారి సమస్యలపై పట్టింపు చూపడం లేదు. ఇది వారిని ఓటర్లుగా మాత్రమే చూడడం, మనుషులుగా కాదు అనే దానికే సంకేతం.రజకుల సమస్యలు అనేకం - ప్రాథమిక వనరుల కొరత, సరైన ఉద్యోగ అవకాశాలు లేకపోవడం, ప్రభుత్వ పథకాలు వారికి అందకపోవడం, ప్రొఫెషనల్ స్కిల్స్ అభివృద్ధికి సరైన శిక్షణ లేకపోవడం వంటివి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రజకులకు భూములు లేవు, వాషింగ్ ప్లాంట్ల వసతులు లేవు. నూతన టెక్నాలజీకి అనుగుణంగా మారడానికి ఆర్థిక సాయమూ లేదు. అయినప్పటికీ, పాలకవర్గం వారి పట్ల ఏ దృష్టికోణాన్ని కూడా ప్రదర్శించకపోవడం గమనార్హం.

ఇంకా ముఖ్యంగా, రజకులు ఓ బలమైన సామాజిక వర్గం. అయితే ఈ వర్గం రాజకీయంగా చిత్తుగా విభజించబడి ఉండడం వల్ల, వారు ఒక నిర్దిష్ట శక్తిగా బయటపడలేకపోతున్నారు. వారి సమస్యలు ఒక నిర్దిష్ట ఏజెండాగా ఏ పార్టీ పరిగణించకపోవడమూ, వారు ఓట్లు వేస్తున్న పార్టీలు వారిని మోసం చేయడమూ జరుగుతోంది.రజకులు ఎస్సీ/బీసీ జాబితాల్లో బహుశా వేరే వర్గాలలో చేరి ఉన్నప్పటికీ, వారి వృత్తి ఆధారంగా ప్రత్యేక విధానాలు అవసరం. కేంద్రం, రాష్ట్రాలు వారికోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి, వృత్తి ఆధారంగా శిక్షణ, రుణాలు, సామాజిక భద్రత లాంటి అంశాల్లో మద్దతు ఇవ్వాలి. కానీ ఈ విషయాల్లో పాలకులు ఏ చర్యలు తీసుకోవడం లేదు.

ఈ నిర్లక్ష్యం వారి జీవనోపాధిని ముప్పులోకి నెడుతుంది. అవమానాలు, విరోధాలు ఎదుర్కొంటున్న రజకుల పరిస్థితిని మార్చడానికి సమాజం ఒకటిగా నిలవాలి. వారికీ గౌరవంతో జీవించే హక్కు ఉందన్న దాన్ని గుర్తు చేయాలి.పాలకులు తమ కళ్లలో సామాజిక సమానతను చూపించాలంటే, రజకుల పట్ల వ్యహారంలో మార్పు తెచ్చుకోవాలి. శ్రామిక వర్గాల పట్ల గౌరవం చూపకపోతే, ప్రజాస్వామ్యానికి కూడా అర్థం లేదు. రజకుల బాధలు పట్టించుకునే రోజు ఎప్పుడొస్తుందో అన్నది ఇప్పుడు ప్రశ్నగా మిగిలిపోతోంది.

ఇక తెలంగాణ రాష్ట్రంలో "గల్లీకో సంఘం," సంఘాలు ఏర్పడడం వల్ల వైనం చులకనగా మారిన విషయం సామాజిక, రాజకీయ, ఆర్థిక పరంగా తీవ్రమైన సమస్యగా మారింది. పూర్వకాలంలో ఒకటే లక్ష్యంతో ఏర్పడిన సంఘాలు సమాజాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పంచుగల వేదికలుగా పనిచేశాయి. కానీ ఈ రోజుల్లో అనేక సంఘాలు ఏర్పడడంతో, వాటి ఉద్దేశ్యం, విధానం చాలా చులకనగానే మారిపోయింది. మొదటగా, సంఘాల సంఖ్య ఎక్కువై, వాటి ఉద్దేశాలు మరియు పనితీరు అస్పష్టంగా మారిపోయాయి. చాలా సార్లు ఈ సంఘాలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నట్లు కనిపిస్తాయి. రాజకీయ రంగంలో ప్రాముఖ్యత పొందేందుకు, తమ ప్రభావాన్ని పెంచుకునేందుకు, వ్యక్తిగత హితాలు నెరవేరుస్తూ వైనం ఎక్కువవుతుంది. ఫలితంగా, సమాజంలో అవగాహన కంటే అపవాదాలు, అభ్యంతరాలు, సంఘాలు మధ్య విభేదాలు పెరుగుతాయి.ఇంకా, ఈ వైనం కారణంగా, నకిలీ, అప్రామాణిక సంఘాలు కూడా పుట్టుకొస్తాయి. అవి తమ ఉద్దేశాలను దారితప్పించి, అప్రతిష్ట పాలు పంచుతాయి. నిజమైన అభివృద్ధి, సహకార భావన కంటే ఆత్మకేంద్రీకృత ప్రయోజనాలు ముందుకెళ్తాయి. ముఖ్యంగా, సంఘాల నాయకత్వంలో అవినీతి, అణచివేత చర్యలు కనిపిస్తాయి. అవి సంఘాల పేరును మ్రొక్కేసి, సామాజిక విశ్వసనీయతను తగ్గిస్తాయి.అనేక సంఘాలు ఏర్పడడం వల్ల వైనం తీవ్రత పెరిగి, సామాజిక సమరసతకు కూడా ముప్పు ఏర్పడింది. కొందరు సంఘాల మధ్య పోటీ, టుటు, నేనునేను పోరాటాలు, పరస్పర విమర్శలు సామాజిక ఏకత్వాన్ని బలహీనపరుస్తున్నాయి. ప్రజల విశ్వాసం తగ్గిపోవడం వల్ల నిజమైన సేవలపై కూడా నమ్మకం తగ్గింది. ఇది ప్రభుత్వ, అర్థ ప్రభుత్వ సంస్థలకు కూడా ప్రతికూల ప్రభావం కలిగిస్తుంది.ఇలా వైనం, గోల పెరుగుతూ ఉండటం వల్ల సమాజంలో కలవరమే కాకుండా, అభివృద్ధి పనులు కూడా ఆగిపోతున్నాయి. సంఘాల సార్థకత తగ్గిపోవడం వల్ల, ప్రజల జీవితాల్లో వాస్తవ మార్పులు సాధించడం కష్టమవుతుంది. అందుకే సంఘాల స్థాపనలో కచ్చితమైన నియంత్రణలు, సమర్థమైన నియమాలు అవసరం. అవి పాటించకపోతే, సంఘాల బలహీనత పెరుగుతుంది, వైనం ఇంకా ఎక్కువవుతుంది.మొత్తానికి, అనేక సంఘాలు ఏర్పడటం వలన వైనం చులకనగా మారడం వల్ల సమాజానికి, అభివృద్ధికి, న్యాయప్రవాహానికి తీవ్ర హానికరంగా మారుతుంది. అందువల్ల సంఘాలు తమ అసలు లక్ష్యాన్ని మర్చిపోకుండానే, సహకారంతో, సమన్వయంతో పనిచేయాలి. సమాజం చురుకుగా, కృషితో ముందుకు వెళ్లేందుకు మాత్రమే సంఘాల ప్రాముఖ్యత ఉంటుంది.

తెలంగాణలో రజకుల జనసంఖ్య, వృత్తి మార్పులు రజకుల సంఖ్య లక్షల్లో ఉంది. ప్రధానంగా మండల, గ్రామ స్థాయిలో, నగరాల్లోనూ వీరి సముదాయం ఉంది. పాత తరాలు బట్టలు ఉతికే వృత్తిని కొనసాగించినా, కొత్త తరాలు ఆర్థికంగా స్థిరపడేందుకు ఇతర వృత్తులవైపు అడుగులు వేస్తున్నాయి. కొందరు కూలీలుగా, కార్మికులుగా మారగా, కొందరుచిన్న వ్యాపారాలుచేసుకుంటున్నారు. అయినా ఇప్పటికీ చాలామంది washermen వృత్తిలోనే కొనసాగుతున్నారు. ప్రభుత్వ మద్దతులు లేకపోవడం, ఆధునిక యంత్రాల అందుబాటులో లేకపోవడం వల్ల వీరు ఉపాధిలో నష్టపోతున్నారు.

సామాజిక, ఆర్థిక స్థితిగతులు

రజకులు ప్రధానంగా పేద వర్గానికి చెందినవారు. వారి నివాసాలు నగర పక్కన శివారులో, గ్రామాలలో వెలివాడల్లో ఉంటాయి. విద్యా అవకాశాలు తక్కువ, ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. పెద్దగా భూములు లేకపోవడం, ఎలాంటి స్థిరాస్తి లేకపోవడం వల్ల ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు. స్వయం ఉపాధికి అవసరమైన పెట్టుబడులు లేకపోవడం, బ్యాంకుల నుండి రుణాల దొరకకపోవడం కూడా ప్రధాన సమస్యలు.

రాజకీయ ప్రాతినిధ్యం లోపం..

రజకులకు రాజకీయ పార్టీల్లో స్థానం చాలా తక్కువగా ఉంది. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ స్థాయిలో గాని, పార్టీ పొలిట్‌బ్యూరోలలో గాని రజకులకు నామమాత్రమైన ప్రాతినిధ్యమే ఉంది. ఇది ఈ వర్గానికి రాజకీయ అశ్రయం లేకపోయిన సూచన. వారి సమస్యలను శాసనసభల్లో ప్రస్తావించే వారే తక్కువ. రజకులు తమకు రాజకీయ న్యాయం కావాలంటూ నిరంతరం పోరాడుతున్నారు. కానీ సమకాలీన అభివృద్ధి, విద్య, ఆరోగ్య, ఆర్థిక రంగాల్లో అనేక అవరోధాలతో వారు పశ్చాత్తాపంగావెనుకబడిపోయారు. ఈ నేపథ్యంలో రజకుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టడం చాలా అవసరం.రజకులు అనేక ప్రాంతాల్లో తక్కువ విద్య, ఆర్థిక పరిమితులు, సామాజిక దుస్థితి కారణంగా పూర్వీకుల సంప్రదాయ వృత్తిలో ఉండిపోతున్నారు. ఇది వారి సమగ్ర అభివృద్ధికి ఆటంకం అవుతోంది. రజకుల వృత్తి కొంతమందికి అస్థిరమైన ఉపాధి, కనీస జీతాలు అందటం వల్ల వారి జీవన ప్రమాణం తక్కువగా ఉంటుంది. అలా ఉంటే వారికి ప్రోత్సాహక చర్యలు, ఆర్థిక సహాయం, రజకులు విద్యలో తక్కువ పాల్గొనడం, అధిక చదువుకునే అవకాశాలు లేకపోవడం వల్ల తదుపరి తరం వారి అభివృద్ధి తగ్గుతుంది. అందుకే ప్రభుత్వాలు విద్యా రంగంలో రజకులకు ప్రత్యేక స్కాలర్‌షిప్లు, మెరుగైన పాఠశాలలు ఏర్పాటు చేయాలి.

ఆరోగ్య సేవలు,ఆర్థిక సరిహద్దుల వలన రజకులు మంచి వైద్యసేవలు పొందడం కష్టమే. ప్రభుత్వ ఆరోగ్య పథకాలు, ఫ్రీ వైద్య చికిత్సలు, ఆరోగ్య శిబిరాలు వారి ఆరోగ్య స్థాయిని పెంచడానికి అవసరం.

సాంస్కృతిక పరిరక్షణ,రజకుల సంప్రదాయాలను గుర్తించి, వారి కళలు, సంస్కృతిని ప్రోత్సహించడం వల్ల వారికి గుర్తింపు కలుగుతుంది. ఇది వారి ఆత్మ గౌరవాన్ని పెంచుతుంది.ప్రత్యేక రిజర్వేషన్లు,రజకులు మరింతగా పురోగమించడానికి వారి ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యాసంస్థలలో రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా వారికి సమాన అవకాశాలు కల్పించవచ్చు. స్కిల్స్ అభివృద్ధి కార్యక్రమాలు,ఆధునిక వృత్తులలో ప్రవేశం కోసం నైపుణ్యాలు నేర్పించే శిక్షణా ప్రోగ్రాములు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. రజకులు సాంఘిక, ఆర్థిక, విద్యా పరంగా వెనుకబడి ఉన్న వర్గం కావున, వారి సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ఈ చర్యలు వారు సమాజంలో సమాన, గౌరవప్రద స్థానాన్ని పొందడానికి దోహదపడతాయి. అందువల్ల, రజకులను ఆమడ దూరంలో ఉంచకుండా, ప్రభుత్వ పథకాలు, నిధులు, మద్దతు అందించడం ఎంతో అవసరం.

రజకులకు కేటాయించిన భూములు కబ్జాకు గురవడం - తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో అనేక కుల సంఘాలకు భవనాల నిర్మాణం కోసం రెండు మూడు ఎకరాల చొప్పున భూములు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రజకుల సంఘానికి కూడా మేడిపల్లిలో రెండు ఎకరాల భూమిని అప్పటి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం కేటాయించింది. అయితే, ఆ భూములు ప్రస్తుతం కబ్జాకు గురవడమే కాకుండా, రజకుల అభివృద్ధికి వెన్నుపోటుగా మారాయి.

రజకులు అనేవారు , బట్టలు దుస్తులు కడిగే వృత్తిని పునాది చేసుకుని శ్రమజీవులుగా జీవించే వర్గం. ఈ వర్గాన్ని సామాజిక, ఆర్థికంగా మౌలికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో భవనాల కోసం స్థలాన్ని కేటాయించారు. రజక భవన్, ట్రైనింగ్ సెంటర్, సామూహిక కార్యక్రమాలకు వీలుగా ఈ భూమిని ఉపయోగించాలన్నది ఆలోచన. కానీ ఆ స్థలం అసలు రజకులకు ఉపయోగపడక ముందే ప్రైవేట్ చేత కబ్జాకు గురవ్వడం బాధాకరం.ఇది ఒక్క భూమి సమస్య మాత్రమే కాదు, ఇది ప్రభుత్వం ఇచ్చిన హామీలపైనే నమ్మకాన్ని దెబ్బతీయడమే. భూమిని కబ్జా చేసిన వారి వెనక రాజకీయ ఆశ్రయం ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార యంత్రాంగం మాత్రం ఇప్పటివరకు చోద్యం ముట్టించని స్థితిలో ఉంది. ఇది రజకుల వర్గం పట్ల న్యాయం కాదు. రాజకీయపరంగా శబ్దాలు చేస్తూ పౌరుల మద్దతు పొందే నాయకులు, ఎన్నికల సమయంలో ఓట్లు అడిగే పార్టీలు - ఇటువంటి సమస్యలపై మాత్రం మౌనం పాటించడం అత్యంత బాధాకరం. రజకులు గతంలో అగ్రహార వ్యవస్థకు బలై, ఆర్థికంగా వెనుకబడ్డ వర్గంగానిలిచారు.ఈతరహావ్యవహారాలు వారి అభివృద్ధికిఅడుగడుగునఅడ్డంకులు కలిగిస్తున్నాయి .ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణంగా స్పందించాల్సిన అవసరం ఉంది. మేడిపల్లిలో కేటాయించిన భూమిపై కబ్జా ఆగడాలు ఎవరి ద్వారా జరిగాయి? ఎలాంటి స్థల పత్రాలు ఉన్నాయో విచారణ జరిపి, అసలైన దానిని రజకులకు అప్పగించాలి. అలాగే, రజకుల అభివృద్ధికి మరింత స్థలాన్ని కేటాయిస్తూ, నిధులు విడుదల చేయాలి.సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధే సమగ్ర అభివృద్ధికి మార్గం. కాబట్టి, వంచించబడిన రజకుల వర్గానికి న్యాయం జరిగేలా ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలి. లేనిపక్షంలో ఇది కులవర్గాల నమ్మకాన్ని కోల్పోయేపరిస్థితికిదారి తీస్తుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతీసుకొని రజకులకు మేలు జరిగేలా చూడాలని యావత్,రజక సమాజంఅభ్యర్థిస్తున్నది.గత ప్రభుత్వంలో కుటిల రాజకీయాలే తప్ప రజకులకు ఒరగలేదని నగ్నసత్యం.



- మన్నారం నాగరాజు,
తెలంగాణ లోక్‌సత్తా పార్టీ,
రాష్ట్ర అధ్యక్షుడు,
95508 44433.



అవునంటే కాదనిలే....
కాదంటే అవుననిలే......
"ఆయన" గారి మాటలకు...
అర్థాలే వేరేనోయ్,
వేరే లేవోయ్.
నేడంటే నేడే కాదోయ్
రేపంటే రేపే కాదోయ్
రెండంటే రెండే కాదోయ్,
వారం అంటే... వారమే కాదోయ్,
రెండు వారాలంటే..
రెండు వారాలే కాదోయ్,
రెండు రోజులేనోయ్,
ఆయన భాషలో రెండు రోజులేనోయ్,
ఆ మాటను...
ఆయన ప్రత్యేక భాషనూ...
దానిలోని గుట్టును...
లోగుట్టునూ....
అర్థం చేసుకోకపోవడం అజ్ఞానమేనోయ్,
ఒట్టి అమాయకత్వమేనోయ్,
ఇరాన్ కర్మమేనోయ్,
ఇది ఇంతేనోయ్,
"పెద్దన్న" కదనోయ్,
ఆయన తీరు అదేనోయ్,
అది అంతేనోయ్.



- గందె గోవర్ధన్,
ప్రత్యేక ప్రతినిధి, విశ్వంభర దినపత్రిక
ఫోన్ : 9347056621

# హైకోర్టు తీర్పుప్రకారం 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్**






**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ 30 లోగా నిర్వహించాలని తీర్పు ఇచ్చిందని ఈ తీర్పును బిజెపి స్వాగతిస్తున్నట్లు బిజెపి రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య తెలిపారు.అయితే, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ తీర్పు ప్రకారం, కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్లుగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఇప్పటికే బీసీ రిజర్వేషన్లకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి గారు మద్దతు ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ గారు స్వయంగా స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లను ఇవ్వాల్సిన అధికారం, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అని అన్నారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 243%ఙ%6 ప్రకారం ఈ అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ అధికారాన్ని వినియోగించుకుని బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల హామీని ప్రకటించింది. మేనిఫెస్టోలో కూడా అదే హామీ ఇచ్చారు. ఇప్పుడు దానిప్రకారం 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరపాలి.కొందరు "50 శాతం సీలింగ్" పేరుతో సుప్రీంకోర్టు లేదా హైకోర్టు స్టే ఇస్తుందేమో అనే వాదనలు చేస్తున్నారు. ఇది పూర్తిగా తప్పుదారి పట్టించే గోబెల్స్ ప్రచారం మాత్రమే నన్నారు.ఇప్పటికే %జుబొ% రిజర్వేషన్ ద్వారా సుప్రీంకోర్టు 60 శాతం వరకూ రిజర్వేషన్లు గరిష్టంగా ఉంటాయనే అభిప్రాయాన్ని ప్రకటించింది. గతంలో సుప్రీంకోర్టే కొన్ని సందర్భాల్లో – 50 శాతం సీలింగ్ అనేది రాజ్యాంగంలో లేదు, అవసరమైతే దాన్ని దాటి వెళ్ళవచ్చని వ్యాఖ్యానించింది.రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి బీసీ జనాభా లెక్కలు తేల్చింది. ఆ లెక్కల ప్రకారం రాష్ట్రంలో బీసీలు 42 శాతం కన్నా ఎక్కువగా ఉన్నారన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న అభిప్రాయంతో అసెంబ్లీలో చట్టం కూడా చేశారు. రాజ్యాంగపరంగా, న్యాయపరంగా ఎలాంటి అడ్డంకులు లేవు.243%ఙ%6 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిస్థాయి అధికారం ఉంది. సుప్రీంకోర్టు తీర్పులు, రాజ్యాంగం కూడా ఈ విషయాన్ని అడ్డుకోవడం లేదు.ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం చేసింది. జనాభా లెక్కలు ఉన్నాయి. డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఉంది. అలాంటి స్థితిలో 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించడంలో ఎలాంటి అడ్డంకి లేదు అని అన్నారు.హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేసి, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించాలని బీజేపీ స్పష్టంగా డిమాండ్ చేస్తోందన్నారు.అన్ని బీసీ సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలూ అందరూ స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి న్యాయపరమైన, రాజ్యాంగపరమైన, చట్టపరమైన అవరోధాలు లేవన్నారు.బీసీ రిజర్వేషన్ల అంశంలో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పెట్టినప్పుడు అన్ని పార్టీలూ మద్దతిచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ హామీ ఇచ్చారు. కనుక, ఈ హామీ అమలుకు ఇప్పుడు వెనుకడుగు వేయడం తగదన్నారు.బీసీ రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రం మీద నెపం నెట్టే అవసరం తగదు. కేంద్రం ఎప్పుడూ ఈ విషయంలో అడ్డు కాదని స్పష్టం చేశారు. రిజర్వేషన్లపై చట్టాలు చేయడమూ, అమలు చేయడమూ రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. 243–%ఙ% ఆర్టికల్ ప్రకారం బలమైన రాజ్యాంగపరమైన అధికారం రాష్ట్రానికి ఉంది.తమిళనాడు, బీహార్ రాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వాలే రిజర్వేషన్లు పెంచుతూ జీవోలు జారీ చేశాయి. ఆపై అమలు సమయంలోనే కొన్ని సందర్భాల్లో కోర్టుల్లో స్టేలు వచ్చాయి. కానీ అక్కడి ప్రభుత్వాలు చర్యలు తీసుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేంద్రం మీద నెట్టే ప్రయత్నం చేస్తూ కాలయాపన చేస్తోంది. ఇది సరైన విధానం కాదన్నారు.బీసీ రిజర్వేషన్లపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసి 42% రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్తేనే బీసీలకు న్యాయం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# ఒట్టి చేతులతో చిరుతపులితో పోరాటం



**ఉత్తరప్రదేశ్** తనపై దాడికి దిగిన చిరుతపులితో ఓ యువకుడు యుద్ధం చేశాడు. ఒట్టి చేతులతో దాన్ని మట్టి కరిపించాడు. రక్తం పారుతున్నా కూడా వదలకుండా దానితో పోరాటం చేశాడు. ఈ సంఘటన ఉత్తర ప్రదేశ్‌లో సోమవారం చోటుచేసుకుంది. అటవీ శాఖ అధికారుల కథనం ప్రకారం.. ఉత్తర ప్రదేశ్, లఖీమ్ పూర్ ఖేరీ జిల్లా గిరిధర్ పూర్వ గ్రామానికి చెందిన 35 ఏళ్ల మిహీలాల్ అక్కడి ఇటుకల బట్టీలో పని చేస్తున్నాడు. రోజులాగే సోమవారం కూడా ఇటుకల తయారీలో నిమగ్నమై ఉన్నాడు. అతడికి కొంత దూరంలో మరికొంత మంది పని చేస్తున్నారు. ఇటుకల బట్టీలోని చిమ్నీలో ఓ చిరుతపులి దాక్కుని ఉంది. ఆ విషయం తెలియని మిహీలాల్ ఇటుకల బట్టీ దగ్గరకు వెళ్లాడు. లోపల నక్కి ఉన్న చిరుతపులి అతన్ని చూసింది. బయటకు రక్కున వచ్చింది. మిహీలాల్‌పై దాడి చేయటం మొదలెట్టింది. అయితే, చిరుతను చూసి అతడు భయపడలేదు. ఒట్టి చేతుల్తో దాంతో పోరాటం చేయటం మొదలెట్టాడు. మిహీలాల్‌పై చిరుత దాడి గురించి కొద్దిసేపటికే పక్కన ఉన్న వాళ్లకు తెలిసిపోయింది. వెంటనే అతడికి సాయం చేయడానికి రంగంలోకి దిగారు. ఇటుకలతో పులిపై దాడి చేశారు. అయినా ఆ చిరుత అతన్ని విడిచిపెట్టలేదు. కొన్ని నిమిషాల పాటు పోరు నడిచింది. ఆ తర్వాత చిరుత సంధి తప్పించుకున్న మిహీలాల్ అరటి తోట వైపు పరుగులు తీశాడు. చిరుత కూడా అతడిని వెంబడించింది.అరటి తోటలోకి వెళ్లిన తర్వాత ఆ వ్యక్తి చిరుత నుంచి తప్పించుకున్నాడు. జనాల దాడిలో తీవ్రంగా గాయపడ్డ చిరుత మాత్రం తోటలోనే ఉండిపోయింది. చిరుత గురించి అటవీ శాఖ అధికారులకు సమాచారం వెళ్లింది. వారు హుటాహుటిన అరటి తోట దగ్గరకు వచ్చారు. దాన్ని పట్టుకునే ప్రయత్నం చేశారు. అయితే, ఆ చిరుత అటవీ శాఖ వారిపై కూడా దాడి చేసింది. ఫారెస్ట్ రేంజర్ కుమార్ దీక్షిత్, రేంజర్ సైపెంద్ర చతుర్వేది, పోలీస్ అధికారి రామ్ సజివాన్, గ్రామస్తుడు ఇక్బాల్ ఖాన్ చిరుత దాడిలో గాయపడ్డారు.

# తొమ్మిదేళ్ల తర్వాత నేను సీఎం అయ్యేందుకు కృషి చేస్తా

**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన అద్భుతంగా సాగుతుంది.**
**తొమ్మిది రోజుల్లోనే రైతుభరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసింది**
**లిక్కర్ స్కాంలో వందల కోట్లు కవితకు ఎక్కడివి?**
**తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**




**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రాష్ట్ర రాజకీయాల్లో ఒక ఆసక్తికరమైన చర్చకు తెరలేపారు. ముఖ్యమంత్రి పదవిపై తన ఆకాంక్షను పరోక్షంగా వెల్లడిస్తూనే, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ముఖ్యమంత్రి పదవి గురించి జగ్గారెడ్డి మాట్లాడుతూ, వచ్చే మూడేళ్లు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని, ఆ తర్వాత ఐదేళ్ల కాలానికి కూడా ముఖ్యమంత్రి కావడానికి ఆయన ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. అయితే, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయిన తర్వాత తాను ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రయత్నిస్తానని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఆ సమయంలో తన అభ్యర్థిత్వాన్ని ప్రజల ముందు ఉంచుతానని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అద్భుతంగా సాగుతుందని ఆయన అన్నారు. గతంలో రైతు బంధు వేసేందుకు బీఆర్ఎస్ ఐదు నెలల టైం తీసుకునేదని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతుభరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమచేసిందని ఆయన అన్నారు. బీఆర్ఎస్ హయాంలో డబ్బులు అందుబాటులో ఉండి కూడా వేయలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు కడుతూ కూడా రైతు భరోసా వేసిందన్నారు.మరోవైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కూడా జగ్గారెడ్డి స్పందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అంతా ఫోన్ ట్యాపింగ్‌తోనే నడిచిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు అంతా ఏం చేస్తున్నారని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిఘా పెట్టిందని. తన ఫోన్ కూడా ట్యాప్ అయినట్టు పోలీసులు తనకు చెప్పినట్టు తెలిపారు. కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాప్ చేయడంపైనే దృష్టి పెట్టిన బీఆర్ఎస్ గత పదేళ్ల రాష్ట్ర పాలనను గాలికొదిలేసిందని విమర్శించారు.

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం..**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేస్తున్న వ్యాఖ్యలపై జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. కవిత ప్రతి విషయాన్ని అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆమె బీఆర్ఎస్‌లో ఉన్నా బయటకు వచ్చినా పెద్ద తేడా ఏమీ ఉండదని అన్నారు. కవిత మాట్లాడే మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని విమర్శించారు. సాధారణంగా తండ్రి రాజకీయ వారసత్వం కుమారుడికి వస్తుందని, ఒకవేళ కుమారుడు లేకపోతే కుమార్తెకు అవకాశం దక్కవచ్చని వ్యాఖ్యానించారు. తాము స్పందించే స్థాయి నాయకురాలు కవిత కాదన్నది తమ అభిప్రాయమని జగ్గారెడ్డి అన్నారు. కవిత ఎందుకు ఇంత పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమాన ప్రాధాన్యత కలిగిన నేతలని, వారు రాజకీయంగా ఒకరినొకరు విమర్శించుకుంటే అర్థం ఉంటుందని తెలిపారు.తమ గురించి కవిత అనవసరంగా ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ఢిల్లీ మద్యం కుంభకోణం వ్యవహారంలో కవిత ప్రమేయంపై జగ్గారెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ స్కాంలో పెట్టుబడులు పెట్టడానికి కవితకు ఇన్ని వందల కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి వచ్చాయని జగ్గారెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

# బోనమెత్తిన భాగ్యనగరం... ప్రారంభమైన ఆషాఢ బోనాలు

**తెలంగాణ బోనాలు సంస్కృతి, ఐక్యతకు ప్రతీక**
**అమ్మ వారి దర్శనం ప్రతి ఒక్కరికి కల్పించాలి**
**పోలీస్ శాఖ నిరంతరం నిఘా ఉంచాలి.**
**భక్తులకు ఎలాంటి అసౌకర్యం ఇబ్బంది కలగవద్దు**
**మంత్రులు పొన్నం, కొండా సురేఖ**

**విశ్వంభర, హైదరాబాద్:** అమ్మవారి ఆశీర్వాదాలు తెలంగాణ పై ఉండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో పైనింపాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.జగదాంబ మహంకాళి గోల్కొండ బోనాల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసన సభా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ గోల్కొండ జగదాంబ అమ్మవారి అనుగ్రహం మనపై ఉండాలని, కొన్ని వందల సంవత్సరాల నుండి జంట నగరాల్లో వైభవ వేతంగా బోనాల సాంప్రదాయం కొనసాగుతుందని గోల్కొండ జగదాంబ అమ్మ వారు చాలా మహిమగల తల్లి అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్ జంట నగరాల్లో నిర్వహించే బోనాల నిర్వహణకు రూ. 20 కోట్ల రూపాయలు ముందుగానే అంద జేశారని అన్నారు.జగదాంబ అమ్మవారి ఆశీస్సులు ప్రభుత్వంపై ఉండాలని అలాగే రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుండాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గోల్కొండ బోనాలకు ఎంతో ప్రాముఖ్యత, ప్రాధాన్యత చరిత్ర ఉందని అన్నారు. జంట నగరాల్లో దారులన్నీ గోల్కొండ వైపే ఉన్నాయని ప్రజలు భక్తులు తండోపతండాలుగా వస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని అలాగే భక్తులు, ప్రజలకు పోలీసులు అలాగే అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని మంత్రి సూచించారు.రాష్ట్ర నలుమూలల నుండి బోనాల పండుగ ప్రాముఖ్యత పట్ల హైదరాబాద్ మహానగరానికి ప్రజలు, భక్తులు తరలివస్తున్నారని అన్నారు.తెలంగాణ బోనాలు సంస్కృతి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతం కంటే మెరుగ్గా అన్ని ఏర్పాట్లు చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి బోనాల నిర్వహణకు రూ.20 కోట్లు అందించిందని సందర్భంగా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఆషాడ మాసంలో సంప్రదాయరీతిలో గోల్కొండ జగదాంబ అమ్మవారికి తొలి బోనం సమర్పించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అలాగే ప్రభుత్వం ఈ బోనాల నిర్వహణకు ఎంత ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. అమ్మవారికి సమర్పించే బోనాలలో భక్తులు సంస్కృతి, ఐక్యత ఇమిడి ఉంటుందని భక్తులకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండాచూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నెలరోజుల పాటు బోనాల నిర్వహణ కార్యక్రమం నిర్వహణ సందర్భంగా ఎక్కడ కూడా ఇలాంటి సంఘటనలు జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని, బోనాలు, ఇతర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. తదుపరి స్పీకర్, మంత్రులు, ప్రజా ప్రతినిధులు తొలి బోనం ఎత్తుకొని పట్టు వస్త్రాలతో అమ్మవారి ఊరేగింపులో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనంను సమర్పించారు.ఈ సభా కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ వెంకట్రావు, హైదరాబాద్ సిపి సివి ఆనంద్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు హనుమంతరావు, ఆలయ కమిటీ చైర్మన్ చిట్టిబాబు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకపోవడం సరైనదికాదు

**కేసీఆర్ వల్లనే తండాల గ్రామపంచాయితీలయ్యాయి**
**భూక్య సంజీవ్ నాయక్**




**విశ్వంభర, హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకపోవడం సరైనదికాదని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. లంబాడీలకు అన్యాయం చేస్తే సహించబోమని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో లంబాడీలు ముఖ్యపాత్ర పోషించినప్పటికీ సరైన గుర్తింపు లేదన్నారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మహాసభ జరిగింది. అంతకముందు సీఎం రేవంత్ రెడ్డిపై విధానాల పై కదం తొక్కుతూ ఆర్టీసీ కళ్యాణ మండపం నుంచి సుందరయ్య విజ్ఞాన కేంద్రం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో సంజీవ్ నాయక్ మాట్లాడుతూ... కులగణన చేపట్టినప్పుడు మేముకూడా మద్దతు పలికామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్ని ఉద్యమాలు చేసిన తండాలు గ్రామ పంచాయితీలు కాలేదని కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మా తండాలకు మా రాజ్యాం కావాలంటే ఆయన స్పందించి తండాలను గ్రామపంచాయితీలు చేశారని అది కేసీఆర్ వలనే సాధ్యమయ్యింది అన్నారు. కేసీఆర్ మమ్మల్ని పిలిచి తెలంగాణ భవన్లో గొప్ప సమావేశం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి గద్దెనెక్కంటే మా బంజారాల బిడ్డల కృషి ఉందన్న విషయం మరిచిపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి లంబాడీలు కూడా కారణమేనని అన్నారు గ్రామ పంచాయితీలో తట్టెడు మట్టి తీయ లేదని కళ్యాణ లక్ష్మీ ద్వారా తులం బంగారం ఇవ్వలేదని విమర్శించారు.తండాల అభివృద్ధి కోసం 25 లక్షల ఇస్తామని చెప్పి విస్మరించారని చేవేళ్ల డిక్లరేషను అమలు చేయలేదని విమర్శించారు. ట్రైకార్ రుణాలు 350 కోట్లు వాళ్ల కింద పెట్టుకొని ఇప్పటికి ఇవ్వలేదని మా జాతి బాగుపడొద్దా అని ప్రశ్నించారు. బంజారా బిడ్డలకు ఇందిరమ్మ ఇండ్లు, 5 లక్షలు ఇస్తామన్నారని మాకు ఆ డబ్బులు వద్దు సబ్ ప్లాన్ నిధులు ఎక్కడికి పోతున్నాయని ప్రశ్నించారు. హుస్సేన్ సాగర్ చెత్త తీయడానికి మేంపనికి వస్తాం కానీ..మా నిధులు మాకు ఇవ్వాలా అని అన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం పట్టుకున్నారు. రాజ్యాంగం అమలు అవుతుందని మేం అనుకున్నాం కానీ.. మాకు మంత్రి పదవి దక్కలేదు అన్నారు. మా ఓట్లతో గద్దెనెక్కిన మీరు మీ రాజ్యంలో మా భాగస్వామ్యం ఇవ్వరా అని ప్రశ్నించారు. కాంగ్రెస్లో 4 గురు లంబాడీల ఎమ్మెల్యేలుగా ఉన్నా మంత్రి పదవి దక్కలేదని సేవాలాల్ సేన ఎదురు చూస్తుంది అన్నారు. మా సేనలో ఉన్నవారికి పదవి అడగటం లేదని మీ పార్టీలో ఉన్న లంబాడీలకు పదవి ఇస్తారా చస్తారా అని హెచ్చరించారు. పొంగులేటి మంత్రి పదవి తీసుకున్నారు. కానీ మాకు ఇవ్వడానికి అడగటం లేదని అన్నారు. అనంతరం సేవాలాల్ సేన రాష్ట్ర నూతన కమిటీని ఎనుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్, సైదా నాయక్, లకావత్ భాస్కర్, గ్రేటర్ అధ్యక్షులు వి. కళ్యాణ్ నాయక్, నేనావత్ అజయ్, బానోత్ హుస్సేన్ నాయక్, బాలు నాయక్, లకావత్ స్వరాజ్, రమేష్ మహారాజ్, భూక్య బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల్లో అపోహలు తొలగించి భూ సేకరణపై స్పష్టత ఇవ్వాలి: సిపిఐ నేత కె. నారాయణ

**విశ్వంభర, గుంటూరు:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధాని అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకున్న మరో 40 వేల ఎకరాల భూసేకరణ నిర్ణయంపై సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. గుంటూరులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,గతంలో ఇప్పటికే 33 వేల ఎకరాల భూమిని సేకరించిన ప్రభుత్వం ఇప్పుడు మరింత భూమి కావాలనడం రైతుల్లో అనేక అనుమానాలకు దారి తీస్తుందని పేర్కొన్నారు. భూములు సేకరించే ముందు, ఇప్పటికే సేకరించిన భూముల్లో భవన నిర్మాణాలను పూర్తి చేసి చూపిస్తేనే రైతులు నమ్ముతారని అన్నారు. లేకపోతే పంట భూములు తగ్గిపోవడం వల్ల భవిష్యత్తులో ఆహార కొరత తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందుకే భూ సేకరణ అంశాన్ని ప్రభుత్వం పునరాలోచించాలని సూచించారు.

**బనకచర్ల ప్రాజెక్టుపై వివాదం అర్థరహితం..**

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు బనకచర్ల ప్రాజెక్టును అనవసరంగా రాజకీయ వివాదంగా మార్చడం సరికాదన్నారు. సముద్రంలోకి వెళ్తున్న నీటిని వినియోగించుకునే ప్రాజెక్టు మంచిదేనన్నా, ప్రజలకు ముందుగానే సమగ్ర అవగాహన ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో హంద్రీనీవా, వెలుగొండ వంటి ప్రాజెక్టులు పూర్తి కాకుండానే కొత్త ప్రాజెక్టుకు



నిధులు కేటాయించడాన్ని ఆయన తప్పుబట్టారు.

**పాన్ మసాలా-గుట్కాపై కఠిన చర్యలు తీసుకోండి..**

మాదకద్రవ్య రహిత రాష్ట్ర కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఆలోచనను స్వాగతించిన నారాయణ,ముందుగా చిన్నచిన్న దుకాణాల్లో ఎక్కడికక్కడ దొరుకుతున్న పాన్ మసాలా, గుట్కా లాంటి పదార్థాలను నియంత్రించాలని డిమాండ్ చేశారు.సినీ ప్రముఖులు ఈ ఉత్పత్తులకు ప్రచారం చేయడం సిగ్గుచేటుగా అభివర్ణించారు."నాలుగు ప్యాకెట్లు పట్టుకొని చేతులు దులిపే విధంగా కాదు, ఉత్పత్తి చేసే వారిపై, సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి,"అని డిమాండ్ చేశారు.గతంలో ఏర్పాటైన ఎస్ఐటీ (SIT) ఇప్పటికీ నివేదిక ఇవ్వకపోవడం పై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాలు భాగస్వామ్యం కావాలి, రాబోయే సిపిఐ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరగాలని కోరుతూ, అందరూ వాటిలో పాల్గొని విజయవంతం చేయాలని నారాయణ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయకార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు,జిల్లాకార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, నగర కార్యదర్శి కోట మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

విశ్వంభర
V3 NEWS

# మిర్యాలగూడలో మాదక ద్రవ్యాల నిర్మూలపై అవగాహన ర్యాలీ

**○ రాజీవ్ చౌక్‌లో డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞ చేయించిన సీఐ మోతిరాం**

**విశ్వంభర, మిర్యాలగూడ :** నల్గొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశానుసరం మిర్యాలగూడ వన్ టౌన్ , టూ టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, చట్ట పరమైన చర్యలు, శిక్షలు, డ్రగ్స్ వ్యసనం నుంచి ఎలా బయటపడాలి, డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థులు పాత్ర తదితర అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మోతిరామ్ మాట్లాడుతూ.. కొందరు గమ్మత్తును ఆస్వాదించేందుకు, మరికొందరు మానసిక ఒత్తిడి, సమస్యలు వలన, విద్యార్థులు, యువత కొత్త పరిచయాలు ద్వారా చెడు వ్యసనాలతో డ్రగ్స్ సేవించడం మొదలు పెడతారని, తుదకు వాటికి బానిసలై దొంగతనాలు, చైన్ స్నాచింగ్ ఇతర నేరాలకు పాల్పడుతున్నారని, డ్రగ్స్ వాడకం వలన ఆరోగ్యపరంగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని తెలియజేశారు. డ్రగ్స్ వాడకం వలన శరీరంలో నేరుగా మెదడు, కేంద్ర నాడీ వ్యవస్థపై ఎక్కువ ప్రభావం ఉంటుందని, క్రమేపి ఇతర వ్యవస్థలపైనా దారుణమైన దుష్ప్రభావాలు ఏర్పడి రోగనిరోధక వ్యవస్థ, జీర్ణవ్యవస్థ పనితీరు దెబ్బతిని, శరీరం శుష్కించిపోతుందని, లివర్, ఊపిరితిత్తుల పనితీరు మందగించి, రక్తనాళాలు కుంచించుకుని గుండె అకస్మాత్తుగా ఆగిపోయే పరిస్థితి తలెత్తుతుందని, మెదడు, నరాలు దెబ్బతిని పక్షవాతం వస్తుందని, చివరకు బ్రతికున్న జీవచ్ఛవంలా మారిపోతారని తెలిపారు. గంజాయి, హెరాయిన్, కొకైన్3 లాంటి డ్రగ్స్ రవాణా చేసినా, అమ్మినా, సేవించినా, వాటిని కలిగి ఉన్నా ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని, ఒకసారి డ్రగ్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదయ్యి భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, పాస్ పోర్ట్, వీసాల వంటివి రావని, సమాజంలో గౌరవం కోల్పోతారని అన్నారు. డ్రగ్స్ వలన వాటిని అమ్మిన వ్యాపారులకు మాత్రమే లాభమని, సేవించిన వారికి తీవ్ర నష్టమని, కావున విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలు మీ దరి చేరకుండా స్మార్ట్ గా వ్యవరించాలని, ఎట్టిపరిస్థితుల్లో డ్రగ్స్ వాడటం అలవాటు చేయరాదని సూచించారు. యువత ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని బంగారు జీ




వితాన్ని నిర్మించుకోవాలని సూచించారు. ఎవరైనా డ్రగ్ అడిక్షన్ నుండి బయట పడాలంటే వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం, డిఅడిక్షన్ సెంటర్లో కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేయటం వంటివి చేస్తామని తెలిపారు. మాదకద్రవ్యాలు రవాణా చేసిన, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా గంజాయి మరియు మాదకద్రవ్యాలు ఉన్నట్లు సమాచారం పోలీసులకు అందిస్తే వారికి తగిన నగదు బహుమతి ఇవ్వబడుతుందని, , సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. తదుపరి రౌండ్ వద్ద వరకు ర్యాలీ చేసి మానవహారం నిర్వహించి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్ఐ రాంబాబు, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది, ఎక్సైజ్ ఎస్సై, అభ్యాస్ స్కూల్, కాకతీయ స్కూల్, బొక్కలవాడ స్కూల్ విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ కళాశాల విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**

**విశ్వంభర, హైదరాబాద్ :** అంబర్పేట నియోజకవర్గం గోల్‌నాకలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాదయాత్ర ద్వారా ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని సంబంధిత అధికారులతో ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారికి ఆదేశాలను జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ తులసి రామ్ నగర్ లంక బస్తీలో డ్రైనేజీ సమస్య విని త్వరలో పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గోల్నాక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సివిల్ సప్లై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రేషన్ కార్డులు లేని వారి గురించి, రేషన్ కార్డులలో అదనపు పేర్ల నమోదు ఇతర సమస్యలపై ప్రజలు ఎదుర్కొన్న సమస్యలపై సమీక్ష నిర్వహించి సరిత గతిన పూర్తిస్థాయిలో ప్రజల సమస్యలను నెరవేర్చాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ



**విశ్వంభర, వెల్దండ:** మండల కేంద్రంలో ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఇచ్చిన హామీ మేరకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ఇంటి పనులకు భూమి పూజ చేశారు. మాట ఇస్తే మడమ తప్పని నేతగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి పేరు ఉందని ఇచ్చిన మాట ప్రకారం బడిగా కలమ్మకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేశారన్నారు. అదేవిధంగా ఎండి మొగులానా మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయలను ఆర్థిక సహాయంగా మట్ట వెంకటయ్య గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సంజీవ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇండ్లు మంజూరు

**- ఏఎంసీ చైర్మన్ భూమన్న గారి పరశురాం రెడ్డి**



**విశ్వంభర, పరిగి :** పరిగి మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డులో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు 3వార్డు ఇంచార్జ్ ఏజాజ్‌తో కలిసి పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్న గారి పరుశురాం రెడ్డి ముగ్గు వేసి ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం పేదలకు ఇండ్లు మంజూరు చేసి ముగ్గు వేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో ఇండ్లు నిర్మించిన దాఖలాలు లేవన్నారు. నాణ్యతతో ఇండ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ, కాంగ్రెస్ నాయకులు నసీర్, అనిల్, నాగరాజు, చిన్న నరసింహులు, శ్రీనివాస్, జగన్ ,రామ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన



**విశ్వంభర, పాలకుర్తి :** పాలకుర్తి మండలకేంద్రంలోని యాంటీ డ్రగ్ వారోత్సవాలలో భాగంగా రాజీవ్ చౌరస్తాలో వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు స్కూల్ విద్యార్థులతో ర్యాలీ చేసి వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్, లింగారెడ్డి విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ డ్రగ్స్ వాడటం వల్ల కలిగే అనర్థాలను వివరించడంతోపాటు పిల్లలందరినీ యాంట్రీ డ్రగ్ సోల్జర్ గా ఎన్రోల్ చేయించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ డ్రగ్స్ గురించి అవగాహన కలిగించుకోవడంతోపాటు ఇతరులు కూడా దానికి బానిస కాకుండా వారికి కూడా అవగాహన కలిగించాలని, ఇట్టి డ్రగ్స్ గురించి తెలిసిన, సరఫరా చేసిన, అమ్మినట్లు తెలిసిన సమాచారాన్ని 1908 నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, పిల్లలందరితో యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఎన్రోల్ కావడం కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి సోల్జర్‌గా నమోదు చేపించుకున్నామని తెలిపారు.

## డ్రగ్స్ నివారణపై జిజెసిలో అవగాహన

**విశ్వంభర, నెల్లికుదురు:** మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పోలీస్ శాఖ, కళాశాల ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో నెల్లికుదురు జిజేసి విద్యార్థులకు గురువారం డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఏఎస్ఐ వెంకటరెడ్డిలు సూచించారు. డ్రగ్స్‌కు సంబంధించి సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 100 లేదా 14446 కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పోలీసులు లింగన్న, సుధీర్, ప్రకాష్‌బాబు, కవిరాజు, శ్రీనివాస్, బాబు, సతీష్, మహేందర్, నాగేశ్వరావు, సుధాకర్, యాకన్న, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, సుభాష్ అధ్యాపకేతర బృందం ప్రదీప్, లక్ష్మణ్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక్కరికి జైలు శిక్ష




**విశ్వంభర, సూర్యాపేట:** మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ, నరసింహ, IPS ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ నలుగురు పట్టుబడినట్లు ఎస్సై సాయిరాం తెలిపారు. పట్టుబడిన వారిని గురువారం కోర్టులో హాజరు పరచగా సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి బి.వి.రమణ ఒక్కరికి ఒక రోజు జైలు శిక్ష, రూ.2,000/ జరిమానా, ముగ్గురికి కలిపి రూ.5,000/ జరిమానా విధిస్తూ తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ తెలిపారు.

## దేవాదాయ భూమి జోలికి వస్తే ఉపాక్షించేది లేదు



**విశ్వంభర, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 338 స్థానిక శివాలయానికి సంబంధించిన భూమిని ప్రభుత్వం తమకు కేటాయించిందని గజ్వేల్ చెందిన కొందరు వ్యక్తులు భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని గజ్వేల్ ఆర్డిఓ, ఎమ్మార్వోలకు గజ్వేల్ బిజెపి నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగాపూర్ రోడ్‌లో గల సర్వే నంబర్ 338 (ఐఓసి బిల్డింగ్ వెనకాల ఉన్న ఖాళీ స్థలాన్ని) స్థానిక శివాలయం దేవస్థానానికి సంబంధించిన భూమిని గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం తమకు కేటాయించిందని గజ్వేల్ చెందిన కొందరు వ్యక్తులు భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం కోర్టు పరిధిలో దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న కొన్ని కోట్లు విలువ చేసే దేవాలయ భూమిని తమకు ఇచ్చారని కొంతమంది కాగితాలు చూపించి కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారు అని భారతీయ జనతా పార్టీ దృష్టికి రావడంతోనే భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ దేవాదాయ భూమి పరిరక్షణ కోసం ఎట్టి పరిస్థితుల్లో వెనుకడుగు వేయదని పేర్కొన్నారు. ప్రైవేట్ వ్యక్తులకు ఎటువంటి కేటాయింపులు చేసిన గజ్వేల్ ప్రజలందరినీ హిందువులందరినీ ఏకం చేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## రీజినల్ జాయింట్ డైరెక్టర్ పాఠశాలల ఆకస్మిక తనిఖీ

**విశ్వంభర, మహబూబాబాద్ :** ఆర్జెడి కే సత్యనారాయణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి జిల్లా పరిషత్ గర్ల్స్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు నమోదు (ఎఫ్ ఆర్ ఎస్ ), ఐఎఫ్పి వినియోగం, మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, యూనిఫామ్, ఉపాధ్యాయుల యూనిట్ ప్లాన్, ఇయర్ ప్లాన్ మొదలగు వాటిని పరిశీలించారు. అదేవిధంగా పదో తరగతి విద్యార్థులకు జనవరిలో ప్రారంభించే సన్నద్ధ కార్యక్రమం అక్కడ మీకు ఇయర్ ముందు నుండే ప్రారంభించి విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లయితే అద్భుత ఫలితాలు సాధించవచ్చని ఉపాధ్యాయుల సమావేశంలో గౌరవ ఆర్జెడి సూచించారు. అదేవిధంగా ఎంపియుపిఎస్ బ్రాహ్మణపల్లి పాఠశాలను సందర్శించి పాఠశాల వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉందని విద్యార్థులు ఇటువంటి పాఠశాలలో విద్యనభ్యసించడానికి ఆసక్తి కనబరుస్తారని ప్రధానోపాధ్యాయుని ఉపాధ్యాయులను అభినందించారు. అదేవిధంగా పాఠశాల నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపి బేస్ లైన్ పరీక్షను విద్యార్థులు ఏ విధంగా రాస్తున్నారు అనేది పరిశీలించారు. అదేవిధంగా అనంతరంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనంలో సిద్ధం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థులకు వడ్డిస్తున్న వెజిటబుల్ బిర్యానీ, మిక్స్డ్ వెజిటబుల్ కర్రీని పరిశీలించి మధ్యాహ్న భోజన సిబ్బందిని అభినందించారు. మోడల్ స్కూల్లో ప్రైవేటు విద్యార్థుల ద్వారా పెరిగిన ఎన్రోల్మెంట్‌ని (జిల్లాల మొత్తంగా 7813 నూతన విద్యార్థుల చేరిక) పదవ తరగతి విద్యార్థులు సాధించిన ఫలితాలను, ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు.




## కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ నర్సుల తొలగింపు దుర్మార్గం

**- ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్**




**విశ్వంభర, బషీర్ బాగ్:** తెలంగాణ వైద్యశాఖలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ నర్సుల తొలగింపు దుర్మార్గం అని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ మండిపడ్డారు. శాశ్వత ప్రాతిపదికన నర్సులను నియమించుకున్నామని, గత 10 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలందిస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ నర్స్ లను అన్యాయంగా తొలగించడంతో రాష్ట్ర వ్యాప్తంగా వారందరు రోడ్డున పడ్డారని, కుటుంబ పోషణ భారమై దుర్భరమైన జీవితాలు వెళ్లదీస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్, కోఠి, డిహెచ్ఎంఎస్ కార్యాలయంవద్ద గురువారం తొలగించిన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ నర్స్ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఆప్ తెలంగాణ రాష్ట్ర నాయకులూ బుర్ర రాము గౌడ్ నేతృత్వం వహించగా డాక్టర్ దిడ్డి సుధాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జండాలు, ప్లకార్డులు చేతబూని పెద్దఎత్తున నినాదాలు చేస్తూ డిహెచ్ఎంఎస్ కార్యాలయం వైపు దూసుకెళ్ళగా, పోలీసులు అడ్డుకోగా, ఆప్ శ్రేణులు పోలీసుల మధ్య తీవ్ర తోపులాట జరిగి ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ సందర్భంగా పోలీసులు ఆప్ కార్యకర్తలను, నర్సులను బలవంతంగా అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. తొలుత డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకొని రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వందలాదిమంది కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ నర్స్ లుగా చాల సంవత్సరాలుగా పని చేస్తున్నారని, కోవిడ్ 19 మహమ్మారి సమయంలో ప్రభుత్వ ఆసుపత్రులలో రోగి సంరక్షణలో ముందు వరుస ఉంటూ తగిన సేవలతో మహమ్మారిని ఆపడంలో వారు కీలక పాత్ర పోషించిన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ నర్స్ లను విదుల్లోనుండి తొలగించి వారి పొట్టకొట్టడం అన్యాయం అని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ నర్స్ లు విధుల్లోకి తీసుకోవాలని లేదా ఎన్.హెచ్.ఎం నోటిఫికేషన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వీరందరికి మళ్ళీ ఉద్యోగావకాశాలు కల్పించాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాలో ఆప్ నేతలు మొహమ్మద్ మాజీద్, జావీద్ షరీఫ్, విజయ్ మల్లంగి, హేమ జిల్లోజు, సుధారాణి, రమ్య గౌడ్, దర్శనం రమేష్, సలా ఉద్దీన్, సమీర్, రాకేష్ రెడ్డి, ఇస్మాయిల్, అజీమ్ బైగ్, షాబాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దందాలకు పాల్పడితే ఎవరినైనా సహించేది లేదు

**○ ఎమ్మెల్యే డా మురళీ నాయక్**



**విశ్వంభర, మహబూబాబాద్ :** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం తో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... లంగాణ రాష్ట్రంలో పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పూర్తి భరోసా కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. పేద ప్రజలకు ఆరోగ్య అవసరాల రిత్య ఆరోగ్యశ్రీ 10లక్షల వరకు పెంచిన గొప్ప కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో తొలిసారి కేవలం 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేసి, రాష్ట్ర రైతులకు పెద్ద ఊరటను అందించిన ఘనత ఇందిరమ్మ ప్రజాప్రభుత్వానిదే అన్నారు. దేశ చరిత్రలో ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. ఎకరాకు ₹12,000 రైతు భరోసా 1.49 కోట్ల ఎకరాలకు నిధుల విడుదల చేయడంతో రైతుల కళ్ళలో ఆనందోత్సాహం కలుగుతుందని, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చామని, రైతులకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ & సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో కేసముద్రం మున్సిపాలిటీ, మహబూబాబాద్ మున్సిపాలిటీకి 150 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు భూమి పూజ, శంకుస్థాపనలకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారి చేతులు మీదుగా ఈ కార్యక్రమము నిర్వహించబడుతుంది కావున అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గాన్ని గతంలో కంటే మెరుగైన అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు నామీద చేసే దుష్ప్రచారాలు నాయకులు కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రజలకు ఏ సమస్య ఉన్న నా దగ్గరికి నేరుగా రాకున్నా నేను మీకు ఇబ్బందులు కలగొద్దని ఒక ఉద్దేశంతో డయల్ యువర్ ఎమ్మెల్యే 8328473007 నెంబర్ పెట్టాను మీరు ఫోన్ కాల్ చేసి మీ సమస్య తెలియజేస్తే త్వరితన సమస్య పూర్తి చేసే విధంగా కృషి చేస్తారన్నారు. దయచేసి ప్రతి ఒక్కరు ఈ యొక్క సేవలను సద్వినియోగపరుచుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖలీల్, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మహబూబాబాద్ మండల అధ్యక్షులు, మిటకంటి రాంరెడ్డి, మాజీ కౌన్సిలర్ పోతురాజు రాజు, మాజీ పీసీసీ సభ్యులు దాస్రు నాయక్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రవి, పట్టణ నాయకులు రామరాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**సీఎం, మంత్రుల చిత్రపాటాలకు**

## పాలభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

**విశ్వంభర, మెట్‌పల్లి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావులకు రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికీ పూర్తిస్థాయిలో రైతుభరోసా అందజేసిన రాష్ట్ర ప్రభుత్వానికి రైతులందరి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ గురువారం మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలాభిషేకం చేసి, టపాకులుకాల్చి, స్వీట్లు తినిపించుకొని కాంగ్రెస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ఈ దేశంలో రైతుల కోసం నిజంగా ఆలోచించిన పార్టీ కాంగ్రెస్ ఒక్కటే, వ్యవసాయం అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే వ్యవసాయం ఇది చరిత్ర పుటల్లో చిరస్థాయిగా మిగిలిపోతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ముఖ్యమంత్రి నాయకత్వంలో 21,000 కోట్ల రైతు రుణమాఫీ, 9 రోజుల్లో 9,000 కోట్లు రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా రూపంలో జమ, భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12,000 చొప్పున నేరుగా ఖాతాల్లోకి జమ ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వమే చేయగలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా, టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,



మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ నల్లూరి సాగర్, మాజీ ఎంపిటిసి, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుంటాల వికాస్, మాజీ సర్పంచ్ బుడత సుదర్శన్, మాజీ ఎంపిటిసి సింగరపు అశోక్, కాంగ్రెస్ నాయకులు కల్లెడ గంగాధర్, ఎండీ జాఫర్, మామిడి రాజశేఖర్ రెడ్డి, ఇప్పపెల్లి గణేష్ మొగలి రాజేందర్, తోగిటి నాగరాజు ఎట్టెం మల్లేశ్, పిట్టల వెంకటేష్, శ్రీనివాస్, రెండ్ల, వెంకటేష్, కనుక దినేశ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లాల్లో విషాదం



**విశ్వంభర, గంగారం :** మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలో బుధవారం రాత్రి కరెంట్ షాక్ తో జూనియర్ లైన్ మెన్ ప్రవీణ్ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన స్వస్థలం మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం మోదుకుంట. కాగా ప్రవీణ్ అనాథ అయిన సౌమ్యను ప్రేమ వివాహం చేసుకున్నాడు. కొత్తగూడ గాంధీ నగర్ లో నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం ప్రవీణ్ భార్య 9 నెలల గర్భిణి గురువారం ఉదయం ఆమేకు విషయం తెలిపారు. దీంతో ఆమె తనకు దిక్కెవ్వరు అంటూ కన్నీరుమున్నీరుగా విలపించడం కలచివేసింది.

## నూతన డీఎస్పి ని కలిసిన కాంగ్రెస్ నాయకులు




**విశ్వంభర, కాటారం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఇటీవలే కాటారం నూతన డిఎస్పిగా విధుల్లో చేరిన అమరాగాని సూర్యనాయరణని కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాంతి భద్రతల గురించి చర్చించారు. ఇటీవల జరిగిన ప్రమాదలను గురించి మాట్లాడి నేషనల్ హైవే పైన అక్కడక్కడా జన సంచారం ఉన్నా ప్రదేశాలలో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం డిఎస్పి కి శాలువా కప్పి పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐలినేని నవీన్ రావ్, తెప్పల దేవేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కుంభం రమేష్ రెడ్డి, డబ్బేటా రాజేష్, ఆకుదారి ప్రభాకర్, తెప్పల నరేష్, మొగిలి, రాజ్ కుమార్, ఎనగంటి తిరుపతి, కోడిపెల్లి రాము, జిల్లెల్ల సాగర్, పొనగంటి రవితేజ, జంజర్ల రంజిత్, కోడిపెల్లి సాగర్, రౌతు మల్లన్న, తోటపల్లి సంపత్, సెలవొజ్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కట్టమైసమ్మకు కుమ్మరుల తొలి బోనం సమర్పణ



**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణ కుమ్మర్ల తొలి బోనం జాతర సందర్భంగా లోయర్ ట్యాంక్ బండ్ లో కనకాల కట్టమైసమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్, మాజీ బీసీ కమిషన్ ఛైర్మన్ వక్లాభరణం కృష్ణమోహన్రావు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బోనం ఎత్తుకొని అమ్మవారిని తెలంగాణ ప్రజలందరినీ చల్లగా చూడాలని అన్నారు. హైదరాబాద్ సంప్రదాయాలకు అనుగుణంగా గురువారం ప్రారంభమైన బోనాల వేడుకలు 24 జూలై వరకు నెల రోజుల పాటు ఆషాఢ మాస బోనాలు జరుగుతాయి. గోల్కొండ బోనాలు ,1 బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం, 13 ఉజ్జయిని మహంకాళి ఆలయంలో, 20 లాల్ దర్వాజా బోనాలు జరుపుకుంటున్నాం అందరూ అమ్మవారి ఆశీర్వాదం పొందాలని నెత్తిమీద బోనం ఎత్తుకుంటాం మట్టి బోనం మన సంప్రదాయం.. ఇది కుల వృత్తుల మీద ఆధారపడుతున్న కుమ్మర్ల కు ఆర్థికంగా ఉండడమే కాక.. అమ్మవారికి మట్టి బోనం సమర్పించడం మన సంప్రదాయం ఆనవాయితీ అని అన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టి.పి.యు.ఎస్) సభ్యత్వ నమోదు కార్యక్రమం మండలంలోని వివిధ పాఠశాలల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పి.ఆర్.టి.యు సంఘం నుంచి ముఖ్య బాధ్యులు బొడ్డుపల్లి రాములు, పసుపులేటి శ్రీనివాసరావులతో సహా వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం తపస్ చేస్తున్న కృషికి ఆకర్షితులై తపస్ లో సభ్యత్వాలు స్వీకరించారు. ఈ సభ్యత్వ నమోదులో తపస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు సప్పిడి సీనారెడ్డి, కొత్త శ్రీనివాస్, పెద్దిరెడ్డి శంకర్ రెడ్డి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.వెంకటేశ్వర్లు, జె.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే జమ చేయాలని తపస్ సభ్యత్వ నమోదు అభియాన్ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య ప్రభుత్వాన్ని కోరారు.

## సర్వేంద్రియానం నయనం ప్రధానం



**విశ్వంభర, అత్తాపూర్ :** సర్వేంద్రియానం నయనం ప్రధానం. మరణాంతరం నేత్రదానం కళ్ళు లేని ఇద్దరికీ కంటి చూపును ఇవ్వడంతోపాటు భౌతికంగా మనము లేకపోయినా మన నేత్రాలు ప్రపంచాన్ని చూస్తుంటాయని అత్తాపూర్ అగర్వాల్ సేవాదళ్ గౌరవ అధ్యక్షుడు మనీష్ అగర్వాల్ అన్నారు. హైదర్గూడా ప్రాంతానికి చెందిన రాజేష్ కుమార్ జైన్ 75 సంవత్సరాలు గురువారం ఉదయం సహజ మరణం చెందారు. అతని సోదరుడు ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ గా పనిచేస్తున్న వినోద్ కుమార్ జైన్ కుటుంబ సభ్యులకు కోరిక మేరకు రాజేష్ కుమార్ జైన్ నేత్రాలను మెహదీపట్నంలోని సరోజినీ దేవి కంటి ఆసుపత్రికి నేత్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రమాదంలో మరణించిన సహజ మరణం సంభవించిన వెంటనే శరీరంలో ఉన్న అవయవాలను దానం చేయాలనుకునే దాతలు వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. వ్యసనాల బారిన పడకుండా యువత భవిష్యత్తుకు ప్రణాళికలు వేసుకుని ముందుకు వెళ్లాలన్నారు.

# మహిళలు నైపుణం పెంపోదించుకోవాలి

- త్వరలో మహిళలకి పెట్రోల్ బంక్‌లు
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**వి శ్వంభర, సూర్యాపేట:** మహిళలు కోటీశ్వరులుగా మారాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకాక్షించారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో అలీప్ (అసోసియేషన్ ఆఫ్ లేడి ఎంటర్ ప్రైన్యూర్ ఆఫ్ ఇండియా), గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) మహిళలకి నిర్వహించిన శిక్షణ తరగతులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ర్యాంప్ (రైసింగ్ అండ్ ఆక్సిలీరేటింగ్ ఎమ్ ఎస్ ఎమ్ ఈ పెర్ఫార్మన్స్) అనేది ప్రపంచ నిధులతో ఎమ్ఎస్ఎమ్ఈ ను బలోపేతం చేసే పథకం. ర్యాంప్ పథకంలో భాగంగా స్వయం సహాయక బృందాలును ఎమ్ ఎస్ ఎమ్ ఈ పరిధిలోకి తెచ్చి వారి అభ్యున్నతి సాధించాలనే సంకల్పంతో పని చేస్తుందని, దీనిలో భాగంగా మహిళలను వ్యాపారవేత్తలుగా మారెందుకు 15 రోజుల పరిశ్రమ నిర్వహణ, వ్యాపార ఉత్పత్తుల మార్కెటింగ్ మెలుకువలు, నైపుణ్యాభివృద్ధి కొరకూ శిక్షణ ఇవ్వటం జరుగుతుందని శిక్షణ అనంతరం ఎస్ హెచ్ జి మహిళల కోసం సొంతంగా వ్యాపారం చేయుటకి అవసరమైన సహాయం చేస్తుందని తెలిపారు. మహిళలకి బ్యాంక్ లింకేజి ల ద్వారా జిల్లాలో 700 కోట్ల రూపాయలు ఆర్థిక సాయం చేయటం జరిగిందని, దీని ద్వారా మహిళలు కిరణ్, ఫ్యాన్సీ, చీరల దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారని, అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకి యూనిఫాంలు మహిళా సంఘాల ద్వారానే కుట్టించటం జరుగుతుందని, ప్రభుత్వం త్వరలోనే సోలార్ ప్లాంట్స్, గోదాంలు, పెట్రోల్ బంక్ లు మహిళలచే ఏర్పాటు చేస్తుందని తెలిపారు. వేల కిలోమీటర్ల ప్రయాణం ఒక్క అడుగుతోనే ప్రారంభం అవుతుంది అని అలాగే సమాలోచనలు ఉన్న మహిళలు అందరు కలిసి ప్రణాళిక బద్దంగా వ్యాపారం చేసి మార్కెటింగ్ లో మెలుకువలు తెలుసుకొని ఆకర్షణియంగా ప్యాకింగ్ చేస్తూ మారుతున్న సమాజంకి అనుగుణంగా నైపుణ్యాన్ని నేర్చుకోన్ని డిమాండ్ ఉన్న వాటిలో వ్యాపారం చేసి ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో అలీప్ సెక్రటరీ పద్మజ కృపాకర్, డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, ఏపీడీ సురేష్, లక్ష్మీనారాయణ, డి బి యమ్ లు, ఏ పి యమ్ లు, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను నిషేదించాలి

**నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్**



**విశ్వంభర, కరీంనగర్ :** కరీంనగర్ నగరపాలక సంస్థ 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం నగరంలో అధికారులతో కలిసి కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ పర్యటించారు. నగర సుంధరీకరణలో భాగంగా ప్రధాన రహదారులలో డివైడర్స్ & మీడియమ్స్ తోపాటు నగరంలోని బస్టాండ్, తెంగాణ చౌక్, ఐబీ గెస్ట్ హౌజ్, కోర్ట్, మంచి ర్యాల్ చౌరస్తా, బొమ్మకల్ తదితర హైలాండ్ జంక్షన్లను తనిఖీ చేసి పరిశీలించారు. హైలాండ్ జంక్షన్లు మీడియమ్స్ లలో కార్మీకులతో చెత్తను తొలగించి వేయడంతో పాటు కూడళ్ళ రేలింగ్ చుట్టు ఉన్న ఫ్లెక్సీలను తొలగించారు. అధికారులకు హైలాండ్ల సుంధరీకరణకు సంబంధించి పలు ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు నగరంలోని మార్కెట్ రోడ్లలో ఇరు వైపుల ఉన్న ఫుట్ పాత్ ఎంక్రోజ్ మెంట్ల పై కొరడా జులుపించారు. ఫుట్ పాత్, రోడ్లను ఆక్రమించిన ఎంక్రోమెంట్లను డీఆర్ఎఫ్ అధికారులు సిబ్బందితో స్థానికంగా ఉండి తొలగించారు. మరొ వైపు మార్కెట్ తాగునీటి రిజర్వాయర్ ను సందర్శించి సిబ్బంది రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. కరీంనగర్ నగరపాలక సంస్థలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతంగా కొనసీగుతున్నాయన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి రోజు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం డివిజన్ల వారిగా కార్యక్రమాలను విజయవంతంగా చేస్తున్నట్లు తెలిపారు. నగర సుందరీకరణలో భాగంగా నగరంలోని డివైడర్స్ మీడియమ్స్ తో పాటు హైలాండ్ జంక్షన్ల లో కార్మీకులు చెత్తను శుభ్రం చేయాలన్నారు. నగరంలోని వ్యాపార దుకాణాల యజమానులు నగర పరిశుభ్రతకు సహకరించాలని సూచించారు. మీ పరిసరాలలో చెత్తను వేయడం ద్వారా నగరం అపరిశుభ్రంగా మారుతుందన్నారు. ఎవరైన వ్యాపార దుకాణాల యజమానులు రోడ్లపై చెత్తను వేస్తే జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ ఇప్పటికే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించిందని తెలిపారు. నగర ప్రజలు ఎవరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడకూడదని పూర్తిగా దాన్ని నిషేదించి పర్యావరణ పరిరక్షణకు సహాకరించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకం మనవ మనుగడకు చాలా ప్రమాధకరమని సూచించారు.నగరపాలక సంస్థ ద్వారా ప్లాస్టిక్ నివారణ చర్యలో బాగంగ ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, ప్లాస్టిక్ వాడే వ్యాపారులకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. నగర ప్రజలకు సమయానికి అనుగుణంగా ఇంజనీరింగ్ అధికారులు తాగునీటిని సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ వేణు మాధవ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వామీ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఎవరు తప్పు చేసినా ఉపేక్షించేది లేదు

**- కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు**



**విశ్వంభర, అనంతపురం :** అనంతపురం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, కళ్యాణదుర్గం టీడీపీ సీనియర్ నాయకులతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ఎవరు తప్పు చేసినా ఉపేక్షించేది లేదని, ఈ స్టాంప్ కుంభకోణంలో భాగస్వాములందరిని బయటకు తీయిస్తాం అన్నారు. ఎమ్మెల్యే పదవిని అడ్డు పెట్టుకుని వ్యాపారాలు చేయలేదని, వ్యాపారాలు చేసిన తరువాత ప్రజాసేవ చేస్తూ రాజకీయాల్లోకి వచ్చాను ముందుగా ఈ విషయంలో ఆరోపణలు చేస్తున్న ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. తమలో ఎలాంటి తప్పు లేదు కాబట్టి దీన్ని మేము బయటపెట్టాము, తాము తప్పు చేసుంటే ఎందుకు దీని గురించి ఇంత ఓపెన్ గా మాట్లాడుతామన్నారు. యర్రప్ప ఆలియాస్ మీ సేవా బాబు గవర్నర్, లోకేష్, తనతో ఫొటోలు దిగటం తప్పు అయితే.. మే నాయకుడు జగన్ పై 11 ఈడీ కేసులు ఉండి 16 నెలలు జైల్లో ఉండి వచ్చి ప్రధాని, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులతో ఫొటోలు దిగుతాడు తప్పు కాదా, నువ్వెళ్ళి ఆయనతో ఫొటోలు దిగితావ్ మరి తప్పు కాదా.. అని ప్రశ్నించారు. హత్యలు చేసి డోర్ డెలివరీ చేసే నాయకత్వం తమది కాదని, అభివృద్ధి చేయడమే తమ అజెండా అన్నారు. సాక్షి పత్రిక వివేకానంద రెడ్డి హత్యను గుండెపోటని, బాత్రూంలో జారీ పడ్డాడని చెబితే ఆయన కూతురే సీబీఐ విచారణ కోరిందంటే వైఎస్సార్ నాయకుడి పనితీరు ఎంటో అర్థం చేసుకోవచ్చన్నారు. ఎదో ఒక రకంగా కళ్యాణదుర్గం ప్రాంతం అభివృద్ధిని అడ్డుకోవడం కోసమే వైసీపీ కుట్ర పన్నుతోందని ఆరోపించారు. గత పదిరోజుల నుంచి కర్నూల్ కి చెందిన సంస్థ ప్రతినిధులు వచ్చి విచారణ చేశారని అయితే ఆ విచారణకు సంబంధించిన రిపోర్టు పోలీసులకు కానీ, కమీషనర్ కానీ ఇవ్వకుండా ఉన్నారంటే, ఇందులో వారు కూడా భాగస్వాములు అయి ఉండవచ్చు వారి మీద కూడా పోలీసులకు ఫిర్యాదు చేస్తాం అన్నారు.

# మత్తులో యువత జీవితాలు చిత్తు చేసుకోవద్దు

**- సీనియర్ సివిల్ జడ్జి డి నాగేశ్వరరావు**




**విశ్వంభర, మెట్‌పల్లి :** మత్తు పదార్థాలకు బానిసగా మారి, నేటి యువత తమ విలువైన జీవితాల్ని చిత్తు చేసుకోవద్దని, డ్రగ్స్ పై కఠినవైఖరి అవలంభించాలని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. గురువారం మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ, మెట్ పల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మనోహర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, వివిధ రకాల మాదక ద్రవ్యాలు విద్యార్థులకు అందుబాటులోకి రావడం దురదృష్టకరం అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగ బాధితులకు చట్టపరమైన సేవలు మరియు మాదకద్రవ్యాల ముప్పు నిర్మూలన 2015 పథకం నేటి యువతని రక్షించడం కోసం ప్రభుత్వం రూపొందించినప్పటికి దాని గూర్చి అవగాహన లేక నేటి విద్యార్థులు, యువత మత్తులో చిత్తవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. పోలీసులు కూడా డ్రగ్స్ వాడకం, విక్రయ ప్రాంతాలపై దృష్టి సారించి వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి డిఎస్పి అట్లూరి రాములు, సీఐ అనిల్ కుమార్, ఎక్షయిజ్ సీఐ వినోద్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్, మండల విద్యా అధికారి మేకల చంద్రశేఖర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి , ఉపాధ్యక్షులు తోగిటి రాజ శేఖర్,అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్, బార్ అసోసియేషన్ సభ్యులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## పాము కాటుతో వృద్ధురాలు మృతి



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, బోగారం గ్రామానికి చెందిన గట్టు చంద్రమ్మ వయసు 75 సంవత్సరాలు గురువారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఇంటి పక్కన చెట్టుపై ఉన్న పాము కరిచింది. చుట్టుపక్కల వాళ్ళు ఆమె చేతికి రక్తం కారడం చూసి వెంటనే మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రథమ చికిత్స చేసిన అనంతరం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళమని సూచించారు. మార్గం మధ్యలోనే పాము విషం శరీరమంతా వ్యాపించి మధ్యాహ్నం మూడు 35 నిమిషాలకు ఆమె నల్గొండ ప్రభుత్వాసుపత్రిలో కన్నుమూశారని డాక్టర్లు నిర్ధారణ చేశారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతీ పౌరుని బాధ్యత

**- డిఎస్పి కృష్ణ కిషోర్**



**విశ్వంభర, తొర్రూరు :** యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా సన్మార్గంలో నడవాలని, మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతి పౌరునిది బాధ్యత అని తొర్రూరు డీ ఎస్పీ క్రిష్ణ కిషోర్ విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ మాధకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని గురువారం పట్టణ కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో మాధక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన ర్యాలీ ని తొర్రూరు డీఎస్పీ కిష్ణ కిషోర్ ప్రారంభించారు. ర్యాలీలో పాల్గొని బస్టాండ్ సెంటర్లో డీఎస్పీ కిష్ణ కిషోర్ మాట్లాడుతూ యువత మత్తులో చిత్తవుతు తమ భవిష్యత్తును నాశనం చేసు కుంటూ సంఘంలో తమ విలువలను కోల్పోతున్నారని తల్లిదండ్రులకు సమాజానికి చెడ్డ పేరు తీసుకొస్తున్నారని, మాదక ద్రవ్యాలను విక్రయించినా, రవాణా చేసినా, వినియోగించినా టోల్ ఫ్రీ 1908, కు లేదా 100 కు,పోలీసులకు గాని సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని మాదకద్రవ్యాల అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన పెంపొందించేందుకు పోలీసులు పలు అవగాహన కర్యక్రమాలు చేపడుతున్నామన్నారు. బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల నిర్మూలన లో తమ వంతు బాధ్యత నిర్వహిస్తామని ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ లో పోలీసు సిబ్బంది వివిధ సంఘాల ప్రతినిధులు జర్నలిస్టులు సంతకాలు చేశారు.ఈ ర్యాలీ లో సబ్ డివిజన్లోని, సీ.ఐ లు. పోలీస్ సిబ్బంది, తొర్రూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు, పలు శాఖల అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



ఆసరా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు మేడి హరిక్రిష్ణ మనం స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో పుట్టినరోజు సందర్భంగా 100 మందికి అన్నదానం చేశారు.

- విశ్వంభర, నార్కెట్ పల్లి



మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ విద్యార్థులు అంతర్జాతీయ డ్రగ్స్ నిరోధక నివారణ దినోత్సవ సందర్భంగా మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ పరిమి నవీన్, ఉపాధ్యాయులు, వీరబాబు, యాకయ్య పి ఇ టి లలిత జంపాల సోమయ్య తదితరులున్నారు.

- విశ్వంభర, కల్వల

## టెర్రరిస్టుతో చర్చలకు సిద్ధపడ్డ మోడీ

# మావోయిస్టులతో జరపకపోవడం సిగ్గుచేటు




**విశ్వంభర, హైదరాబాద్ :** మావోయిస్టుల నిర్మూలన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో లిబర్టీ నుండి అంబేద్కర్ విగ్రహం ట్యాంక్ బండ్ వరకు నల్ల దుస్తులు ధరించి,జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఈటీ నరసింహ మాట్లాడుతూ.. ఏప్రిల్ నెలలో టెర్రరిస్టులు పహల్ గాంలోకి ప్రవేశించి 26 మంది భారత పౌరులను పొట్టనబెట్టుకున్నది. వీరిని చంపి నిరంతరం దేశం పైకి అంతర్గత ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు నెరవేర్చుతూ దాడులు చేస్తున్న పాకిస్తాన్ తోని చర్చలకు భారత ప్రభుత్వం నరేంద్ర మోడీ సిద్ధపడింది, కానీ నిరంతరం ప్రజల కోసం అడవిలో ఉన్న ఖనిజ సంపదను కాపాడుతూ ఆదివాసులకు కనీస మౌలిక సదుపాయాల కోసం పోరాటం నిర్వహిస్తూ అనేక త్యాగాలు చేస్తున్న మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరుపకపోవడం అత్యంత దుర్మార్గం అన్నారు. ఇప్పటివరకు పహల్గాం టెర్రరిస్టులను పట్టుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందిన నరేంద్ర మోడీ ప్రజల దృష్టిని మళ్ళించటం కోసం నిరంతరం మత ఘర్షణలు సృష్టిస్తూ భావోద్వేగ రాజకీయాలు చేస్తున్నాడు అన్నారు. ఈ విషయంలో ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. దేశ సంపదను ఆదానికి అప్ప చెప్పడం కోసమే ఆపరేషన్ కగారును ప్రారంభించారు, వందల సంఖ్యలో అమాయక ఆదివాసి ప్రజలను హత్య చేస్తూ కార్పొరేట్లకు కొమ్ము కాస్తూ పచ్చని అడవిలో రక్తపు పేర్లతో ముంచుతూ ఎర్ర తివాచి పరిచి సంపదను దార దత్తం చేస్తున్నాడని విమర్శించారు.

**నిరుద్యోగాన్ని పేదరికాన్ని నిర్మూలించే దమ్ము నరేంద్ర మోడీకి ఉందా?**

గత కొన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వం పదేపదే మావోయిస్టులను 2026 మార్చి 31 వరకు లేకుండా చేస్తానని మాట్లాడుతున్నారు. హోం మంత్రి అమిత్ షాకు చిత్తశుద్ధి ఉంటే ఈ ప్రజల పట్ల గౌరవం ఉంటే ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. రోజురోజుకు నిరుద్యోగం, పేదరికం, దారిద్రం పెరిగిపోతున్నది, వీటిని నిర్మూలించే దమ్ము కేంద్ర ప్రభుత్వానికి ఉందా? అని ప్రశ్నించారు. నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పోరాటం చేస్తున్న మావోయిస్టు పార్టీని నిర్మూలించటం కేంద్ర ప్రభుత్వానికి సాధ్యం కాదని అన్నారు. అది ఒక సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్యల నుంచి ఉత్పన్నమైన రాజకీయ పార్టీ. ఈ కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చందునాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రమోహన్ గౌడ్, నేర్లకంటి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర ,ఉపాధ్యక్షులు సత్యప్రసాద్, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆరుట్ల రాజ్ కుమార్, చెట్టుకింది శ్రీనివాస్, సక్రి బాయి, బాలకృష్ణ, గ్యార నరేష్, మహమూద్, బొడ్డుపల్లి కిషన్, వెంకటయ్య, కళ్యాణ్, అనిల్, మన్నన్, పాషా, మాజీద్, రాములు, యాదయ్య, పాండు, ఆజాద్, భవన నిర్మాణ కార్మిక నాయకులు గణేష్, నర్సింగరావు, అరుణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## ఏఎస్ఐలకు ఎస్ఐలుగా పదోన్నతి

**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లను పనిచేస్తున్న ఆరుగురు ఏఎస్ఐ లకు ఎస్సైలుగా ప్రమోషన్ లభించింది. ఏఎస్ఐలు బీ రామచందర్, బీ హనుమాన్, వీ వెంకన్న, జీ చిన్న మల్సూర్, పీ ముత్తయ్య, రహీముద్దిన్ ఎస్ఐలుగా ప్రమోషన్ పొందారు. ప్రమోషన్ పొందిన సిబ్బంది గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందికి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగోన్నతి తో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలు కు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ కోరారు. క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని కోరారు. ఆరోగ్యం పట్ల, కుటుంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

### ప్రమాదవశాత్తు మరణించిన

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**విశ్వంభర, ఆమనగల్ :** అమనగల్ మున్సిపాలిటీ చెందిన నారామౌని మల్లేష్ యాదవ్ గత 20 రోజుల కింద చెరుకూరు గేటు దగ్గర ఇటీవల జరిగిన ప్రమాదంలో మరణించిన నారమోని మల్లేష్ కుటుంబాన్ని పదవ తరగతి స్నేహితులు గురువారం పరామర్శించారు. వారి కుటుంబానికి ధైర్యం చెప్పి నారమోని మల్లేష్ భార్య భాగ్యకు ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. కార్యక్రమంలో టెన్త్ క్లాస్ మెట్లు ఎర్రవోలు శ్రీనివాస్ కేకే, బొలగం సురేష్ గౌడ్, గుడ్డు కృష్ణ యాదవ్, గజ్జ నరేందర్ గౌడ్, చిట్టిమల్ల చెన్నకేశవులు, ఎర్రవోలు వెంకటేష్, మహమ్మద్, అజీం, నాగేందర్, నవీన్, బత్తుల చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విద్యాభోదన



**విశ్వంభర, నల్లమాడ :** నల్లమాడ కేజీబీవీ పాఠశాలలో 8 9 10వ తరగతి విద్యార్థులకు సంబంధించిన మ్యాథ్స్ హిందీ పాఠాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బోధించారు పదవ తరగతి విద్యార్థులకు సంబంధించిన గణితం సైన్స్ హిందీ పాఠ్యాంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థమయ్యేలా ఆయా పాఠ్యాంశాల్లో బోధన చేయాలని ఉపాధ్యాయినీలకు సూచించారు. అనంతరం కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని అక్కడ ఉన్న సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. మరుగుదొడ్లు పాఠశాల ప్రాంతాలను అత్యంత శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

**రైతులకు రాగులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



ఎమ్మెల్యే సింధూర రెడ్డి నల్లమాడలో ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశంలో తర్వాత రైతులకు రాగులు పంపిణీ చేసి ఇది రైతు ప్రభుత్వం అని రైతుల కోసం చంద్రబాబు నాయుడు తొందరలో రైతు భరోసా అందజేస్తారని అలాగే మామిడి రైతులు గిట్టుబాటు ధర నాణ్యమైన విద్యుత్ కార్యక్రమాలు చేసి ఇది రైతు ప్రభుత్వం అని నిరూపిస్తుందని సింధూర రెడ్డి తెలిపారు.

## ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### - జస్టిస్ చంద్రకుమార్

**విశ్వంభర, బాగ్ లింగంపల్లి :** ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదు కోవాలని జస్టిస్ చంద్రకుమార్ విజ్ఞప్తి చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ, అప్పుడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను నిర్లక్ష్యం చేసిందని, పాలనలో భాగస్వామ్యం కల్పించడం లేదని వారికీ ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని విమర్శిస్తూ మేము అధికారంలోకి వస్తే ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులకు గుర్తింపు కార్డు ఇస్తూ ఉద్యమకారులకు 250 గజాల స్థలం, హెల్త్ కార్డు, ఆరోగ్య భీమా, సబ్సిడీ తో కూడిన రుణాలు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని నిలదీశారు. అర్హత గల ఉద్యమకారులు ప్రభుత్వం ప్రకటన ఆధారంగా దరఖాస్తూ చేసుకుని సంవత్సరం గడిచిపోయింది. ఇప్పడికి ఎలాంటి స్పందన లేదు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కోలా జనార్ధన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విమలక్క, ప్రొఫెసర్ ననుమస స్వామి, అంబు రాథోడ్, రామగిరి ప్రకాష్, చెన్న రాములు, పృథ్వి రాజ్ యాదవ్, విఠల్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో యాంటి డ్రగ్స్ పై అవగాహన సదస్సు

**విశ్వంభర, కోదాడ :** మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రజలు, విద్యార్థులు కలిసి యుద్ధం చేయాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ మంగా, ఎస్సై నవీన్ కుమార్ అన్నారు. అనంతగిరి మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో యాంటి డ్రగ్స్ వారోత్సవాల్లో భాగంగా పోలీస్ స్టేషన్, పాఠశాలల పరిధిలో యువతకు, ప్రజలకు డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రధాన కూడలి వద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా సమాజంలో మాదకద్రవ్యాల బారిన పడి యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నదన్నారు. డ్రగ్స్ వల్ల కుటుంబాలు రోడ్డున పడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. డ్రగ్స్‌కు, గంజాయికి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా జిల్లాప్రజలు డయల్ 112కు సమాచారం ఇవ్వాలన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడే ఐ యామ్ యాంటి డ్రగ్ సోల్జర్ అంటూ ఫొటో పాయింట్ లో ఫొటో దిగి విద్యార్థులు, యువత, పోలీస్ అధికారులు, సిబ్బంది డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలకు కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక హై స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ సలీమా, ప్రైమరీ ప్రిన్సిపాల్ విప్పర్ల రమేష్, అంగన్వాడి టీచర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యాధికారి సంతకం ఫోర్జరీ

### తనిఖీ నిర్వహించిన ఆర్డీవో శేఖర్ రెడ్డి



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో ఉన్న మీసేవ కేంద్రాలు నెట్ సెంటర్లు లో నకిలీ సర్టిఫికెట్లు ఫోర్జరీ సంతకల ద్వారా వెలుగులోకి వచ్చింది. పీహెచ్సీ అధికారి రవీనా ఫిర్యాదు మేరకు గురువారం ఆర్డీవో శేఖర్ రెడ్డి మీసేవ ఇంటర్నెట్ సేవా కేంద్రాల్లో సర్టిఫికెట్ల తనఖీ నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ సంతకాని ఫోర్జరీ చేశారని 15 నుండి 20కు పైగా చేసినట్టు తెలిపారు. ఎవరైతే జననం, మరణ, కల్యాణ లక్ష్మి ధృవీకరణ పత్రాలు అప్లై చేసుకున్నవారు తిరిగి ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి మరోకసారి సరి చేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు. ఫోర్జరీ సంతకాల సర్టిఫికెట్లతో ఉద్యోగాలకు వెళితే నకిలీ సర్టిఫికెట్లు ధృవీకరణతో నిలిపివేయబడుతుందని తెలిపారు. తెలవకుండా మీసేవ కేంద్రం నెట్ సెంటర్లు అంటూ ఇలాంటి సర్టిఫికెట్లను అప్లై చేసుకుని మోసపోవద్దని అన్నారు. ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై జగన్ సర్టిఫికెట్లను పరిశీలన చేసి ఫోర్జరీ చేసిన వాళ్లను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ప్రమోద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప్పల రాములు జన్మదిన వేడుకలు

**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల రాములు యాదవ్ జన్మదిన వేడుకలు మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నేనావత్ పత్య నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కడ్తాల్ పార్టీ అధ్యక్షులు పరమేష్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్,మాజీ సర్పంచ్ సోనా శ్రీను నాయక్, ఉప్పల రాములు యాదవ్, ఖాళీల్, బాలస్వామి, యూత్ వింగ్ అధ్యక్షుడు వడ్డే వెంకటేష్, మాజీ డైరెక్టర్ రమేష్‌నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లండం యాదయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, కొమ్ము ప్రసాద్, మహేష్ నేత, వరికుప్పల గణేష్, నాగిళ్ల జగన్, సోషల్ మీడియా కన్వీనర్ గణేష్ నాయక్, జంతుక శివ,జటవత్. పంతు నాయక్, సోమ్లా నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## కార్మికవర్గాన్ని బలిచ్చే 4 లేబర్ కోడ్‌స్‌ను రద్దు చేయాలి : హేమలత




విశ్వంభర, హైదరాబాద్ : కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే కార్మికవర్గాన్ని బలిచ్చేందుకే 4 లేబర్ కోడ్స్ తీసుకవచ్చిందని, వాటి రద్దు కోసం 2025 జూలై 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను తెలంగాణ రాష్ట్రంలోని కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు అఖిల భారత అధ్యక్షులు కె.హేమలత పిలుపునిచ్చారు. గురువారం ముషీరాబాద్‌లోని సిఐటియు రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లేబర్ కోడ్స్ అమలుకు వ్యతిరేకంగా 2025 మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మికవర్గం సన్నద్ధమవుతున్న సందర్భంలో పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడులు జరిగాయని, భారత్, పాకిస్తాన్ రెండు పొరుగు దేశాల మధ్య వైమానిక దాడులు వల్ల ఉద్రిక్తతలు పెరగడంతో మే 20న జరగాల్సిన సార్వత్రిక సమ్మెను 2025 జూలై 9కి వాయిదా వేయాల్సి వచ్చిందని, కానీ బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఈ పరిస్థితుల్లో కూడా అత్యంత దారుణంగా లేబర్ కోడ్‌ల అమలును ముందుకు తీసుకెళ్తున్నది. దేశమంతటా పూర్తి స్థాయిలో లేబర్ కోడ్‌లు అమల్లోకి రాకముందే జమ్మూ కాశ్మీర్‌లో 420 యూనియన్ల రిజిస్ట్రేషన్లను ఆ రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా రద్దు చేసిందన్నారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను అమలు చేస్తామని బాహాటంగా ప్రకటించి అమలుకు పూనుకున్నదని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల మంత్రివర్గ సమావేశంలో 8 గంటల పని దినాన్ని 10 గంటల పని దినంగా మార్చిందన్నారు. రాత్రి షిఫ్ట్‌లలో మహిళలు పనిచెయ్యాలని నిర్ణయించడం దుర్మార్గమన్నారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో 4 లేబర్ కోడ్‌ల సాకుతో కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్‌ను కఠినతరం చేయడం, కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు బరితెగిస్తుందన్నారు. కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటేట్ (మధ్యవర్తిత్వ శాఖ) విభాగంగా మార్చడం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మిక హక్కులను నిర్వీర్యం చేయడం, కార్మిక చట్టాలను సరళతరం చేయడం, కార్మిక సంఘాలు లేని భారత దేశాన్ని పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులకు బహుమానంగా ఇవ్వడం కేంద్ర బిజెపి ప్రభుత్వం యొక్క ప్రధాన ఉద్దేశ్యంగా వ్యవహరిస్తుందన్నారు. దశాబ్దాల పాటు కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికవర్గంపై ఉన్నదని, ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు దోచిపెడ్తూ, మతోన్మాద చర్యల ద్వారా కార్మికవర్గ ఐక్యతకు విచ్చిన్నం చేసే చర్యలకు ప్రతిఘటించేందుకు 2025 జూలై 9 దేశవ్యాప్త సమ్మెలో రాష్ట్రంలోని అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఎస్.వీరయ్య, భూపాల్, జె .వెంకటేష్, ఎస్.రమ, పి.జయలక్ష్మీ, వంగూరు రాములు, ఎం.పద్మశ్రీ, ఎస్ రావు, ఎ.ముత్యంరావ్, రాగుల రమేష్, కళ్యాణం వెంకటేశ్వర రావు, టి.వీరారెడ్డి, టి.రాజారెడ్డి, బి.మల్లేష్, కూరపాటి రమేష్, పి.శ్రీకాంత్, కాసు మాధవి, కె.గోపాల స్వామి, ఎ.జె.రమేష్, ఎం.వెంకటేష్, బి.మధు, జె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం

### పోలీస్ కమీషనర్ సాయి చైతన్య



**విశ్వంభర, నిజామాబాద్ :** యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా నిజామాబాదు పోలీస్ కమీషనర్ సాయి చైతన్య, స్కూల్ విద్యార్థిని విద్యార్థులతో పాత కలెక్టర్ కార్యాలయం నుండి రాజీవ్ గాంధీ ఆడిటరియం వరకు ర్యాలీ నిర్వహించి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా నిజామాబాదు విద్యార్థిని విద్యార్థులకు, ప్రజలకు యువకులకు అవగాహన కల్పించామన్నారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 2015 సంవత్సరం వరకు దాదాపు 15 లక్షల మంది ఈ డ్రగ్స్ కు బానిసలు అయినట్టు రికార్డులో ప్రకారంగా చేయుచున్నది. ఈ డ్రగ్స్ నియంత్రణ కోసం కష్టపడే వారు ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా పనిచేయాలని , యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. డ్రగ్స్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరము డ్రగ్స్ కు దూరంగాఉందాం బంగారు తెలంగాణ సాకారం చేసుకుందాం అని అన్నారు. డ్రగ్స్ నివారణ ర్యాలీని కమీషనర్ జండా ఊపి ప్రారంభించిన తదుపరి పాత కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా ఫైర్ స్టేషన్, రాష్ట్రపతి రోడ్డు, ఖలీల్ వాడి, రాజీవ్ గాంధీ ఆడిటరియం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఐఏఎస్ కరోలినా ఛాంగ్ ఎన్.మావీ, నిజామాబాదు అదనపు పోలీస్ కమీషనర్ ( అడ్మిన్ ) బస్వారెడ్డి, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రసూల్ బి , ఎక్సైజ్ సూపరెడ్డెంట్ మల్లారెడ్డి, డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, నిజామాబాదు ఏసిపి రాజా వెంకట్ రెడ్డి, మరియు విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడేట్స్, అంగన్వాడీలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలువురికి సీనియర్ అసిస్టెంట్ పదోన్నతి



**విశ్వంభర, బషీర్ బాగ్ :** టీఎన్జీవోస్ యూనియన్ సెంట్రల్ ప్రెసిడెంట్ మరం జగదేశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం హుస్సేని ముజీబ్, టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్ఎన్ డిపార్ట్మెంట్ తెలంగాణ స్టేట్ సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు కె. ఆర్. రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఎం. భాస్కర్, ట్రెజరర్ పవన్, ఈసీ పదరావు రావు, కార్యవర్గం ఉద్యోగులకు పదోన్నతుల కోసం చేసిన ప్రయత్నాలకు ఆర్జెడిఎస్సిఈ హైదరాబాద్ విజయలక్ష్మి చార్మినార్ జోన్ లో (5) సీనియర్ అసిస్టెంట్ పదోన్నతులను కల్పించినందుకు విజయలక్ష్మి కి పుష్పగుచ్చం అందజేసి శాలువా తో ఘనంగా సన్మానించారు. సీనియర్ అసిస్టెంట్ గా ప్రేమ్ రాజ్, ఎస్. పవన్‌కుమార్ మేడ్చల్ మల్కాగిగిరిలో సీనియర్ అసిస్టెంట్, శివప్రసాద్ జేఆర్ఎస్‌టి వికారాబాద్‌లో సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందారు. సుమన్ విక్రాబాద్‌లో అసిస్టెంట్‌గా పోస్టింగ్, వాజీ ఉల్ రెహమాన్ జస్ట్, రామంతపూర్‌లోని టెక్స్‌ట్ బుక్స్‌లో పోస్ట్ చేయబడినట్లు ప్రకటించారు. ప్రమోషన్ ప్రతిపాదనలను హైదరాబాద్ డీఈవో రోహిణి కార్యాలయం నుంచి ఆర్జెడిఎస్సీ క పంపారు. అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి , సూపరింటెంట్ జి. రాజ్‌కుమార్ పదోన్నతుల కొరకు లు కృషి చేశారు. 5వ జోన్‌లో సీనియర్ అసిస్టెంట్ గా ప్రమోషన్లు వెంకట్ రాములు, శివకుమార్ లు పదోన్నతులు పొందారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆర్జెడీఎస్ఈ విజయలక్ష్మి విజయ్, అసిస్టెంట్ డైరెక్టర్ శాస్త్రి, సూపరింటెంట్ శేషి కాంతరెడ్డి, శ శ్రీనివాస్, అశ్వినిలకు పుష్పగుచు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రవి, రుగేష్, జయంతి రెడ్డి, ఫెరస్ అహ్మద్, మోయిన్, ప్రియ, రమేష్, సుదర్శన్, శ్రీనివాస్ బాబు, అరుణ, జ్యోతి, అకీల్, శేఖర్, శివ యోగి, శివరాజ్, హేమావతి, శ్రీకాంత్, సంతోష్, వెంకటేష్, శేషిరత్నకిరణం మీర్జా, దేవిప్రసాద్, అనిల్, విజయ్‌కుమార్, నుస్రత్, కృష్ణ, గౌసియా, భగవాన్ లక్ష్మీపతి, చైతన్య, తాయర్, కౌశల్, పూర్ణిమ, రవి, ఐజాజ్, సాయి, నవీన్, సర్ఫరాజ్, మధు, శేషిక, సునీత, లత పాల్గొన్నారు.





## సమీక్షా సమావేశం నిర్వహించిన ఎస్పీ

**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్, అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి తో కలిసి జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ పోలీసు అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామ పోలీసు అధికారి పటిష్టంగా పని చేయాలని సూచించారు. సమీక్ష లో భాగంగా నేరాల నమోదు, పెండింగ్ కేసులు, కోర్టు మానిటరింగ్, శిక్షలు అమలు, డయల్ 100 కాల్స్, సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూ ఆర్ కోడ్ పని తీరు, ఫిర్యాదుల పై స్పందన, వాహనాల తనిఖీ, అనుమానిత వ్యక్తుల కదలికలు, రౌడి షిటర్స్ పై నిఘా, రోడ్డు ప్రమాదాల నిర్మూలన, సైబర్ మోసాల్లో నగదు రిఫండ్, దొంగతనాల కేసుల్లో కేసుల డిటెక్షన్ మొదలగు అంశాలను సమీక్షించారు. ప్రతి గ్రామంలో స్థానిక పోలీసు అధికారుల ఫోన్ నంబర్ అందుబాటులో ఉంచాలి అని ఆదేశించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. సైబర్ మోసాలపై, మహిళా భద్రతపై అవగాహన కల్పించాలి అన్నారు. కేసులు పెండింగ్ లేకుండా దర్యాప్తు చేయాలి, వేగంగా పోలీసు సేవలు అందించాలి, ప్రజలకు అందుబాటులో ఉండాలి అన్నారు. పాత నెరస్తులపై నిఘా ఉంచాలి అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, అక్రమ రవాణా నివారణకు నిత్యం తనిఖీలు చేయాలి అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్, డీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ హరిబాబు, సీఐలు చరమంద రాజు, రజిత, శివ శంకర్, రాజశేఖర్, రామకృష్ణా రెడ్డి,, నరసింహారావు, రఘువీర్ రెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

## మత్తులో పడి జీవితం నాశనం చేసుకోవద్దు





**విశ్వంభర, పుట్టపర్తి :** మాదక ద్రవ్యాల నివారణా అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్బంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి, కలెక్టర్ చేతన్ జిల్లా ఎస్పీ రత్న, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి కదిరి ఆర్డీఓలు సువర్ణ, శర్మ తోపాటు జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. యువత గంజాయి మాదక ద్రవ్యాల మత్తులో పడి విలువైన జీవితం నాశనం చేసుకోవద్దని సూచించారు.

## సద్దల చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చి దిద్దాలి

### రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట పట్టణంలోని సద్దల చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దెందుకు ప్రతి పాదనలు రూపొందించాలని రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌తో కలిసి రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సద్దల చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. సద్దల చెరువు ప్రధాన ప్రవేశం వద్ద బతుకమ్మ ఘాట్, బోటింగ్, పిల్లలకి ఆడుకునేందుకు సామాగ్రి, అలాగే జాతీయ రహదారి వద్ద ఉన్న 5 ఎకరాల స్థలంలో ప్రజలకు వినోదం కల్గించేలా పార్క్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు ఏర్పాటు చేయాలని అధికారులకి సూచించారు. సద్దలచెరువు బండ్ పై మొక్కలకు పోషణ లేకపోవడం చూసిన చైర్మన్ వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కమీషనర్‌కు ఆదేశించారు. పిల్లలకు,పెద్దలకు అహ్లాద వాతవరణం కనిపించాలని, పిల్లలు ఇంటిని మరచిపోయేలా ట్యాంక్ బండ్ తీర్చిదిద్దాలని చైర్మన్ ఆధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అధికారి విద్యాసాగర్, ఆర్డీవో వేణుమాధవ్, ఇరిగేషన్, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో

## అధిక ఫీజుల దోపిడిని నియంత్రించాలి

**విశ్వంభర, కోదాడ :** రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేటు విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా ఫీజుల దోపిడీకి పాల్పడుతూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని పిడిఎస్యు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కామల్ల ఉదయ్, పులి రాఖి అన్నారు. స్థానిక లాల్ బంగ్లాలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో విద్యా హక్కు చట్టం వచ్చి ఏళ్ళు గడుస్తున్న నిర్దిష్టంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఈ చట్టాన్ని అమలు చేయడంలో వైఫల్యం చెందారని దీనితో పేద, దళిత, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారన్నారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయని వీటి పైన ఉన్నత విద్యా అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వ ఉన్నత అధికారులు కొమ్ముగాస్తున్నారో అర్థమవుతుందని అన్నారు. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలలో విచ్చలవిడిగా పాఠ్య పుస్తకాలు, బెల్టు, షూ, వివిధ పేర్లతో తల్లిదండ్రుల వద్ద వేలకు వేలు డబ్బులు దండుకుంటున్నారని అన్నారు. రాజకీయ నాయకులే విద్యాసంస్థలు నెలకొల్పడంతో చర్యలు చేపట్టే నాధుడే లేడన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాజేష్, మహేష్, రవి, భాను, నరేష్, సుందరయ్య, రాకేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రైవేట్ స్కూళ్ల ఇష్టారాజ్యం!

- అడ్డగోలుగా విద్యార్థుల ఫీజుల పెంపు
- బుక్స్, యూనిఫాం అన్నీ వాళ్ల దగ్గరే కొనాలని రూల్స్
- కార్పొరేట్ స్కూళ్ల దోపిడీని పట్టించుకోని ఆఫీసర్లు

**విశ్వంభర, నిజామాబాద్ :** నిజామాబాద్ జిల్లాలో కొన్ని ప్రైవేట్ స్కూళ్ల యాజమా న్యాలు ఫీజుల పేరుతో దోపిడీకి పాల్పడుతున్నాయి. ప్రతియేటా ఇష్టారాజ్యంగా ఫీజులను పెంచుతూ. పేరెంట్స్ నుంచి ముక్కు పిండి రూ. లక్షల్లో వసూలు చేస్తున్నాయి. ఈ ఏడాది పదో తరగతికి రూ.రెండున్నర లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న స్కూళ్లుకూడా నిజామాబాద్ జిల్లా నిజామాబాద్ రూరల్, ధర్పల్లి సిరికొండ ఇందల్వాయి మోపాల్ మాక్లూర్ ఆర్మూర్ కమ్మర్పల్లి బాల్కొండ భీంగల్, వేల్పూర్, ఏరుగట్ల , ఉన్నాయి. ఇంటర్నేషనల్ ఇలా రకరకాల అందమైన పేర్లను స్కూల్ పేర్లకు చివరణ పెట్టి హోర్డింగ్ లు, ఫ్లెక్సీలు, కలర్ఫుల్ బ్రోచ ర్లతో మార్కెటింగ్ జిమ్మిక్కులకు పాల్పడుతున్నాయి. బుక్స్, యూనిఫామ్, టై, బెల్ట్, డైరీ. ఇలా అన్నింటినీ వాళ్ల దగ్గరే కొనాలని నిబంధనలు పెడుతూ విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చేశాయి. స్కూల్ కు 100 మీటర్లలోపు దూరంలోనే ప్రైవేట్ గా గోడౌన్ ను ఏర్పాటు చేసుకొని, అక్కడ ఎలాంటి అనుమతులు లేకుండానే వ్యాపారం నిర్వహిస్తున్నాయి. మరి కొన్ని స్కూళ్ల యాజమాన్యాలు ఏదో ఒక బుక్ స్టాల్ తో ఒప్పందం చేసుకొని, అక్కడే కొనుక్కోవాలని పేరెంట్స్ కు చెబుతున్నాయి. అక్కడ తప్ప మరెక్కడా ఆ బుక్స్ దొరికే అవకాశం లేకపోవడం తప్పనిసరి పరిస్థితుల్లో ఆ బుక్ స్టాల్లోనే కొనాల్సి వస్తోంది. ఒకటో తరగతికి రూ.3 వేలు, మూడో తరగతికి రూ.7500, ఆరో తరగతికి రూ.9200, పదో తరగ తికి రూ.15 వేలు.. ఇలా కేవలం పుస్తకాలకే వేలల్లో వసూలు చేస్తున్నాయి.

400కు పైగా ప్రైవేట్ స్కూళ్లు ఖమ్మం జిల్లాలో మొత్తం 400కు పైగా ప్రైవేట్ స్కూళ్లున్నాయి. వీటిలో పది వరకు కార్పొరేట్ మేనేజ్ మెంట్ల ఆధ్వర్యంలో నడిచే స్కూళ్లున్నాయి. ఈ మేనేజ్ మెట్ల ఆధ్వర్యంలోనే ఒక్క నిజామాబాద్ జిల్లా నగరంలోనే 50 వరకు స్కూళ్లు నడుస్తున్నాయి. ఆర్థికంగా కష్టాల్లో ఉన్న చిన్న బడ్జెట్ స్కూళ్లను క్రమంగా టేకోవర్ చేస్తూ, వాటిని కార్పొరేట్ సంస్థలు తమ బ్రాండ్ పేరుతో నడిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ పేరుతో పర్మిషన్ ఉందో, ఆ పేరుతోనే స్కూల్ ను నడిపించాల్సి ఉండగా ఆ రూల్స్ ను లైట్ తీసుకుంటున్నాయి. ఇక ప్రతియేటా ఫీజులు 20 శాతం నుంచి 30 శాతం వరకు పెంచుకుంటూ పోవడం ఒక ఎత్తయితే, అసలు ఫీజులపైనే కాదు, ప్రైవేట్ స్కూళ్లకు సంబంధించిన ఎలాంటి నిబంధనల అతిక్రమణల విషయంలో విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ స్కూళ్ల వైపు కన్నెత్తి చూడక పోవడం అనుమానాలకు తావిస్తోంది. విద్యార్థులు ఫిర్యాదు చేస్తున్నా, విద్యార్థిసంఘాలు ఆందోళన చేస్తున్నా కనీసం ఆయా ప్రైవేట్ స్కూళ్లపై యాక్షన్ తీసుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత వారం రోజులుగా కొన్ని విద్యార్థి సంఘాలు ధర్నా వేసి మరీ ప్రైవేట్ స్కూళ్లు రహస్యంగా గోడౌన్లలో బుక్స్, యూనిఫామ్ లు అమ్మకాలు జరపడంపై బహిరంగం గా నిరసన తెలుపుతున్నారు. యాక్షన్ తీసుకుంటే తమపై రాజకీయ ఒత్తిళ్లు వస్తాయంటూ విద్యాశాఖ అధికారులు చెబుతున్నారని విద్యార్థి



సంఘాల నేతలు చెబుతున్నారు. చివరకు రెండు, మూడు స్కూళ్లలో గోడౌన్ను సీజ్ చేసినా, ఒకట్రెండు రోజుల్లోనే మళ్లీ దొడ్డిదారిలో ఆస్కూళ్ల యాజమాన్యాలు బుక్స్. యూనిఫామ్ లవ్యాపారం చేస్తున్నాయని తెలుస్తోంది. ఇక కొన్ని స్కూళ్లు అడ్మిషన్లు ఇవ్వాలంటే స్టూడెంట్స్ కు ముందుగా ప్రత్యేక పరీక్షలు పెడుతున్నాయి. వాటిలో పాస్ అయితేనే అడ్మిషన్లు ఇస్తున్నాయి. డొనేషన్లు, క్యా ప్టేషన్ ఫీజుల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నాయి.. స్కూళ్లలో ప్లే గ్రౌండ్ తప్పనిసరిగా ఉండాలని, మున్సిపాలిటీ పరిధిలో 1000 చదరపు మీటర్లు ఉండాలని నిబంధనలు ఉన్నా ఆ నిబంధన తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి.

### ప్రైవేట్ స్కూళ్లపై యాక్షన్ తీసుకోవాలి

కొన్ని ప్రైవేట్ స్కూళ్లు ప్రభుత్వ నిబంధనలను అమలు చేయకున్నా, వారిపై జిల్లా విద్యాశాఖ అధికారులు యాక్షన్ తీసుకోకపోవడం బాధాకరం. ఫీజులు వివరాలను నోటీసు బోర్డులో ఉంచాలి. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతీ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, వికలాంగులు, పేద వర్గాల విద్యార్థులకు 25 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలి. కానీ ఇదెక్కడా అమలు కావడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఫీజుల వసూళ్లను అరికట్టాలి. పర్మిషన్ లేని విద్యాసంస్థలను సీజ్ చేయాలి.

## హైడ్రా పేరుతో బెదిరింపులు.. ఇద్దరిపై కేసు నమోదు





**విశ్వంభర, హైదరాబాద్ :** హైడ్రా పేరు చెప్పిబెదిరించిన ఇరువురిపై గచ్చిబౌలి పోలీసు స్టేషన్లో కేసు నమోదైంది. మిరియాల వేదాంతం, యెలిసెట్టి శోభన్ బాబు గండిపేట మండలం, నెక్నాంపూర్ విలేజ్‌లోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లో ఓ ఇంటికి వెళ్లి బెదిరించినట్టు పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు అందింది. ఈ నెల 23న మధ్యాహ్నం 3.20 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. నలుపు రంగు కారులో వచ్చిన ఈ ఇద్దరు ఇంటి ఆవరణలోకి వచ్చి పరిశీలిస్తుండగా.. ఎవరని అడిగితే తాము హైడ్రా నుంచి వచ్చామని బదులిచ్చారని ఆ ఇంటి వద్ద పని చేస్తున్న గుంతకల్ మల్లికార్జున్ తెలిపారు. ఎందుకు వచ్చారని అడిగితే ఈ ఇంటిని కూల్చేస్తామని.. ఇందుకు సంబంధించిన సమాచారం సేకరిస్తున్నామని చెప్పారన్నారు. ఇంటి యజమానితో మాట్లాడాలని సూచించగా.. చల్లగా జారకున్నారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో మల్లికార్జున్ పేర్కొన్నారు. నిందితులు మిరియాల వేదాంతం(22) కారు డ్రైవర్ కాగా.. కరీంనగర్ జిల్లాకు చెందిన వాడిగా పోలీసులు గుర్తించారు. అల్కాపురి టౌన్‌షిప్‌లో నివాసం ఉంటున్నాడు. మరో వ్యక్తి యెలిసెట్టి శోభన్‌బాబు ఆర్టీసీలో పని చేసి రిటైర్ అయ్యారు. ఈయన మణికొండలోని పుప్పాలగూడ, ఎస్టీమ్ రెసిడెన్సీలో నివాసం ఉంటున్నాడు. ఆ ఇరువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

హైడ్రా పేరుతో బెదిరిస్తే జైలు శిక్ష ఖాయం

హైడ్రా పేరు చెప్పి ఎవరైనా మోసాలకు, బెదిరింపులకు పాల్పడితే వెంటనే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని హైడ్రా గురువారం ఒక ప్రకటనలో కోరింది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని.. నేరుగా తమకు ఆ సమాచారం ఇచ్చినా వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపింది. హైడ్రా ఉద్యోగులు విచారణ చేపడితే.. పూర్తి వివరాలు అందజేస్తారని.. ఒక వేళ హైడ్రా ఉద్యోగులు కూడా మోసాలకు పాల్పడి.. హైడ్రా పేరును దుర్వినియోగం చేస్తే వారిపైన కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హైడ్రా స్పష్టం చేసింది. ఎవరైనా మోసాలకు పాల్పడితే.. 8712406899 నంబరుకు ఫోను చేసి సమాచారాన్ని వాట్సాప్‌లో అందజేయడంతో పాటు.. వారి ఫొటోలు కూడా పంపించాలని కోరింది.

### పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో

## మాదకద్రవ్యాల నిర్మూలనకై ర్యాలీ , ప్రతిజ్ఞ





**విశ్వంభర, త్రిపురారం :** ప్రపంచ మాధవ్యాల నివారణకై త్రిపురారం పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇంటర్నేషనల్ యాంటీ డ్రగ్ అవేర్నెస్ డే సందర్భంగా ఎస్సై కైగూరి నరేష్ మరియుపోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, కాలేజీ విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత, పౌర సమాజ సభ్యులు కలిసి పాల్గొని భారీ ర్యాలీతో డ్రగ్స్ నిర్మూలనకై స్లోగన్స్ చెప్తూ ప్రధాన కూడలిలో మనవహారం తో పాటు డ్రగ్స్ నివారణ ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ క్రమంలో భాగంగా ఎస్సై కైగూరి నరేష్ మాట్లాడుతూ.. గత వారం రోజులుగా త్రిపురారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు మరియు ప్రభుత్వ పాఠశాలలలో డ్రగ్స్ వాడకంపై వివిధ కార్యక్రమాలు నిర్వహించి వాటి వాడకం వలన కలిగే పలు దుష్ప్రభావాలపై, భవిష్యత్తు తరాలకు మత్తు మందు నుంచి రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవి నాయక్, అనుముల శ్రీనివాసరెడ్డి ,ముడిమల్ల బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాసరెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి ,కామెర్ల జానయ్య, బైరం కృష్ణ ,కసిరెడ్డి నరేష్, ఆవిరిండ్ల జానయ్య, వేణు, వివిధ పాఠశాలల ,ప్రధానోపాధ్యాయులు ,సిహెచ్.రవి ,వెంకటేశ్వర్లు ,సలీం, దామోదర్, పలువురు అధికారులు , పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ తదితర మాదకద్రవ్యాల నివారణకై అవగాహన ర్యాలీ



**విశ్వంభర, రాప్తాడు :** రాప్తాడు మండల కేంద్రంలో బస్టాండ్, ఆటో స్టాండ్ సర్కిల్ నుండి గ్రామం మొత్తం రెవిన్యూ అధికారులు, పోలీసు అధికారులు, తెలుగుదేశం నాయనాయకులు, కార్యకర్తలు, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల నివారణకై వాటిని ఎలా నియంత్రించాలో సలహాలు, సూచనలు, ప్రజలకు కల్పించేలా, ఘనంగా, ర్యాలీని నిర్వహించారు. ఇందులో భాగంగానే రాప్తాడు తాహసిల్దార్ విజయ్ కుమారి మాట్లాడుతూ, డ్రగ్స్ వంటి తదితర మాదక ద్రవ్యాలను, అరికట్టడంలో కేవలం పోలీసుల బాధ్యతే కాదని, పిల్లల తల్లిదండ్రులకు, అటు ప్రజలకు, వీటిని నివారించడంలో అందరికీ బాధ్యత ఉంటుందనేది మనందరం గమనించాలని, ముఖ్యంగా కాలేజీ యువత, మహిళలు కూడా, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, అదేవిధంగా డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాత్కాలిక ఆనందం కోసం డ్రగ్స్ కు అలవాటు పడిన వ్యక్తులందరినీ పట్టి పీడిస్తున్న మహమ్మారి డ్రగ్స్ దీని నివారణకై ప్రజల సహకారం కూడా మాకు కావాలని, చెప్పారు. అలాగే ఎంపీడీవో బుల్లె విజయలక్ష్మి మాట్లాడుతూ డ్రగ్స్ వలన యువత పూర్తిగా చెడిపోతుందని, ఇటువంటి మత్తు పదార్థాలను నివారించుటకు ప్రజల సహకారం, అటు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం కూడా ఉండాలని కోరారు. అలాగే టిడిపి సర్పంచ్, మండల కన్వీనర్లు, డ్రగ్స్ వలన నైతిక విలువలు తగ్గిపోతాయని, వాటి యొక్క నష్టాలు గురించి, వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ కుమారి, ఎంపీడీవో బుల్లె విజయలక్ష్మి, డిఎస్పి వెంకటేశ్వర్లు, హై స్కూల్ విద్యార్థులు, గ్రామ సర్పంచ్ తిరుపాలు, మండల కన్వీనర్ కొండప్ప, ప్రజలు పాల్గొన్నారు.

### రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలోని

## సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై దృష్టి కేంద్రీకరించి సమస్యలు పరిష్కరించి మండల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని రామన్నపేట ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ హనుమంతరావుకు మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ.. ఆసుపత్రిలో 22 మంది డాక్టర్లకు కేవలం నలుగురు మాత్రమే రెగ్యులర్ గా ఉండడం, వచ్చే డాక్టర్లు కూడా సకాలంలో రాకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రసవాలు కూడా సరిగ్గా జరగడం లేదన్నారు. భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి పెచ్చులూడి రోగులపై పడి ప్రమాదాలు జరుగుతున్నాయని, గతంలో ప్రకటించిన మాదిరిగా 100 పడకలుగా మార్చి నూతన భవనానికి నిధులు కేటాయించి సమస్య పరిష్కారం చేయాలన్నారు ఆస్పత్రి నిర్వహణపై పర్యవేక్షణ పెంచాలని, వెంటనే గైనకాలజిస్టును స్థానికంగా ఉండే విధంగా, కాన్పుల సంఖ్య పెరిగే విధంగా చూడాలని, పేదల వైద్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, మండల కార్యవర్గ సభ్యులు బోయిని ఆనంద్, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయ భాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానగొండ రామచంద్రం, గుండాల నరేష్, గుండాల ప్రసాద్, బావండ్లపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 52.50 లక్షల గంజాయి దహనం



**విశ్వంభర, హైదరాబాద్ :** హైదరాబాద్ డివిజన్‌లోని చార్మీనార్, కాచిగూడ, ముషిరాబాద్ ఎక్సైజ్ స్టేషన్లలోని గంజాయిని గురువారం దాహనం చేశారు. కాల్చివేసిన 105 కేజీల గంజాయి విలువ రూ. 52.50 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు. హైదరాబాద్ డిప్యూటి కమిషనర్ కేబీ శాస్త్రీ డిస్పోజల్ అధికారిగా ఇచ్చిన అదేశాల మేరకు ఏఈఎస్ శ్రీనివాసరావు ఎస్‌హెచ్ఓలు మోహన్ బాబు, రామకృష్ణ, శ్రీధర్, శ్రీనివాసరావు, హైమావతి మూడు స్టేషన్లలోని గంజాయిని ఎంజీ మల్టీకౌ ప్రైవేట్ లిమిటెడ్ షాద్‌నగర్‌లో గంజాయిని తగలబెట్టారు.

## ఉరుమడ్లలో టీబీ ముక్త్‌భారత్



**విశ్వంభర, చిట్యాల :** టీబీ ముక్త్ భారత్ 100 రోజుల కార్యక్రమం గురువారం ఉరుమడ్ల గ్రామంలో నిర్వహించారు. ఇందులో ఇప్పటి వరకు 409 మందికి స్క్రీనింగ్ చేశామని వైద్యాధికారి ఈసం వెంకటేశం తెలిపారు. అందులో ఏడు మందికి ఎక్స్రే టెస్ట్ కి రిఫర్ 102 వెహికల్ లో పంపించామని, 20 మందికి నాట్ శాంపిల్స్ సేకరించి, మిగతా వారందరికి బీపీ షుగర్ వ్యాధులు స్క్రీనింగ్ చేసి మందులు సరఫరా చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఈసం వెంకటేశం, సామాజిక ఆరోగ్య అధికారి నర్సింగ్ రావు, టి.బి సూపర్వైజర్ అజయ్, సూపర్వైజర్ వెంకటరమణ, ఉరుమడ్ల గ్రామ మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ మాధవి, ఆరోగ్య కార్యకర్తలు స్వరాజ్యలక్ష్మి, రిబ్కా, తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన యాదవ సంఘం అధ్యక్షులు నీల స్వామి యాదవ్ దశదినకర్మ సందర్భంగా నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

- విశ్వంభర, రామన్నపేట

# ముగిసిన అంబుబాచీ మేళా
## తెరుచుకున్న కామాఖ్యా ఆలయ ద్వారాలు



**గౌహతి:** నీలాచల కొండపై ఉన్న కామాఖ్యా దేవి ఆలయ( ద్వారాలను ఇవాళ తెరిచారు. అంబుబాచి మేళా సందర్భంగా నాలుగు రోజుల పాటు ఆలయాన్ని మూసివేసిన విషయం తెలిసిందే. అంబుబాచి మేళాను ప్రతి ఏడాది నాలుగు రోజుల పాటు నిర్వహిస్తారు. కామాఖ్య అమ్మవారి రుతుస్రావం సందర్భంగా ఆ సమయంలో ఆలయాన్ని మూసివేస్తారు. ఆదివారం మూసిన ద్వారాలను ఇవాళ తెరిచారు. జూన్ 22వ తేదీ నుంచి మేళా సందర్భంగా అస్సాం ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. గత నాలుగు రోజుల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు కామాఖ్యా అమ్మవారిని దర్శించుకున్నారు. నిబృత్తి సందర్భంగా ఆలయ ద్వారాలను తెరిచినట్లు సీఎం హిమంత బిశ్వ శర్మ తన ఎక్స్ లో పోస్టు చేశారు. భారతదేశ సౌభాగ్యం కోసం అమ్మకు ప్రార్థన చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరినీ దీవించాలని, నాగరికతను ముందుకు తీసుకువెళ్లాలని ఆయన కోరుకున్నారు. అంబుబాచి మేళ సమయంలో ఆలయం వద్ద వీఐపీ లేదా వీవీఐపీ సేవలు ఉండవు. భక్తుల సందర్శన కోసం బ్రహ్మపుత్ర నదిలో ప్రత్యేక బోట్లను ఏర్పాటు చేశారు.

# సంచలనం సృష్టించిన నవ వరుడు హత్య
## కేసులో 9 మంది నిందితుల అరెస్ట్



**జోగులాంబ గద్వాల :** తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన నవ వరుడు తేజేశ్వర్ హత్య కేసును జోగుళాంబ గద్వాల జిల్లా పోలీసులు ఛేధించారు. తన అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని కట్టుకున్న భార్య ఐశ్వర్య, ప్రియుడు తిరుమల్ రావుతో కలిసి తేజేశ్వర్‌ను సుఫారీ గ్యాంగ్ తో మర్డర్ చేయించినట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడయ్యింది. దీంతో 8మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ టీ శ్రీనివాస్ రావు గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నిందితుల వద్ద నుంచి కారు, రెండు ఎరుకలి కొడవళ్లు, కత్తి, రూ. 1.20 లక్షల నగదు, పది మొబైల్ ఫోన్లు , జీపీఎస్ ట్రాకర్‌ను స్వాధీనం చేసుకున్నామని వివరించారు.

# దోమలపెంటలో తప్పిన పెను ప్రమాదం..
## శ్రీశైలం వెళ్తున్న మినీ బస్సు బోల్తా



**అమ్రాబాద్:** నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంటలో పెనుప్రమాదం తప్పింది. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్తున్న ఓ మినీ బస్సు దోమలపెంట వద్ద బోల్తాపడింది. దీంతో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్‌కు చెందిన 40 మంది భక్తులు ఓ ప్రైవేటు మినీ బస్సులో శ్రీశైలానికి బయల్దేరారు. దోమలపెంట బస్టాండ్ వద్ద బ్రేకులు ఫెయిల్ కావడంతో వాహనం అదుపు తప్పింది. దీంతో అదుపుచేసే క్రమంలో ఎదురుగా వస్తున్న రెండు కార్లను బస్సు ఢీకొట్టింది. అప్పటికీ ఆగని బస్సు కొంతదూరం వెళ్లి బోల్తా పడింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయ చర్యలు చేపట్టారు. స్థానికుల సహకారంతో క్షతగాత్రు లను దోమలపెంట జెన్‌కో దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మున్సిపల్ కార్యాలయం ఎదుట
## ఖాళీ బిందెలతో మహిళల నిరసన



**చెన్నూర్** పట్టణంలోని 11వ వార్డు కమటంవాడలో 20 రోజుల నుంచి తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నామని మహిళలు నిరసన తెలిపారు. తాగునీటి సమస్యపై మున్సి పాలిటీ అధికారుల దృష్టికి తీసుకు వస్తున్నా పట్టించుకోవడంలేదని మున్సిపల్ కార్యాలయం ఎదుట గురువారం మహిళలు ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భం వారు మాట్లాడుతూ వార్డులో ఉన్న బోరు బావి విద్యుత్ మోటారు చెడిపోవడంతో తాము గత 20 రోజుల నుంచి తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు. చెడిపోయిన బోరుబావి విద్యుత్ మోటార్‌కు మరమ్మతులు జరిపించాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరితే కోరితే సుద్దాల ప్రశాంత్, కమటం మనోహర్ అనే వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని బెదిరించారని తెలిపారు. ప్రతిరోజు రూ. 700 ఖర్చుతో ఉదయం , సాయంత్రం రూ. 1,400 తో రెండు వాటర్ ట్యాంకర్లను తెప్పించుకొని నీటి అవసరాలను తీర్చుకుంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ స్పందించి వెంటనే బోరుబావికి మరమ్మతులుజరింపించితాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.

# అలకనంద నదిలో పడిన బస్సు.. ఇద్దరు
## మృతి, 10 మంది యాత్రికులు మిస్సింగ్



**డెహ్రాడూన్:** ఉత్తరాఖండ్(లో యాత్రికులతో వెళ్తున్న ఓ బస్సు అలనకంద నదిలో పడిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. ఇంకా పది మంది యాత్రికుల ఆచూకీ తెలియడంలేదు. టెంపో ట్రావెలర్ వాహనంలో వెళ్తున్న భక్తుల బస్సు నదిలో పడినట్లు పోలీసులు వెల్లడించారు. రుద్రపయాగ్ నుంచి గౌచార్ మార్గమధ్యంలో ఉన్న బ్రదీనాథ్ జాతీయ రహదారిపై గోల్‌తిర్ గ్రామం వద్ద ఈ ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన ప్రదేశానికి రిలీఫ్, రెస్క్యూ బృందాలు చేరుకున్నాయి. నది నుంచి రెండు మృతదేహాలను వెలికితీశారు. రుద్రపయాగ్ దగ్గర ఓ మృతదేహాన్ని గుర్తించారు. గాయపడినవారిలో మహిళలు, పిల్లలు ఉన్నట్లు రెడ్ క్రాస్ సొసైటీకి చెందిన సత్యేంద్ర సింగ్ భండారి తెలిపారు. ప్రమాద సమయంలో టెంపోలో డ్రైవర్‌తో సహా 20 మంది ఉన్నట్లు తెలుస్తోంది. ఇవాళ ఉదయం 7.30 నిమిషాలకు ప్రమాదం జరిగింది. భక్తులు బద్రీనాథ్‌కు వెళ్తున్నట్లు సమాచారం. టెంపోలో ఉన్నవారంతా రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ నుంచి చార్‌థామ్ యాత్రకు వచ్చారు.

# డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : గద్వాల కలెక్టర్ సంతోష్




**జోగులాంబ గద్వాల:** జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సమాజంపై మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను విద్యార్థులు గుర్తించి అప్రమత్తంగా ఉండాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని సూచించారు. మత్తుపదార్థాలు అమ్మే వారి గురించి సమాచారం అందించడం పౌరుల బాధ్యతగా పేర్కొన్నారు. డ్రగ్స్ బారిన పడిన యువతకు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. 17నుంచి 18 ఏళ్లలోపు యువత డ్రగ్స్ బారిన పడే అవకాశం ఎక్కువగా ఉన్నందున, ఈ దశలో వారికి సరైన మార్గదర్శకం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా కఠినమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. జిల్లా స్థాయిలో కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు. డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి సునంద, డీఎంహెచ్‌వో సిద్ధప్ప, డీఎస్పీ మొగులయ్య, ఎక్సైజ్, పోలీస్, జిల్లా సంక్షేమ శాఖ, వివిధ శాఖల అధికారులు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు, యువకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ ఉద్యోగి ఆత్మహత్య కేసులో కీలక విషయాలు



**మియాపూర్** ఐటీ ఉద్యోగి ఆత్మహత్య కేసు లో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఐటీ ఉద్యోగి అనిల్ అమిత్ చౌద కు ప్రేమించిన అమ్మాయితో కొద్ది రోజుల క్రితమే ఎంగేజ్‌మెంట్) జరిగింది. నవంబర్‌లో పెళ్లి చేయాలని పెద్దలు నిశ్చయించారు. ఇంతలోనే ఎంజరిగిందో ఏమో అనిల్ ఆత్మహత్య చేసుకున్నాడు. మొదట యువతి వేరే కులం కావడంతో అనిల్ కుటుంబసభ్యులు అభ్యంతరం వ్యక్తం చేసినా.. చివరికి ఒప్పుకున్నారు. అయితే వివాహం అయిన తర్వాత వేరుగా ఉందామని యువతి చెప్పడంతో అనిల్ కుటుంబసభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. మనస్థాపంతో అనీల్ ఆత్మహత్య..ఈ క్రమంలో రెండు వైపుల ఒత్తిళ్లతో మనస్థాపంతో అనీల్ ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. హైదరాబాద్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఐటీ ఉద్యోగిగా అనిల్ అమిత్ చౌద పనిచేస్తున్నాడు. నవంబర్‌లో జరగనున్న వివాహం కారణంగా అనిల్ కొంత నిరాశతో ఉన్నాడని అతని తల్లిదండ్రులు తెలిపారు. ఈ ఘటనపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గదిలోకి వెళ్లి చూడగా షాక్. కాగా హైదరాబాద్, హఫీజ్‌పేట్‌లోని లక్ష్మీ ప్రియ నివాసంలో తల్లిదండ్రులతోపాటు అనిల్ అమిత్ చౌద (30) నివాసముంటున్నాడు. ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఐటీ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఇటీవల అనిల్‌కు ఓ యువతితో ఎంగేజ్‌మెంట్ జరిగింది. వివాహం నవంబర్‌లో చేయాలని పెద్దలు నిశ్చయించారు. అయితే, ఇంతలో ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ, మంగళవారం (24వ తేదీ) రాత్రి ఇంట్లో గదిలోకి వెళ్లి అనిల్ తలుపు వేసుకున్నాడు. ఉదయం ఎంతసేపటికి అనిల్ తలుపు తెరవకపోవడంతో అనుమానం వచ్చిన తల్లిదండ్రులు తలుపు బద్దలు కొట్టారు. యువతి చెప్పడంతో అనిల్ కుటుంబసభ్యులు తీరా గదిలోకి వెళ్లి చూడగా ఒక్కసారిగా షాక్ అయ్యారు. తమ కుమారుడు అనిల్ సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించడంతో తల్లిదండ్రులు గుండెలు పగిలేలా రోధించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనిల్ ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడు.. అతడికి ఈ పెళ్లి ఇష్టం లేదా. బలవంతంగా ఎంగేజ్‌మెంట్ చేశారా.. అందుకే ఆత్మహత్య చేసుకున్నాడా.. అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి



**నారాయణపూర్ :** మావోయిస్టులకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మరో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. మావోయిస్టులకు కంచుకోట అయిన అబుజ్‌మడ్ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఎదురుకాల్పుల అనంతరం ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. సంఘటనా స్థలం నుంచి ఇన్సాస్ రైఫిల్‌తో పాటు ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అయితే, ఎన్‌కౌంటర్ జరిగిన ప్రమాదం పెద్ద సంఖ్యలో మావోయిస్టులు ఉన్నారనే పక్కా సమాచారం మేరకు భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలోనే బలగాలు, మావోలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ప్రస్తుతం సంఘటనా స్థలంలో డీఆర్‌జీ నారాయణపూర్, కొండగావ్, ఎస్‌టీఎఫ్ అబుజ్‌మడ్ ప్రాంతంలో ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఇదిలా ఉండగా.. ఛత్తీస్‌గఢ్‌లో భారీగా ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. ఇటీవల కొంతకాలంగా వందలాది మంది మావోలు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ క్రమంలో లక్ష్యాన్ని చేరుకునే దిశగా కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్యకంగా అడుగులు వేస్తూ వెళ్తున్నది. ఇప్పటికే మావోయిస్టు అగ్రనేతలు సైతం ఎన్‌కౌం టర్‌లో ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే

# ట్యాంక్‌బండ్‌పై అర్ధరాత్రి వరకు వ్యాపారాలు వద్దు.



**హైదరాబాద్** పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని గాంధీనగర్ సబ్ డివిజన్ ఏసీపీ ఎ.యాదగిరి హెచ్చరించారు. రాత్రి సమయంలో 12గంటల కంటే ముందు తమ షాపులను మూసివేయాలని లేనిపక్షంలో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం సాయంత్రం దోమలగూడ పీఎస్ పరిధిలోని లోయర్‌ట్యాంక్‌బండ్ జగదీష్ మందిర్‌లో ట్యాంక్‌బండ్ స్ట్రీట్ వెండర్స్ అండ్ హాకర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏసీపీ యాదగిరి, ట్యాంక్‌బండ్ స్ట్రీట్ వెండర్స్ అండ్ హాకర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎం. రమేష్?రాం, బీఎంఎస్ నాయకులు శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ యాదగిరి మాట్లాడుతూ... ట్యాంక్‌బండ్‌పై లావాదేవీలు జరిపే స్ట్రీట్ వెండర్స్ తప్పనిసరిగా నియమనిబంధనలు పాటించాలన్నారు. ట్యాంక్‌బండ్‌పై ఎలాంటి గొడవలు జరిగినా స్ట్రీట్ వెండర్సే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ట్యాంక్‌బండ్‌పై దాదాపు 95మంది జీవనాధారం కోసం పనిచేస్తున్నారని, కానీ రాత్రి 12గంటల తరువాత ఎలాంటి గొడవలు, ఇబ్బందులు వచ్చినా వారిపై చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. వీధివ్యాపారులు జాగ్రత్తగా ఉండి నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దోమలగూడ సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్సై శ్రీనివాసరెడ్డి, ట్యాంక్‌బండ్ స్ట్రీట్ వెండర్స్ అండ్ హాకర్స్ యూనియన్ అధ్యక్షుడు మల్లంపేట రమేషరాం, బీఎంఎస్ నాయకులు శంకర్, కార్యకర్తలు విశ్వనాథ్, నాగరాజు, రమేష్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# రైలు పట్టాలపై యువతి హల్‌చల్.. నిలిచిన రైళ్లు



**హైదరాబాద్, :** రంగారెడ్డి జిల్లా నాగులపల్లి నుంచి శంకర్ పల్లి వెళ్లే మార్గంలో రైలు పట్టాలపై కారు నిలిపిన యువతి హల్‌చల్ చేసింది. గమనించిన నాగులపల్లి గ్రామస్థులు.. యువతి నడుపుతున్న కారును అడ్డుకునే ప్రయత్నం చేశారు. కానీ కారును రైలు పట్టాలపై వేగంగా నడుపుతూ ఆమె ముందుకు వెళ్లిపోయింది. దీంతో గ్రామస్థులు వెంటనే రైల్వే సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది సమాచారం మేరకు రంగంలోకి దిగిన రైల్వే అధికారులు.. ఆ మార్గంలో ప్రయాణించే రైల్వే పైలెట్లకు సమాచారం అందించారు. దీంతో ఆ మార్గంలో ప్రయాణిస్తున్న రైళ్లను నిలిపివేయగా.. కొన్ని గంటలపాటు రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నాగులపల్లి సమీపంలో యువతి హల్‌చల్ చేసింది. రైలు పట్టాలపై కారు నడిపింది. ఈ విషయాన్ని గ్రామస్థులు గమనించారు. వెంటనే ఆ యువతి వద్దకు వెళ్లి.. కారును పక్కకు తీయాలని సూచించే ప్రయత్నం చేశారు. కానీ.. ఈ నేపథ్యంలో రైలులోని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోవైపు సదరు మహిళపై పోలీసులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. వారు వెంటనే అక్కడికి చేరుకుని.. రైలు పట్టాలపై కారు నిలిపిన మహిళను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కారుతోపాటు ఆమెను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆమెను పోలీసులు విచారిస్తున్నారు. పట్టాలపై కారు నడిపిన యువతిని రవికా సోనికాగా పోలీసులు గుర్తించారు. ఆమె స్వస్థలం ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో అని చెప్పారు. హైదరాబాద్‌లోని ఒక సంస్థలో ఆమె సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తుందన్నారు. కానీ ఇటీవల ఆమెను విధుల నుంచి తొలగించారని పేర్కొన్నారు. నాగులపల్లి– శంకర్‌పల్లి మధ్య సుమారు ఏడు కిలోమీటర్ల మేర రైలు పట్టాలపై ఆమె కారు నడిపిందన్నారు. అయితే ఆమె మద్యం సేవించడం లేదా డ్రగ్స్ తీసుకోవడం వల్ల ఈ విధంగా వ్యవహరించిందా? పట్టాలపై కారు నడిపిన యువతిని రవికా సోనికాగా పోలీసులు గుర్తించారు. ఆమె స్వస్థలం ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో అని చెప్పారు. హైదరాబాద్‌లోని ఒక సంస్థలో ఆమె సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తుందన్నారు. లేకుంటే మరేమైనా అనారోగ్య సమస్యలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అందుకోసం మహిళను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కారుతోపాటు ఆమెను సమీపంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే రీల్స్ కోసమే ఆమె ఈ నిర్వాకానికి పాల్పడినట్లు సమాచారం. ఆమె చేసిన ఈ పని కారణంగా.. రెండు గంటలపాటు రైళ్లు ఆ మార్గంలో ఆగిపోయాయని పోలీసులు చెప్పారు.

# ఎస్‌సీవో డిక్లరేషన్‌పై సంతకం చేయని రాజ్‌నాథ్ సింగ్




**క్వింగ్‌డోవ్:** షాంఘై సహకార సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న సమావేశాల్లో రూపొం దించిన సంయుక్త డిక్లేరేషన్ పై సంతకం చేసేందుకు భారత్ నిరాకరించింది. ఆ డిక్లరే షన్‌పై సంతకం చేయబోమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. చైనాలోని క్వింగ్‌డావోలో ఈ సమావేశాలు జరుగుతున్నాయి. పెహల్గామ్ ఉగ్రదాడి ఘటన గురించి ఆ డిక్లరేషన్‌లో ప్రస్తావన చేయని కారణంగా.. ఎస్‌సీవో డిక్లరేషన్‌పై సంతకం చేయడంలేదని మంత్రి రాజ్‌నాథ్ వెల్లడించారు. ఉగ్రవాద అంశం పై సమావేశాల్లో చర్చించారు. ఈ నేపథ్యంలో జాయింట్ డిక్లరేషన్ సమర్పించారు. కానీ ఉగ్రవాదంపై ఇండియా వ్యక్తం చేసిన అభిప్రాయాలను దాంట్లో పేర్కొనలేదు. అయితే భారత్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో.. జాయింట్ డిక్లరేషన్‌ను నిలిపివేశారు. పెహల్గామ్ ఉగ్రవాద దాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉన్నట్లు భారత్ ఆరోపిస్తున్నది. ఎస్సీవో డిక్లరేషన్‌లో బలో చిస్తాన్‌లో జరిగిన ఉగ్రదాడిని ప్రస్తావించారు. మార్చిలో హైజాక్ అయిన జాఫర్ ఎక్స్‌ప్రెస్ ఘటనను ఖండించారు. కానీ ఆ డాక్యుమెంట్ నుంచి పెహల్గామ్ దాడి విషయాన్ని తొలగించారు. దీంతో రాజ్‌నాథ్‌తో పాటు భారత బృందం ఆ డిక్లరేషన్‌ను వ్యతిరేకించింది.

# సూర్యకుమార్ యాదవ్ సర్జరీ సక్సెస్



- బంగ్లాదేశ్ టూర్‌కు దూరం కానున్న సూర్యకుమార్

టీమిండియా క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్‌కు సర్జరీ పూర్తయింది. జర్మనీలో సూర్యకు స్పోర్ట్స్ హెర్నియాకు విజయవంతంగా సర్జరీ చేశారు డాక్టర్లు. దీని గురించి సూర్య కుమార్ యాదవ్ సోషల్ మీడియాలో ఆపరేషన్ తర్వాత ఒక ఫోటోను షేర్ చేస్తూ అప్‌డేట్ ఇచ్చాడు. 34 ఏళ్ల సూర్యకుమార్ యాదవ్ భారత క్రికెట్ జట్టుకు టీ20 కెప్టెన్‌గా సేవలు అందిస్తున్నాడు. రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత బీసీసీఐ సూర్యకు టీ20 సారథ్య బాధ్యతలు అప్పగించింది. సూర్యకుమార్ యాదవ్ తన సోషల్ మీడియా అకౌంట్లో ఓ ఫోటోను షేర్ చేస్తూ, "లైఫ్ అప్‌డేట్, పొత్తికడుపు కుడి దిగువ భాగంలో స్పోర్ట్స్ హెర్నియాకు సర్జరీ పూర్తయింది. సర్జరీ సక్సెస్. ఇప్పుడు నేను కోలుకుంటున్నానని చెబుతున్నందుకు సంతోషంగా ఉంది. క్రికెట్ స్టేడియంలోకి సాధ్యమైనంత త్వరగా తిరిగి రావడానికి ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను" అని రాసుకొచ్చాడు. భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం ఇంగ్లండ్‌లో పర్యటిస్తోంది. 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా తొలి టెస్టు పూర్తయింది. దీని తర్వాత టీమిండియా ఆగస్టులో బంగ్లాదేశ్ పర్యటనలో వన్డే సిరీస్ ఆడుతుంది, ఆ తర్వాత టీ20 సిరీస్ ఆడుతుంది. మొదటి టీ20 ఆగస్టు 26న, చివరి మ్యాచ్ ఆగస్టు 31న షెడ్యూల్ చేశారు. సూర్య కుమార్ యాదవ్ ఈ పర్యటనకు వెళ్లే అవకాశం కనిపించడం లేదు. స్పోర్ట్స్ హెర్నియా ఆపరేషన్ తర్వాత కోలుకోవడానికి 6 నుంచి 12 వారాల వరకు సమయం పడుతుంది. పూర్తి ఆరోగ్యంతో సూర్య మళ్లీ బ్యాట్ పట్టాలంటే మూడు నెలలు టైం పట్టేలా ఉంది. టీ20లో తరువాత మేజర్ ఈవెంట్ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనుంది. భారత్, శ్రీలంకలో హైబ్రిడ్ మోడల్‌లో ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026 ఫిబ్రవరి- మార్చిలో నిర్వహించనుంది. ఇందులో మొత్తం 20 జట్లు తలపడతాయి. ఈ పొట్టి ప్రపంచ కప్‌లో టీమ్ ఇండియాకు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ వ్యవహరించనున్నాడు. టీమిండియాకు లేటు వయసులో ఎంట్రీ ఇచ్చాడు. 30 ఏళ్ల వయసులో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన సూర్యకుమార్ యాదవ్ 1 టెస్ట్, 37 వన్డేలు, 83 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. వన్డేలు, టీ20లలో అతను 773 రన్స్, 2598 పరుగులు చేశాడు. వన్డేలలో సూర్య 4 హాఫ్ సెంచరీలు సాధించాడు. వన్డే ఫార్మాట్లో ఒక్క సెంచరీ లేని సూర్య టీ20ల విషయానికి వస్తే ఈ ఫార్మాట్‌లో 4 సెంచరీలు బాదేశాడు. 21 టీ20 అర్ధ శతకాలు సాధించాడు. స్పోర్ట్స్ హెర్నియా ఆపరేషన్‌కు ముందు సూర్య ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌కు ఆడాడు. ముంబై క్వాలిఫయర్స్ వెళ్లడంలో కీలకపాత్ర పోషించాడు. సూర్య 16 ఇన్నింగ్స్‌లలో 717 పరుగులు చేయగా, ఇందులో 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2012లో %శ్రూ% అరంగేట్రం చేసిన సూర్య 4 సంవత్సరాల పాటు కేకేఆర్ జట్టుకు ఆడాడు. 2018లో ముంబై ఇండియన్స్ తరఫున ఆడుతూ కీలక ఇన్నింగ్స్‌లు ఆడి పరుగుల వరద పారించాడు. టీమిండియా తలుపు తట్టి టీ20ల్లో నెంబర్ వన్ బ్యాటర్‌గా నిలిచాడు.

# కెరీర్‌లో కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకున్నా..

- కొంతమంది తప్పుడు వ్యక్తులతో ఫ్రెండ్‌షిప్ చేశా
- యంగ్ బ్యాటర్ పృథ్వీ షా కీలక వ్యాఖ్యలు

యంగ్ బ్యాటర్ పృథ్వీ షా కెరీర్ ఆరంభంలో అదిరే ఆటతీరుతో ప్రశంసలు అందుకున్నాడు. రాబోయే రోజుల్లో టీమ్‌ఇండియాలో కీలక ఆటగాడిగా మారడం పక్కా అని మాజీలు సైతం అభిప్రాయపడ్డారు. అయితే ఆ తర్వాత పేలవ ప్రదర్శన, ఫిట్‌నెస్ కోల్పోయిన పృథ్వీ ఇబ్బందుల్లో పడ్డాడు. వీటికితోడు క్రమశిక్షణారాహిత్యంగా వ్యవహరించడంతో పృథ్వీ విమర్శల పాలయ్యాడు. ప్రస్తుతం కౌంటీ, దేశవాళీ మ్యాచ్‌ల్లో ఆడుతున్నప్పటికీ పృథ్వీకి టీమ్‌ఇండియాలో చోటు కష్టంగా మారింది. మరోవైపు ఐపీఎల్‌లోనూ అన్‌సోల్డ్‌గా మిగిలిపోవడం, అప్పుడప్పుడు కాంట్రవర్సీల్లో చిక్కుకోవడంతో అతడి కెరీర్ ప్రశ్నార్థకంగా మారింది. ఈ పరిస్థితుల్లో పృథ్వీ తాజాగా ఓ స్పోర్ట్స్ ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఇందులో అతడు కీలక వ్యాఖ్యలు చేశాడు. అలాగే కెరీర్‌లో తాను ఎదుర్కొన్న ఇబ్బందులు, ఆటపై దృష్టిపెట్టకపోవడానికి గల కారణాలను వెల్లడించాడు. 'కెరీర్‌లో కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకున్నా. క్రికెట్‌కు తక్కువ సమయం ఇస్తున్నానని అర్థమైంది. అయితే 2023 వరకు నేను రోజులో సగం సమయం మైదానంలోనే ఉండేవాడిని. కానీ, ఆ తర్వాత కొన్ని చెడు విషయాలవైపు వెళ్లాను. కొంతమంది తప్పుడు వ్యక్తులతో ఫ్రెండ్‌షిప్ చేశాను. అయికే కెరీర్‌లో మనం సక్సెస్ అయినప్పుడు అనేక మంది స్నేహితులు మన దగ్గరకు వస్తారు. నాకూ అదే పరిస్థితి ఎదురై, లైన్ తప్పాను. దీంతో అంతకుముందు రోజులో 8 గంటలు గ్రౌండ్‌లో ఉండే నేను, కొత్త పరిచయాల తర్వాత 4 గంటలే గడిపాను"అలాగే నాకు ఫ్యామిలీ ప్రాబ్లమ్స్ కూడా ఉన్నా యి. మా తాతయ్య చనిపోయారు. ఆయనంటే నాకు ఎంతో ఇష్టం. ఆయన మరణంతో కుంగిపోయాను. ఆ తర్వాత చాలా జరిగాయి. అవన్నీ మీతో షేర్ చేసుకోలేను. నా తప్పిదాలను నేను అంగీకరి ంచా. ఆ పరిస్థితుల్లో మా నాన్న నాకు మద్దతుగా నిలిచారు.



# భారత్ ఖాతాలో చెత్త రికార్డు..

- రెండో టెస్టులో పలు మార్పులతో బరిలోకి...



ఇంగ్లాండ్ తో జరిగిన తొలి టెస్టులో ఓడిన భారత్.. ఓ చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఐదుగురు బ్యాటర్లు సెంచరీలు చేసిన తర్వాత కూడా ఓడిపోయిన తొలి జట్టుగా రికార్డులకెక్కింది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్ లో యశస్వి జైస్వాల్, శుభమాన్ గిల్, రిషభ్ పంత్, రెండో ఇన్నింగ్స్ లో కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ వరుసగా సెంచరీలు చేసిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ ఇలా ఓ జట్టు ఓడిపోవడం 148 ఏళ్ల క్రికెట్ చరిత్రలో ఇదే తొలి సారి కావడం విశేషం. ఇక ఈ మ్యాచ్ లో భారత్ తరపున ఎన్నో లోపాలు కనిపించాయి. ముఖ్యంగా ఈజీగా గెలిచే ఉండే స్థితిలో కూడా, చేజేతులా ఓడిపోవడంపై భారత అభిమానులు మండి పడుతున్నారు. ముఖ్యంగా రెండు ఇన్నింగ్స్ లో మంచి స్థితిలో ఉండి, కొల్లాప్స్ కావడం టీమిండియా కొంప ముంచింది. మరోవైపు 370o పరుగుల టార్గెట్ విధించినప్పటికీ ఇంగ్లాండ్ చేతిలో టీమిండియా రెండుసార్లు ఓడిపోవడంపై పెదవి విరుస్తున్నారు. ఇక ఈ మ్యాచ్ లో టీమిండియా ప్లేయింగ్ లెవన్ సెలెక్షన్ బాగా లేదని విశ్లేషకులు పెదవి విరుస్తున్నారు. ముఖ్యంగా ప్లేయింగ్ లెవన్ లో సాయి సుదర్శన్, కరుణ్ నాయర్ ఇద్దరికీ చోటు కల్పించడంపై విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా మూడో నెంబర్లో అద్భుతంగా ఆడే కరుణ్ ను ఆరో స్థానంలో ఆడించడంపై ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ఇక మూడో నెంబర్లో సాయి విఫలమయ్యాడు. ఇక పేస్ ఆల్ రౌండర్ గా శార్దూల్ ఠాకూర్ ను తీసుకుని, అతడిని సరిగా ఉపయోగించుకోలేకపోవడంపై పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా అతడితో ఎక్కువగా బౌలింగ్ వేయించక పోవడం, బ్యాటింగ్ లో తను విఫలం కావడం పలు ప్రశ్నలకు ఆస్కారం వ్యక్తం అవుతోంది. ఇవన్నీ టీమ్ మేనేజ్మెంట్ వైఫల్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. ఇక ఆస్ట్రేలియా పర్యటనలో అద్భుతంగా రాణించిన నితీశ్ రెడ్డిని కాదని శార్దూల్ ను ఏ బేసిస్ పై ఎంపిక చేశారని ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఇక బౌలింగ్ లోనూ మార్పులు చేయాల్సి ఉంది. ఇక రెండో టెస్టులో పలు మార్పులతో భారత్ బరిలోకి దిగాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. ముఖ్యంగా శార్దూల్ స్థానంలో నితీశ్, ప్రసిధ్ స్థానంలో అర్షదీప్ సింగ్ ను ఆడించాలని పేర్కొంటున్నారు. వీలైతే స్పెషలిస్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ను ఆడించాలని కూడా సూచిస్తున్నారు. తొలి టెస్టు ఐదో రోజు స్పిన్ కు కాస్త అనుకూలించిన నేపథ్యంలో కుల్దీప్ ఉన్నట్లయితే కథ కాస్త వేరుగా ఉండేదని పేర్కొంటున్నారు. ఏదేమైనా కెప్టెన్ గా ఆడిన తొలి టెస్టులో శుభమాన్ గిల్ ఆకట్టుకున్నాడు. మిగతా మ్యాచ్ ల్లో సరైన ప్లేయింగ్ లెవన్ తో బరిలోకి దిగిన సత్ఫలితాలు పొందాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# కోచ్ పాత్ర ఇప్పుడెంతో అవసరం..



ఈజీగా గెలవాల్సిన మ్యాచ్ లో భారత్ ఓడిపోవడంపై మాజీ కోచ్ రవి శాస్త్రి అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఆటగాళ్లతో హెడ్ కోచ్ గౌతం గంభీర్ విడివిడిగా మాట్లాడి, వాళ్లలో జవాబుదారి తనాన్ని తీసుకు రావాలని సూచించాడు. నిజానికి అంతగా అంచనాలు లేకుండా ఇంగ్లాండ్ టూర్ కు వెళ్లిన భారత జట్టు తొలి టెస్టులో అదిరే ప్రదర్శననే ఇచ్చింది. జట్టు తరపున ఐదు సెంచరీలు నమోదు కావడంతో ఇండియా రెండు ఇన్నింగ్స్ లోనూ భారీ స్కోరే సాధించింది. అయితే కీలకదశలో కుప్పకూలి పోవడం, క్యాచ్ లు నేలపాలు చేయడంతో చివరకు ఈజీగా గెలవాల్సిన మ్యాచ్ లో పరాజయం పాలైంది. ఈ క్రమంలో పొరపాట్లు చేసిన ఆటగాళ్లతో సమావేశమై, వారిని తిరిగి గాడిలో పెట్టాలని సూచించాడు. ప్రస్తుతం తరుణంలో జట్టు పరిస్థితిని చక్కదిద్దేందుకు కోచింగ్ స్టాఫ్ పాత్ర కీలకమని గుర్తు చేశాడు. కెప్టెన్ గా అరంగేట్రం చేసిన తొలి మ్యాచ్ లోనే కెప్టెన్ శుభమాన్ గిల్ ఆకట్టుకున్నాడని శాస్త్రి తెలిపాడు. తను బ్యాటింగ్ లో ముందుండి సెంచరీ చేసి, తొలి ఇన్నింగ్స్ లో భారీ స్కోరు చేసేందుకు ప్రేరేపించాడని పేర్కొన్నాడు. అయితే ఆటాగాళ్లు క్యాచ్ లు డ్రాప్ చేయడం తన చేతుల్లో లేదని, మొత్తానికి పెట్టుకున్న అంచనాలకు తగినట్లుగా గిల్ రాణించడాని తెలిపాడు. అయితే ఈ మ్యాచ్ లో ఇండియాకు చాలా సానుకూల ఫలితాలు ఉన్నాయని, అయితే ఎక్కడైతే ఆటగాళ్లు గాడి తప్పారో వాళ్లతో విడిగా సమావేశమై పొరపాట్లను సరిదిద్దాలని సూచించాడు. పొరపాట్లు చేసే ఆటగాళ్లపై కాస్త కఠినంగా ఉండాలని సూచించాడు. జట్టులో ప్రతి ఆటగాడికి నిర్దిష్టమైన రోల్ ఉందని, జవాబుదారీ తనంతో ఆడాలని టీమిండియా ప్లేయర్లకు శాస్త్రి సూచించాడు. కొంతమందిపై ఆధారపడితే విజయాలు రావని సూచించాడు. ఇక ఈ మ్యాచ్ లో లోయర్ మిడిల్, లోయర్ ఆర్డర్ వైఫల్యం కావడంతో భారత్ అనుకున్నంత భారీ స్కోరు రెండు ఇన్నింగ్స్ లోనూ చేయలేక పోయింది. అలాగే పలు క్యాచ్ లు నేలపాలు కావడం కూడా శాపంగా మారింది. ముఖ్యంగా యశస్వి జైస్వాల్ ఏకంగా మ్యాచ్ మొత్తం మీద నాలుగు క్యాచ్ లు డ్రాప్ చేశాడు. దీంతో ఇంగ్లాండ్ పుంజుకుని మ్యాచ్ ను కైవసం చేసుకుంది. రిషభ్ పంత్ కూడా రెండు క్యాచ్ లు జారవిడిచాడు. అలాగే బాగా హైప్ తో జట్టులో చోటు సంపాదించిన సాయి సుదర్శన్, కరుణ్ నాయర్ తుస్సుమన్నారు. దీంతో రెండోటెస్టుకు ఈ లోపాలను సరిదిద్దుకోవాలని శాస్త్రి సూచిస్తున్నాడు. ఇక తొలి టెస్టు ఓడిపోయిన భారత్.. వచ్చేనెల 2న ఎడ్జ్ బాస్టన్ లో జరిగే రెండో టెస్టులో పుంజుకోవాలని చూస్తోంది. అయితే ఈ టెస్టులో టీమిండియాలో మార్పులు ఉంటాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా అటు బౌలింగ్, ఇటు బ్యాటింగ్ లోనూ ఒకట్రెండు మార్పులు ఉండే అవకాశముంది.

# బుమ్రాతో మూడు మ్యాచ్‌లే ఆడిస్తాం

- కెప్టెన్‌గా గిల్‌కు సమయం ఇవ్వాలి
- టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్



ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్‌లో ఐదు వికెట్ల తేడాతో టీమిండియా ఓటమిని చవిచూసింది. జట్టు ఓటమిపై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కీలక కామెంట్స్ చేశారు. మ్యాచ్ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో గిల్ కెప్టెన్సీ, బుమ్రా ఎన్ని మ్యాచ్‌లు ఆడతాడు అన్న అంశాలపై ఆయన మాట్లాడారు. భారత టెస్ట్ కెప్టెన్ శుభమన్ గిల్‌కు సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తన కెప్టెన్సీ ఓటమితో మొదలైందన్నారు. మ్యాచ్ నాలుగో రోజు మధ్యలో భారత్ కట్టుదిట్టంగా ఆధిపత్యం చెలాయించినప్పటికీ, చివర్లో వికెట్లు పతనమవడం, ఆపై ఇంగ్లాండ్ చేసిన అద్భుత ఛేజింగ్ వల్ల గిల్ నాయకత్వంలోని టీమ్ ఓటమిని మూటగట్టుకుంది. దీనిపై నెటిజన్లు రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి లాంటి కీలక ఆటగాళ్ల టెస్ట్ రిటైర్మెంట్ తర్వాత జట్టు పగ్గాలను గిల్ చేపట్టాడు. ఈ నేపథ్యంలో జట్టు ఓటమిపై గిల్‌కు గంభీర్ మద్దతుగా నిలిచాడు. మ్యాచ్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఇది కెప్టెన్‌గా గిల్‌కు మొదటి టెస్ట్. సహజంగానే గిల్‌కు కొంత నర్వస్‌గా ఉండి ఉండొచ్చు. టెస్ట్ మ్యాచ్‌లకు కెప్టెన్సీ చేయడం ఒక గొప్ప గౌరవం. గిల్ ప్రదర్శన అద్భుతం. ముఖ్యంగా మొదటి ఇన్నింగ్స్‌లో చేసిన శతకంతో అతను తనేంటో నిరూపించుకున్నాడు. ఇప్పుడే అతనిపై నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదు. అతనిలో మంచి కెప్టెన్ కావడానికి కావాల్సిన అన్నీ ఉన్నాయి. కాబట్టి సమయం ఇవ్వాలి' అని గంభీర్ అన్నారు. అంతేకాదు, టెస్ట్ కెప్టెన్సీ అప్పగించడం అంటే గిల్‌ను లోతైన సముద్రంలోకి తోసినట్లే, అతను అది అధిగమించి ఒక నిజమైన ప్రొఫెషనల్‌గా బయటపడతాడన్న నమ్మకం నాకు ఉందని గంభీర్ అభిప్రాయపడ్డారు. ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్టులో ఆఖరి రోజు ఇంగ్లాండ్‌కి గెలిచేందుకు 22 పరుగులే కావాల్సిన సమయంలో రెండో న్యూ బాల్ వచ్చింది. ఆ సమయంలో అందరూ బుమ్రాకు బౌలింగ్ ఇస్తారని అనుకున్నారు. కానీ ఇవ్వలేదు. దీంతో బూమ్రాకు బౌలింగ్ ఇస్తే పరిస్థితి మారిపోయేదన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఇదే విషయాన్ని విలేకరులు గంభీర్‌ను అడగ్గా, మిగిలిన బౌలింగ్ యూనిట్‌పై కూడా పూర్తి నమ్మకముందని సమాధానమిచ్చారు. అయితే ప్రస్తుతం ఇంగ్లాండ్ టూర్‌లో ఉన్న బౌలింగ్ యూనిట్ కు తక్కువ అనుభవం ఉందన్నారు. 'ఈ బౌలింగ్ టీమ్‌లో ఒకరికి ఐదు టెస్టుల అనుభవం, మరొకరికి నాలుగు, ఇంకొకరికి రెండు, ఇంకొకరు ఇప్పటికీ అరంగేట్రం చేయలేదు. వాళ్లకు సమయం ఇవ్వాలి. ఇంతకుముందు మన బృందంలో 40 టెస్టులకుపైగా అనుభవం ఉన్న నలుగురు పేసర్లు ఉండేవారు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికాల్లో టెస్టు ఆడాలంటే అనుభవం చాలా అవసరం'అని గంభీర్ వివరించారు. ప్రతి టెస్ట్ తర్వాత వాళ్లను వెంటనే అంచనా వేస్తే మంచి బౌలింగ్ దళం ఎలా తయారవుతుంది అని గంభీర్ ప్రశ్నించారు. ఇప్పుడున్న వాళ్లలో బుమ్రా, మోహమ్మద్ సిరాజ్‌లకు తప్ప మిగిలిన వారికి అంత అనుభవం లేదన్నారు.

# ఆరుగురు క్రీడాకారులకు యూపీలో ప్రభుత్వ ఉద్యోగాలు



ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రింకూ సింగ్‌తో పాటు అంతర్జాతీయ స్థాయిలో దేశానికి పేరు తెచ్చిన మరో ఆరుగురు క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయించింది. భారత స్టార్ క్రికెటర్ రింకూ సింగ్ గురించి తెలియని వారుండరు. ఇటీవల రింకూసింగ్‌కు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ఉద్యోగం లభించింది. అయితే ఈ గౌరవం పొందిన వారిలో రింకూ సింగ్ మాత్రమే కాకుండా మరో ఆరుగురు క్రీడాకారులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం వివిధ విభాగాలలో నియమించాలని నిర్ణయించింది. ఈ క్రీడాకారులందరూ అంతర్జాతీయ స్థాయిలో దేశం కోసం పతకాలు సాధించి దేశ గౌరవాన్ని పెంచారు. ఇప్పుడు వారి కృషికి గుర్తింపుగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వారికి ప్రభుత్వం సేవలో స్థానం కల్పిస్తోంది. ఇటీవల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ సింగ్ అధ్యక్షతన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ఎంపిక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 7 మంది క్రీడాకారులను వారి కృషికి గుర్తింపుగా వివిధ విభాగాలలో నియమించాలని సిఫార్సు చేయబడింది. ఈ క్రీడాకారులందరి నియామకం ప్రత్యక్ష ఎంపిక ప్రక్రియ కింద జరిగింది, ఇది అంతర్జాతీయ పతక విజేత క్రీడాకారులకు మాత్రమే వర్తిస్తుంది.



## 1960 నేపథ్యంలోని కథ ..
# కోలీవుడ్ కి నాని?

కోలీవుడ్ కి నాని .. ఓ తమిళ సినిమాలో ఆయన చాలా కీలకమైన పాత్రను పోషించనున్నాడనే టాక్ ఇప్పుడు బలంగా వినిపిస్తోంది. అందుకు సంబంధించి రంగం సిద్ధమైందని అంటున్నారు. ఇటీవల తెలుగులో నాని నటించిన 'హిట్ 3' సినిమా భారీ వసూళ్లను రాబట్టింది. ఈ సినిమాలో కార్తీ ఒక కీలకమైన పాత్రలను పోషించాడు. 'హిట్ 4'లో హీరోగా చేసేది కార్తీనే. ఇక తమిళంలో తను చేసే సినిమాలో ఒక కీలకమైన పాత్రను చేయమని కార్తీ కోరడంతో నాని అందుకు అంగీకరించాడని అంటున్నారు. గతంలో వెట్రి మారన్ దగ్గర అసిస్టెంట్ గా పనిచేసిన తమిజ్ ఈ సినిమాకి దర్శకుడు. జులై నుంచి ఈ సినిమా సెట్స్ పైకి వెళుతుందని చెబుతున్నారు. 1960ల నాటి కాలంలో .. రామేశ్వరం సముద్రతీర నేపథ్యంలో ఈ కథ నడుస్తుందని సమాచారం.
ఇటీవలే 'సర్దార్ 2' సినిమాను పూర్తి చేసిన కార్తీ, ప్రస్తుతం 'ఖైదీ 2' సినిమా పనులతో బిజీగా ఉన్నాడు. వచ్చే నెల నుంచి తమిజ్ ప్రాజెక్టుపైకి వెళతాడు. కెరియర్ పరంగా కార్తీకి ఇది 29వ సినిమా. ఈ సినిమా కోసం ఆల్రెడీ నివిన్ పౌలీనీ .. జయరామ్ ను ఎంపిక చేశారు. ఈ సినిమాకి నాని ఓకే అనడంలో ఎంతవరకూ నిజముందనేదే తేలాలి.

# 'కూలీ' నుంచి అదిరిపోయే అప్‌డేట్..
## రజనీ 'చికిటు' పాట హల్‌చల్!



సూపర్‌స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా, ప్రముఖ దర్శకుడు లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న చిత్రం 'కూలీ'. భారీ అంచనాల నడుమ తెరకెక్కుతున్న ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా సినిమా నుంచి మొదటి పాట 'చికిటు'ను గురువారం విడుదల చేశారు. ఈ పాట విడుదలైన అతి తక్కువ సమయంలోనే సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటూ, యూట్యూబ్‌లో లక్షల కొద్దీ వ్యూస్‌తో ట్రెండింగ్‌లో నిలిచింది. యువ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ స్వరపరిచిన ఈ 'చికిటు' పాటలో రజనీ తనదైన స్టైల్‌తో అభిమానులను ఉర్రూతలూగించారు. కేవలం రజనీ మాత్రమే కాకుండా సంగీత దర్శకుడు అనిరుధ్, సీనియర్ నటుడు టి. రాజేందర్ కూడా ఈ పాటలో స్టెప్పులేయడం విశేషం. వీరి ముగ్గురి కాంబినేషన్‌లో వచ్చిన ఈ పాట ప్రేక్షకులకు కనుల పండువ చేస్తోంది. అనిరుధ్ అందించిన మాస్ బీట్, రజనీ ఎనర్జీ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ పాటను తమిళంతో పాటు తెలుగు, హిందీ భాషల్లోనూ ఏకకాలంలో విడుదల చేశారు. దీంతో అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి పాటకు అద్భుతమైన స్పందన లభిస్తోంది.
'కూలీ' చిత్రాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో రజనీకాంత్‌తో పాటు బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్, టాలీవుడ్ కింగ్ నాగార్జున, కన్నడ స్టార్ ఉపేంద్ర, నటి శ్రుతిహాసన్, సీనియర్ నటుడు సత్యరాజ్, మలయాళ నటుడు సౌబిన్ షాహిర్ వంటి భారీ తారాగణం నటిస్తుండటంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. లోకేశ్ కనగరాజ్ మార్క్ యాక్షన్, రజనీకాంత్ స్టైల్ కలగలిసి ఈ సినిమా ఓ సరికొత్త అనుభూతిని అందిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.
ప్రస్తుతం శరవేగంగా ప్రచార కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ చిత్రం ఆగస్టు 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. 'చికిటు' పాటతో మొదలైన ప్రమోషన్ల జోరు, సినిమా విడుదలయ్యే వరకు కొనసాగుతుందని చిత్ర యూనిట్ వర్గాలు తెలిపాయి. ఈ పాట సృష్టిస్తున్న హంగామా చూస్తుంటే, 'కూలీ' బాక్సాఫీస్ వద్ద కూడా రికార్డులు సృష్టించడం ఖాయమని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# మిల్కీ బ్యూటీ క్రేజీ లైనప్



ఇండస్ట్రీలోకి వచ్చిన రెండు దశాబ్దాల తర్వాత కూడా తన ఫామ్ ను కంటిన్యూ చేస్తూ హంగామా చేస్తుంది మిల్కీ బ్యూటీ తమన్నా. ఇప్పటికి కూడా వరుస పెట్టి సినిమాలు చేస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తున్న తమన్నా మొన్నీమధ్య ఓదెల2 సినిమాతో ఆడియన్స్ ముందుకొచ్చింది. తమన్నా ప్రధాన పాత్రలో నటించిన ఓదెల2 భారీ అంచనాలతో వచ్చినప్పటికీ ఆ సినిమా అంచనాలను అందుకోలేకపోయింది. ఓదెల2 తర్వాత రైడ్2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసి ఎంతో మంది మనసుల్ని గెలుచుకున్న తమన్నా చేతిలో ప్రస్తుతం పలు ప్రాజెక్టులున్నాయి. ఓదెల2 తర్వాత తమన్నా తెలుగులో మరో సినిమాకు సైన్ చేయకపోయినా బాలీవుడ్ లో మాత్రం అమ్మడు పలు సినిమాలకు సైన్ చేసింది. తమన్నా లైనప్, ఆ సినిమాల డైరెక్టర్లు చూస్తుంటే తమన్నా అప్ కమింగ్ ప్రాజెక్టులపై ఆసక్తి పెరుగుతుంది. బాలీవుడ్ లోని స్టార్ డైరెక్టర్లతో తమన్నా సినిమాలు చేస్తోంది. అందులో భాగంగానే మిల్కీ బ్యూటీ రోహిత్ శెట్టి దర్శకత్వంలో ఓ బయోపిక్ లో నటించనుంది. జాన్ అబ్రహం మరియు రోహిత్ శెట్టి కలయికలో వస్తోన్న ఓ బయోపిక్ లో తమన్నా ఫీమేల్ లీడ్ గా కనిపించనుంది. దాంతో పాటూ బాలీవుడ్ హిట్ మూవీ నో ఎంట్రీకి సీక్వెల్ గా వస్తోన్న నో ఎంట్రీ2 లో తమన్నాకు అవకాశం లభించిందని సమాచారం. అనీస్ బాజ్మి దర్శకత్వంలో వరుణ్ ధావన్, అర్జున్ కపూర్, దిల్జీత్ సింగ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటోంది. ఆల్రెడీ డైరెక్టర్ తమన్నాకు నెరేషన్ ఇవ్వగా కథ నచ్చి ఆమె సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. త్వరలోనే షూటింగ్ ను మొదలుపెట్టి, కుదిరితే ఈ ఏడాదే సినిమాను రిలీజ్ చేయాలని చిత్ర యూనిట్ భావిస్తోంది. ఇక అజయ్ దేవగణ్, డైరెక్టర్ జగన్ శక్తితో కలిసి చేస్తున్న రేంజర్ అనే ఫారెస్ట్ అడ్వెంచర్ ఫిల్మ్ లో తమన్నా హీరోయిన్ గా నటిస్తోంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న రేంజర్ సినిమాలో సంజయ్ దత్ విలన్ గా నటిస్తున్నారు. గతంలో అజయ్ దేవగణ్- తమన్నా కాంబినేషన్ లో హిమ్మత్ వాలా రాగా ఆ సినిమా డిజాస్టర్ అయింది. ఆ తర్వాత మళ్లీ ఇన్నేళ్లకు వారిద్దరి కలయికలో సినిమా వస్తోంది. ఇవి కాకుండా అరుణబ్ కుమార్, దీపక్

# చిరంజీవి-నాగార్జున మల్టీస్టారర్?

మెగాస్టార్ చిరంజీవి- కింగ్ నాగార్జునలను ఒకే ఫ్రేమ్ లో చూడాలని మెగా-అక్కినేని అభిమానులు ఎంతగా ఆశపడుతున్నారో? మాటల్లో చెప్పలేనిది. ఇండస్ట్రీలో ఇద్దరు బెస్ట్ ఫ్రెండ్స్ కావడంతో ఆ కలయికను వెండి తెరపై చూడాలని ఎంతో ఆశిస్తున్నారు. ఆ కాంబినేషన్ లో సినిమా ఎప్పుడు ఉంటుందా? అని ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి ఆ ఛాన్స్ ఎప్పుడొస్తుందో చూడాలి. కానీ ఈ కాంబినేషన్ ని తెరపై ఆవిష్కరించిన దర్శకుడు మాత్రం ఎంతో అదృష్టవంతుడై ఉండాలి. చిరు-నాగ్ లను ఒకే సారి డైరెక్ట్ చేయడం అంటే అతడు పెట్టి పుట్టి ఉండాలి. ఆ అదృష్టవంతుడు ఎవరవుతారో చూడాలి. అలాగని కేవలం సీనియర్లకే సాధ్యమతుందా? అంటే అలాగని చెప్పలేని పరిస్థితి. నాగా ర్జున కొత్త దర్శకుల్ని ప్రోత్సహించడంలో ముందుంటారు. ఈ మధ్య కాలంలో చిరంజీవి కూడా అలాంటి వాళ్లను బాగానే ఎంకరేజ్ చేస్తున్నారు. కథనచ్చి అతడిపై నమ్మకముంటే వెళ్లిపోతున్నారు. సీనియర్ల కంటే వీళ్లే బెటర్ అన్న ధోరణి చిరు లో కనిపిస్తుంది. కాబట్టి డైరెక్ట్ చేసే అవకాశం కేవలం సీనియ ర్లకే కాదు...కొత్త వాళ్లకు కూడా ఉంటుంది. కనీసం ఒక సినిమా అయినా చేసి ఉంటే అవకాశం ఈజీ అవుతుంది. చిరు-నాగ్ ల ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకుని సరైన స్క్రిప్ట్ తో అప్రోచ్ అయితే కొత్త రైటర్లకు అవ కాశం లేకపోలేదు. నేరుగా ఛాన్స్ రాకపోయినా? అతడి ఎంట్రీకి ఈ అవకాశం అన్నది దోహదం చేస్తుంది. ఇండస్ట్రీ విధానం మారిన నేపథ్యంలో రైటర్ నుంచి డైరెక్టర్ అవ్వడం పెద్ద విషయం కాదు. చిరు-నాగ్ లను కలపాలని గతంలోనే ఈవీవీ సత్యానారాయణ ఓ ప్రయత్నం చేసారు. కానీ సెట్ అవ్వ లేదు. అప్పటి నుం చి మరో డైరెక్టర్ అలాంటి ప్రయత్నాలు చేయలేదు. మరి ఇప్పుడా ఛాన్స్ ఎవరు తీసుకుంటారో చూడాలి.



## దేవదాసుకు 72 ఏళ్లు.. స్పెషల్ వీడియో విడుదల

అక్కినేని నాగేశ్వరరావు క్లాసిక్ చిత్రం 'దేవదాసు' విడుదలై నేటికి 72 ఏళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ ఓ స్పెషల్ వీడియోను సోషల్ మీడియాలో విడుదల చేసింది. అక్కినేని ప్రధాన పాత్ర పోషించిన ఈ సినిమాకు వేదాంతం రాఘవయ్య దర్శకత్వం వహించారు. ఈ సినిమాతో అక్కినేని నాగేశ్వరరావు భారతీయ సినీ పరిశ్రమలో చరిత్ర సృష్టించారు. 'జగమే మాయ.. బ్రతుకే మాయ' అంటూ సాగే పాటకు నేటి తరంలోనూ అభిమానులు ఉన్నారు. కొన్ని కథలు ఎన్ని సంవత్సరాలు గడిచినా నిత్యనూతనంగా ఉంటాయనడానికి దేవదాసు కథే నిదర్శనమని అన్నపూర్ణ స్టూడియోస్ పేర్కొంది.



# 'పోలీస్‌వారి హెచ్చరిక' టీజర్ విడుదల

అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో బెల్లి జనార్ధన్ నిర్మాతగా తూలికా తనిష్క్ క్రియేషన్స్ పతాకంలో రూపొందిన 'పోలీస్ వారి హెచ్చరిక' టీజర్‌ను సుధీర్ బాబు ఆవిష్కరించారు. ఈ చిత్రానికి గజ్వేల్ వేణు సంగీతాన్ని అందించారు. ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ పోలీస్ వారి హెచ్చరిక టీజర్ ఒక అస్త్రంలా ఆకర్షణీయంగా, అందరినీ అలరించే విధంగా ఉందని అన్నారు. దర్శకుడు బాబ్జీ మాట్లాడుతూ%ా% "నేను ఏ సినిమా చేసినా ఆ సినిమా తాలూకు ఏదో ఒక కార్యక్రమాన్ని సూపర్‌స్టార్ కృష్ణ చేతుల మీదుగా జరుపుకునే వాడిని. సుధీర్ బాబు ఈ టీజర్‌ను విడుదల చేయడం ఆనందంగా ఉంది"అని పేర్కొన్నారు.



నిర్మాత బెల్లి జనార్ధన్ మాట్లాడుతూ సినీ పరిశ్రమలోని ప్రముఖులు టైటిల్, ఫస్ట్ లుక్, లిరికల్ సాంగ్స్, ఆడియోను ఆవిష్కరించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర కథానాయకుడు సన్నీ అఖిల్ పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com